తెలంగాణ...
పదేండ్ల పండుగ
గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారిచే
ఉ. 09:30 గంటలకు గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించుట,
ఉ. 10:00 గంటలకు పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకావిష్కరణ మరియు గౌరవ వందన స్వీకారం.

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలంగాణ...
పదేండ్ల పండుగ
గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారిచే
ఉ. 09:30 గంటలకు గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించుట,
ఉ. 10:00 గంటలకు పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకావిష్కరణ మరియు గౌరవ వందన స్వీకారం.

ఖమ్మం : fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 123 పేజీలు: 8+16 వెల: 8.00

GOVERNMENT OF TELANGANA

# తెలంగాణ...
# పదేండ్ల పండుగ

నవ శకానికి నాంది పలుకుతూ...
11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజా తెలంగాణ.
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
జూన్ 2, 2024




జయ జయహే తెలంగాణ
జననీ జయ కేతనం...

గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారిచే
ఉ. 09:30 గంటలకు గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించుట,
ఉ. 10:00 గంటలకు పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకావిష్కరణ
మరియు గౌరవ వందన స్వీకారం.

కార్యక్రమాలు
అంబరాన్నంటే సంబురాలు:
ట్యాంక్ బండ్ పై సాయంత్రం 5 గంటల నుండి ఉత్సవాలు ;
లేజర్ షో, ఫైర్ వర్క్స్, కార్నివాల్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు,
అందరూ ఆహ్వానితులే...

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు మరియు సాదర ఆహ్వానం

## కొవ్వొత్తుల ర్యాలీ

>> కెటిఆర్ వ్యాఖ్యానించారు. అలాంటి సిఎం ఆవిర్భావ దినత్సవ వేడుకలు నిర్వహించడం చాలా అవమానకరమన్నారు. అందుకే వేడుకలను బహిష్కరించాలని తమ పార్టీ నిర్ణయించిందని అన్నారు. బహిష్కరణలకు గల కారణాలను వివరిస్తూ కెసిఆర్ సిఎం రేవంత్‌రెడ్డికి వివరణాత్మక లేఖ రాశారన్నారు. ఎగ్జిట్‌పోల్ ఫలితాలపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ జూన్ 4న ఫలితాల కోసంవేచి ఉండాలన్నారు.

**ట్రాఫిక్‌లో చిక్కుకున్న కెసిఆర్..**

కెసిఆర్ ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నారు. శనివారం సాయంత్రం లక్డీకపూల్ వద్ద భారీగా ట్రాఫిక్ స్తంభించింది. గన్‌పార్కు దగ్గర తనకోసం వేచిచూస్తున్న పార్టీ నేతల వద్దకు బంజారా హిల్స్ నందీనగర్ నుంచి బయలుదేరి వెళ్లగా లక్డీకపూల్ ట్రాఫిక్‌లో ఆయన చిక్కుకున్నారు. దాదాపు అరగంటకుపైగా ఆయన ట్రాఫిక్‌లోనే ఉన్నారు.



శనివారం కన్యాకుమారి తీరంలోని ఆలయ ప్రాంగణంలో ప్రధాని మోడీ

# ముగిసిన 'ధ్యాన యోగం'

## తిరిగి ఢిల్లీ వెళ్లిన ప్రధాని మోడీ

**కన్యాకుమారి, జూన్ 1:** సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రధాని మోడీ ప్రతిసారి నిర్వహించే ధ్యానముద్రను ఈసారి కన్యాకుమారిలో నిర్వహించిన సంగతి తెలిసిందే. 45 గంటల దీక్షను విరమించినమోడీ ఢిల్లీకి తిరుగుపయనం అయ్యారు. 30వ తేదీనుంచి మూడురోజులపాటు అంటే 45 గంటలపాటు ధ్యానమండపంలోనే గడిపారు. ధ్యానం తర్వాత ప్రధాని వివేకానంద మెమోరియల్‌వద్ద ఉన్న తమిళకవి తిరువళ్ళువర్‌కు నివాళులర్పించారు. వివేకానంద శిలాస్మారకం పక్కనే చిన్న దీవిపై ఏర్పాటుచేసిన 133 అడుగుల ఎత్తయిన ఈభారీ విగ్రహం వద్దకు ఆయన పడవలో చేరుకున్నారు. మళ్లీ తిరిగి కన్యాకుమారి తీరానికి వచ్చేసారు. ప్రధాన ధ్యానసమయంలో కేవలం ద్రాక్షరసం, నారికేళ జలం మాత్రమే సేవించారు. గురువారంసాయంత్రం ఆరుగంటలకు ప్రారంభించిన ధ్యానం శనివారంసాయంత్రం విరమించారు. శనివారం ఉదయం కూడా సూర్యునికి అర్ఘ్యం వదిలారు. సుమారు 131 ఏళ్లక్రితం స్వామి వివేకాంద ఇక్కడ ధ్యానం చేసారు. 2014 ఎన్నికల సమయంలో మోడీ ఉత్తరప్రదేశ్‌లోను, 2019 ఎన్నికల సమయంలో మోడీ కేదార్‌నాథ్‌వద్ద గుహల్లోను ధ్యానంచేసిన సంగతి తెలిసిందే. 2024 ఎన్నికలకు ఆయన కన్యాకుమారిని ఎంచుకున్నారు. అనుకున్నట్లుగానే దీక్షాబద్ధులై 45 గంటలపాటు ధ్యానముద్రలో కొనసాగారు.

## కౌంటింగ్‌కు 10 వేల మంది

>> ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రతి మూల కవర్ చేసేలా సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఈసీ రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం 276 టేబుళ్లు ప్రత్యేకంగా ఉంటాయన్నారు. రెండు లక్షల 18వేల పోస్టల్ బ్యాలెట్లు ఉన్నాయన్నారు. ఒక్కోటేబుల్ వద్ద ఒక్కో అబ్జర్వర్ ఉంటారని తెలిపారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లు, 8.30 గంటలకు ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందని తెలిపారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా 24 రౌండ్లలో, అత్యల్పంగా అర్మూర్, భద్రాచలం, అశ్వారావుపేట లో 13 రౌండ్లలో లెక్కింపు ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద 49 మంది కేంద్ర అబ్జర్వర్లను కేంద్ర ఎన్నికల సంఘం నియమించిందని, వారు కాకుండా కౌంటింగ్ కేంద్రాల్లో 2,414 మందికి మైక్రో అబ్జర్వర్లు ఉంటారని వికాస్‌రాజ్ తెలిపారు. ఓట్ల లెక్కింపులో దాదాపు 10వేల మంది సిబ్బంది పాల్గొంటారని వివరించారు. అదనంగా మరో 20 శాతం సిబ్బందిని అదనంగా స్పేర్‌లో పెట్టుకుంటామన్నారు. ఓట్ల లెక్కింపు సిబ్బందికి ఇప్పటి వరకు రెండు దఫాలు శిక్షణ ఇచ్చామని, మరో దఫా శిక్షణ ఇవ్వనున్నామన్నారు. కౌంటింగ్ హాల్ నుంచి వంద మీటర్ల వరకు ఎవరికీ అనుమతి ఉండదని పేర్కొన్నారు. కౌంటింగ్ జరిగే జూన్ 4వ తేదీ ఉదయం నుంచి రాత్రి వరకు లిక్కర్ షాపులు బంద్ ఉంటాయని, ర్యాలీలపై స్థానిక పోలీసులు నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. 78 లోకేషన్లలో ఫలితాల వెల్లడికి స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**5న పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్**

ఈనెల 5వతేదీన నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్ నల్లగొండలో నిర్వహిస్తామని తెలిపారు. 24 టేబుళ్లలో కౌంటింగ్ జరుగుతుందని, దీని కోసం 900 మంది సిబ్బందిని సిద్ధంగా ఉంచామని, ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని వికాస్‌రాజ్ తెలిపారు. ఈ ఎన్నికల్లో 52 మంది అభ్యర్థులు పోటీ చేశారన్నారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు జూన్2(ఆదివారం) జరుగుతుందని వికాస్‌రాజ్ తెలిపారు. ఓట్ల లెక్కింపు మహబూబ్‌నగర్‌లో ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని ఆయన వివరించారు.

# మళ్లీ ఎన్డీయే

>> ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఏడో విడత పోలింగ్ ముగిసిన ఆరు గంటల తర్వాతనుంచే ఎగ్జిట్ పోల్ సర్వేలు ఒక్కసారిగా తెరపైకి వచ్చాయి. సుమారు పదినుంచి 15కిపైగా సర్వేసంస్థలు తమతమ సర్వేల వివరాలను వెల్లడించాయి. అత్యధికశాతం బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికే ఎక్కువ సీట్లు వస్తాయని బిజెపి ఏకైక అతిపెద్ద పార్టీగా లోక్‌సభలో అవతరిస్తుందన్న అంచనాలు పెరిగిపోయాయి. 543 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 350నుంచి 392వరకూ కూడా స్థానాలు వస్తాయనివివిధ సర్వేలు అంచనాలు వెల్లడించాయి. అంటే మెజార్టీమార్కు 272 స్థానాలను బిజెపి కూటమి దాటేస్తుందని అంచనావేసాయి. అదే ఇండియా కూటమికి 141 నుంచి 169 వరకూ స్థానాలు రావచ్చని విశ్లేషించాయి. ఇక ఇతరులపరంగా గరిష్ఠంగా 48 స్థానాలకు మించి రాకపోవచ్చని తమతమ అంచనాలు తెలిపాయి. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో దక్షిణాదినుంచి బిజెపికి ఎక్కువస్థానాలు అంచనాల్లో తేలింది. దక్షిణరాష్ట్రాలతోపాటు పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లోకూడా బిజెపి పాదంమోపుతోందని సర్వే సంస్థలు తమతమ విశ్లేషణల్లో తెలిపాయి. మోడీ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించడం ఖాయం అన్న రీతిలో అంచనాలువచ్చాయి. భారతీయ జనతాపార్టీ ఈసారి కూడా గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, దేశరాజధానిల్లో తన సత్తాచూపిస్తుందన్న అంచనాలు సర్వేలో తేలింది. అరవింద్‌కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీపార్టీ మిత్రపక్షం కాంగ్రెస్ పార్టీలు ఈసారికూడా ఢిల్లీపరిధిలోని ఏడు స్థానాల్లో ఒక్కసీటు కూడా గెలుచుకోవడం కష్టమేనని సర్వేలు చెపుతున్నాయి. బీహార్‌లోని 40 స్థానాల్లో ఆర్జేడి ఏడుసీట్లుసాధిస్తుందని, హర్యానాలో పదిసీట్లలో మూడు స్థానాలు విపక్షానికి వస్తాయని, రాజస్థాన్‌లో కూడా గతం కంటే కొంత మెరుగుపడుతుందని సర్వేల్లో తేలింది. దక్షిణాదిలో కేరళలో ఒకస్థానం, తమిళనాడులో రెండు స్థానాలు గెలుచుకోవడం ద్వారా ఈరెండురాష్ట్రాల్లో కాలుమోపినట్లవుతుంది. ఇక పోటాపోటీగా హింసాత్మక వాతావరణంలో జరిగిన బెంగాల్‌లోని మొత్తం 42 స్థానాల్లో ఈసారి మమతా బెనర్జీ టీఎంసీకి 19 స్థానాలకు మించి రాకపోవచ్చన్న అంచనాలు సర్వేల్లో తేలింది. అదేవిధంగా కాంగ్రెస్ పాలనలో ఉన్న కర్ణాటకలో కూడా బిజెపి ఆధిక్యంతో వస్తుందని అంచనా. మొత్తం 28 స్థానాల్లో 50శాతానికిపైగా విజయం సాధిస్తుందని అంచనా. ప్రస్తుతం తెలంగాణలో కూడా అదేపరిస్థితి 17 సీట్లలో 50శాతానికిపైగా గెలుస్తుందన్న ధీమాతో బిజెపి ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి జతకట్టిన ఎన్డీయే కూటమి 25 స్థానాల్లో 18కిపైగా గెలుచుకుంటుందని పోల్‌సర్వేలు తేటతెల్లంచేస్తున్నాయి.


## రాష్ట్ర దశాబ్ది వేడుకలకు నేను రాను

### సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్1:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానించిన విషయం తెలిసిందే. అయితే ఈ వేడుకలకు తాను హాజరుకాబోవడం లేదని కెసిఆర్ తేల్చి చెప్పారు. అందుకుగల కారణాలను పేర్కొంటూ సిఎం రేవంత్‌రెడ్డికి శనివారం సాయంత్రం 22 పేజీల బహిరంగ లేఖ రాశారు. అమరుల చావులకు కారణమైన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం వారి పేరు చెబుతూ రాజకీయాలు చేస్తోందని కెసిఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను ప్రజలు మరువరని అన్నారు. రాష్ట్ర సాధనంలో బిఆర్ఎస్ పాత్రను కాంగ్రెస్ తక్కువ చేసి చూపుతోందని... ఇది రాష్ట్ర సాధకుడైన తనకు అవమానమని... అందుకే వేడుకలకు హాజరుకావట్లేదని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ సుదీర్ఘ ప్రజాపోరాట ఫలితమనీ, అమరుల త్యాగాల పర్యవసానమనీ కాకుండా, కాంగ్రెస్ దయాబిక్షగా ప్రచారం చేస్తున్న మీ భావ దారిద్ర్యాన్ని నేను మొట్టమొదట నిరసిస్తున్నానని తెలిపారు. 1969 నుంచి ఐదు దశాబ్దాలు, భిన్నదశలలో, భిన్న మార్గాలలో ఉద్యమ ప్రస్థానం సాగిందని. చరిత్ర పొడుగునా తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ రక్తసిక్తం చేసిందనేది మీరు దాచేస్తే దాగని సత్యమన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాత్ర ఏంటో ప్రజలకు తెలుసునన్నారు. ప్రజాపాలన అని చెబుతూ ఒక్క హామీ నెరవేర్చకుండా పబ్బం గడుపుతన్నారని, ముందు వాటిని నెరవేర్చండీ తని కెసిఆర్ తన లేఖలో పేర్కొన్నారు.

## ఏడోవిడతలో బెంగాల్ ఉద్రిక్తం

>> వివిపాట్‌లను పీకేసి పట్టుకుపోయి చెరువులో పడేసారు. శనివారం ఉదయం 6.40 గంటలకు రిజర్వు వివిఎంలు, పేపర్లు కూడా అల్లరి మాబ్ పట్టుకుపోయారు. బేనిమాధవ్‌పూర్ కేంద్రంలో ఒక సియు, ఒక బియు, రెండు వివిపాట్‌మెషిన్లను తీసుకెళ్లి చెరువులో వేసారు. అయితే అన్ని కేంద్రాల్లోను పోలింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగింది. కొత్తగా ఇవిఎంలు, పత్రాలను సెక్టార్ అధికారికి క్షణాల్లో అందచేసినట్లు బెంగాల్ సిఇఒ చెప్పారు. ఈ సంఘటనలపై ఎఫ్ఐఆర్ నమోదుచేసినట్లు తెలిపారు. ఇక బసీర్హాట్ నియోజకవర్గంపై అన్ని పార్టీలు ఫోకస్ పెంచాయి. సందేశ్‌ఖలి బాధితురాలిని ఇక్కడ బిజెపి అభ్యర్థిగా పోటీకి దించారు. దీనితో టిఎంసికి కూడా ఈ నియోజకవర్గం ప్రతిష్టాత్మకంగా మారింది. స్థానిక మహిళలు కర్రలు చేతపట్టుకుని టిఎంసి కార్యకర్తలు, రాష్ట్రపోలీసులను ఎదిరించారు. టిఎంసి సస్పెండ్ చేసిన షాజహాన్ మద్దతుదారులు తమను భయపెడుతున్నారని వారు చెపుతున్నారు. అయితే రాష్ట్రపోలీసులు మాత్రం స్థానిక బిజెపి మద్దతుదారులు ఓటర్లపై దాడిచేయడంతోనే ఘర్షణ మొదలయిందన్నారు. టిఎంసి జాతీయ కార్యదర్శి అభిషేక్ బెనర్జీ పోటీచేస్తున్న డైమండ్ హార్బర్‌లో టిఎంసి, బిజెపి మద్దతుదారులమధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. బిజెపి అభ్యర్థి అభిజిత్‌దాస్ టిఎంసి అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపిస్తే టిఎంసివాటిని తిప్పికొట్టింది. చాదవ్‌పూర్‌లోని గంగూలీ బగాన్ వద్ద సిపిఎం కార్యకర్తలపై టిఎంసి కార్యకర్తలు దాడికి దిగారని, వారి క్యాంపు కార్యాలయాలను దగ్ధంచేసారని పరస్పరం అరోపణలుచేసుకున్నారు. సిపిఎం ఓటర్లను భయపెడుతోందని టిఎంసి ఆరోపించింది. ఇక దక్షిణ 24 పరగణాల జిల్లాలోకూడా టిఎంసి బిజెపి కార్యకర్తలమధ్య తీవ్రస్థాయి ఘర్షణలు జరిగాయి. ఇటకోలా పంచాయితీపరిధిలో రాళ్లురువ్విన సంఘటనలు నమోదయ్యాయి. బెంగాల్ అసెంబ్లీ విపక్షనేత సువేందు అధికారి, బిజెపి ఐటిసెల్ చీఫ్ అమిత్‌మాలవీయ నిరసనల విడియోలను సోషల్‌మీడియాలోపోస్టుచేసారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పార్టీ గూండాలను రాష్ట్రపోలీసులతో ఓటర్లను భయపెడుతోందన్నారు. ఇక భంగార్‌లో టిఎంసి, ఎఐఎస్ఎఫ్ కార్యకర్తలమధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఎఐఎస్ఎఫ్ మహిలా కార్యకర్తపై దాడులు జరిగాయని ఇరుపార్టీలు రాళ్లురువ్వుకున్నాయి. అభ్యర్థి నూర్ ఆలమ్‌ఖాన్ వాహనాన్ని ధ్వంసంచేసారు. బెంగాల్‌లోని తొమ్మిది స్థానాల్లో అంటే దందమ్, బరసాత్, బసీర్హాట్; జయ్‌నగర్; మథురాపూర్, డైమండ్ హార్బర్; జాదవ్‌పూర్, కోల్‌కత్తా దక్షిణ్, కోల్‌కత్తా ఉత్తర్‌లలో పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభం అయి సాయంత్రం ఆరుగంటలవరకూ కొనసాగింది.



శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌ను ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానిస్తున్న సిఎం రేవంత్, డిప్యూటీ భట్టి

## గవర్నర్‌ను కలిసిన సిఎం, ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్1:** గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఆయన్ను ఆహ్వానించారు. ఈ వేడుకలకు జూన్ 2న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు గవర్నర్ రమ్మని వారిద్దరు అహ్వానించారు.



శనివారం హైదరాబాద్ సెక్రటేరియట్ వద్ద బిఆర్ఎస్ కొవ్వొత్తుల ర్యాలీ

## తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి నువ్వా? నేనా?

>> అంచనా వేశాయి. మరోవైపు బిజెపి కూడా అదే స్థాయిలో స్థానాలు సాధిస్తుందని అంచనా వేస్తున్నాయి. బిఆర్ఎస్ 0-1 సీట్లకు పడిపోనుందని జోస్యం చెప్పాయి. ఆరా, ఇండియా టీవీ, పీపుల్స్ పల్స్, ఎబిపీ-సీ ఓటర్, ఇండియా టీవీ-సిఎన్ఎక్స్ కాంగ్రెస్, బిజెపి మధ్య నువ్వానేనా అని పోటీ ఉన్నట్లు తేల్చాయి. జన్‌కీ బాత్ మాత్రం బిజెపికి అత్యధిక స్థానాలు వస్తాయని పేర్కొంది. ఎంఐఎం పార్టీకి హైదరాబాద్ స్థానం మళ్లీ దక్కుతుందని అన్ని సర్వేలు చెప్పడం గమనార్హం. 2019 ఎన్నికల్లో మొత్తం 17 స్థానాలకు గాను బిఆర్ఎస్ 9 ఎంపీ స్థానాల్లో గెలుపొందింది. బిజెపి 4, కాంగ్రెస్ 3 స్థానాల్లో విజయం సాధించాయి. గత నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో మెజారిటీ ఎంపీ స్థానాలు తామే సాధిస్తామని కాంగ్రెస్ మొదటి నుంచి ధీమాతో ఉంది. అయితే బిజెపి అనూహ్యంగా పుంజుకున్నట్లు తెలుస్తోంది. గతంలో వచ్చిన స్థానాల కన్నా ఈసారి ఏమాత్రం తగ్గవని బిఆర్ఎస్ భావించింది. అయితే మెజారిటీ సర్వే సంస్థలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపాయి.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:01/06/24

DAY - SINGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 521168
2nd Prize Rs.7000/- 93373
3rd Prize Rs.3500/-
00270 03028 23005 31524 39768
51905 65221 77495 90875 98155
4th Prize Rs.200/-
0666 1574 2673 4548 4761 5087 5726
6127 6459 6925
5th Prize Rs.100/-
0500 2657 2974 3193 3365 4182 5227
7065 8344 9580
6th Prize Rs.50/-
0073 1240 2346 4303 5575 6878 9047
0090 1366 2361 4588 5638 7147 9294
0132 1371 2396 4728 5700 7177 9328
0200 1431 2580 4785 5798 7397 9426
0303 1466 2780 4854 5844 7475 9454
0542 1489 2818 4985 5908 7671 9561
0574 1693 3383 5052 5953 7865 9582
0578 1794 3689 5079 6011 7869 9639
0579 1851 3708 5086 6073 7994 9840
0782 1870 3792 5144 6164 8091 9986
0925 1930 4000 5162 6497 8326
0983 1989 4017 5222 6502 8633
0995 2057 4044 5255 6574 8912
1116 2131 4108 5260 6590 8998
1201 2283 4196 5267 6688 9031

DAY - KUIL SERIES Dr No:241
1st Prize Rs.100000/- 346699
2nd Prize Rs.7000/- 81171
3rd Prize Rs.3500/-
03426 10020 17299 24239 32751
51442 73604 75214 78268 91425
4th Prize Rs.200/-
0592 2997 3621 5486 6214 7379 8574
8838 9495 9718
5th Prize Rs.100/-
1654 2662 3155 4300 5003 5197 7275
8184 9443 9841
6th Prize Rs.50/-
0005 1775 2970 4433 5839 7301 8616
0323 1809 3066 4477 5856 7409 8932
0388 1820 3098 4670 5872 7467 9077
0389 1905 3233 4689 5943 7962 9220
0662 1977 3568 5119 6005 8045 9505
0848 1987 3650 5167 6253 8183 9539
0865 2024 3693 5198 6358 8240 9559
0879 2088 3738 5229 6417 8352 9594
1011 2251 3750 5339 6460 8369 9868
1334 2253 3814 5395 6701 8389 9959
1417 2272 3836 5396 6872 8400
1440 2284 3997 5498 6929 8474
1527 2351 4190 5631 6972 8519
1547 2593 4397 5728 6997 8542
1721 2739 4399 5752 7248 8565

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:01/06/24

DAY - ROSA SERIES Dr No:241
1st Prize Rs.100000/- 151220
2nd Prize Rs.7000/- 23756
3rd Prize Rs.3500/-
04229 09236 21337 27641 32148
72389 89043 90106 96244 99649
4th Prize Rs.200/-
0334 0383 0422 2125 2301 5026 5352
6117 6297 7791
5th Prize Rs.100/-
0167 1603 2110 2675 2835 3273 5217
7144 8063 8990
6th Prize Rs.50/-
0151 1249 2508 4129 5422 7672 9058
0180 1289 2517 4157 5511 7711 9095
0367 1536 2607 4251 5518 7771 9249
0386 1789 2745 4350 5689 7808 9339
0483 1797 2966 4379 5959 7994 9535
0487 1981 3012 4470 6477 8082 9536
0503 2026 3022 4481 6505 8153 9643
0518 2105 3037 4670 6878 8177 9818
0537 2127 3081 4770 6926 8339 9837
0691 2142 3468 4782 6962 8455 9843
0695 2157 3494 5019 6991 8465
0886 2167 3566 5099 7025 8701
1107 2302 3924 5222 7251 8770
1141 2477 3983 5256 7322 8808
1206 2478 4127 5343 7418 8869

DAY - DEAR SERIES Dr No:241
1st Prize Rs.100000/- 678493
2nd Prize Rs.7000/- 78851
3rd Prize Rs.3500/-
01445 01680 24913 45757 59079
63536 70172 76505 77938 95569
4th Prize Rs.200/-
1190 1630 1823 2874 3431 3464 5804
6821 9336 9465
5th Prize Rs.100/-
1378 2631 3583 4457 4478 4823 4908
6640 8321 8799
6th Prize Rs.50/-
0528 1849 3203 5311 6658 7958 9091
0757 1936 3336 5327 6710 7959 9245
0776 1973 3524 5350 6819 8062 9344
0799 2063 3555 5441 7198 8102 9353
0826 2280 3882 5494 7205 8138 9401
0849 2338 3951 5603 7210 8195 9428
1109 2411 3953 5619 7225 8280 9489
1159 2423 4315 5647 7353 8301 9775
1175 2470 4403 5777 7382 8312 9832
1276 2509 4646 5914 7487 8350 9944
1377 2569 4683 5973 7535 8390
1411 2576 4690 6116 7565 8720
1504 2731 4902 6207 7705 8746
1609 2991 5217 6373 7863 8784
1663 3067 5253 6375 7897 9017

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:01/06/24

DAY - THANGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 375137
2nd Prize Rs.7000/- 66972
3rd Prize Rs.3500/-
21218 23897 28323 29131 31827
38981 41440 55738 84740 93368
4th Prize Rs.200/-
0393 1810 2863 3182 3473 3880 4451
4475 6730 7598
5th Prize Rs.100/-
0690 0878 2950 4042 4082 5903 6029
6254 6288 8978
6th Prize Rs.50/-
0124 2066 3682 4700 6173 7437 9452
0538 2177 3705 4877 6205 7683 9638
0611 2222 3848 4986 6463 7809 9662
0925 2249 3949 5131 6521 8149 9666
1084 2411 4006 5371 6659 8235 9751
1117 2678 4007 5376 6715 8590 9771
1199 2951 4119 5437 6881 8753 9887
1482 3091 4162 5551 6958 9047 9907
1522 3198 4206 5616 7134 9050 9927
1542 3397 4290 5651 7223 9094 9932
1632 3484 4293 5719 7261 9121
1750 3489 4462 5737 7338 9126
1784 3543 4607 5797 7373 9169
1878 3578 4631 5838 7419 9302
2059 3656 4634 6056 7435 9402

DAY - VAIRAM SERIES Dr No:100
1st Prize Rs.50000/- 719396
2nd Prize Rs.7000/- 19141
3rd Prize Rs.3500/-
06269 29556 49352 55038 63927
67366 80191 81868 96636 99816
4th Prize Rs.200/-
0721 0826 0961 2247 2934 5829 6430
6605 6935 8345
5th Prize Rs.100/-
1011 1567 1821 2554 3017 3841 3847
5062 7993 8272
6th Prize Rs.50/-
0044 1570 2754 4446 6109 7149 8526
0049 1754 2799 4523 6191 7204 8752
0056 1794 3167 4563 6326 7293 9148
0236 1834 3285 4565 6333 7302 9165
0391 1909 3457 4608 6440 7330 9185
0444 1910 3525 4719 6451 7464 9302
0445 2029 3561 4988 6486 7546 9672
0512 2036 3700 5321 6523 7628 9708
0539 2164 3757 5472 6654 7789 9885
0588 2416 3827 5473 6798 7877 9927
0675 2429 3971 5581 6868 7938
1031 2430 4036 5670 6917 8078
1123 2448 4275 5918 6946 8290
1339 2485 4392 5961 6988 8417
1372 2516 4430 5985 7032 8446

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:01/06/24

DAY - NALLANERAM SERIES Dr No:241
1st Prize Rs.50000/- 195943
2nd Prize Rs.7000/- 34515
3rd Prize Rs.3500/-
00098 08743 13755 35600 40594
82092 89259 93934 96109 96400
4th Prize Rs.200/-
0356 1655 2245 2434 3091 7791 8124
8417 9404 9700
5th Prize Rs.100/-
0957 1053 1281 1401 4172 4186 4732
6064 7401 9919
6th Prize Rs.50/-
0230 1796 3348 5358 6550 7484 9088
0337 1886 3468 5417 6601 7536 9115
0388 1939 3581 5430 6641 7757 9310
0547 2003 3877 5467 6814 7845 9571
0551 2049 3922 5985 6936 7867 9590
0557 2106 4434 6022 6977 7996 9650
0689 2126 4763 6036 7141 8094 9778
1015 2146 4808 6046 7147 8112 9863
1023 2800 4868 6098 7262 8273 9916
1055 2860 4987 6158 7309 8552 9943
1268 2877 5105 6218 7351 8844
1310 2986 5114 6290 7363 8849
1393 3126 5155 6392 7370 8955
1456 3164 5236 6495 7384 9023
1772 3343 5318 6543 7418 9046

DAY - MANI SERIES Dr No:100
1st Prize Rs.50000/- 657873
2nd Prize Rs.7000/- 45902
3rd Prize Rs.3500/-
02426 02970 25714 28340 43399
51266 70207 70365 75018 80965
4th Prize Rs.200/-
2108 2282 3180 4955 6004 6723 6939
8407 8431 9026
5th Prize Rs.100/-
0796 1842 5485 6070 6871 7127 8555
9261 9353 9956
6th Prize Rs.50/-
0014 1306 2646 3982 5925 6985 8675
0054 1374 2757 4196 5948 6995 8913
0265 1410 2882 4247 6181 7033 8948
0388 1443 3050 4604 6240 7310 9168
0451 1525 3074 4740 6400 7459 9235
0462 1532 3114 4766 6470 7568 9247
0482 1902 3323 4775 6539 7787 9258
0490 2040 3361 5131 6563 7831 9428
0541 2071 3481 5271 6582 7874 9518
0615 2170 3519 5442 6592 8216 9649
0752 2185 3573 5488 6739 8470
1031 2353 3625 5607 6907 8553
1120 2354 3825 5661 6919 8568
1127 2603 3903 5884 6938 8618
1279 2645 3926 5924 6944 8658

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:01/06/24

DAY - KUMARAN SERIES Dr No:241
1st Prize Rs.50000/- 957761
2nd Prize Rs.7000/- 43494
3rd Prize Rs.3500/-
01084 06871 13481 25905 31354
41930 45432 49983 86120 91793
4th Prize Rs.200/-
0404 2589 3510 4618 4865 5093 5997
6492 7195 8545
5th Prize Rs.100/-
0136 1753 2923 4485 4574 4627 6066
6325 6465 8727
6th Prize Rs.50/-
0157 1416 2709 4199 6306 7869 9282
0255 1448 2789 4312 6535 7999 9293
0556 1460 2989 4316 6790 8025 9333
0578 1468 3141 4708 7129 8121 9534
0583 1635 3313 4731 7136 8217 9546
0615 1669 3317 4756 7192 8243 9560
0630 1717 3399 4849 7357 8362 9660
0660 1819 3560 5174 7414 8388 9736
0719 1886 3611 5201 7524 8504 9856
0843 1901 3633 5544 7628 8521 9947
0926 2049 3779 5691 7731 8572
0989 2089 3787 5744 7751 8789
1072 2108 3820 6032 7759 9003
1275 2182 3836 6176 7818 9065
1299 2519 4187 6206 7851 9202

DAY - VISHNU SERIES Dr No:241
1st Prize Rs.50000/- 285243
2nd Prize Rs.7000/- 63941
3rd Prize Rs.3500/-
19591 32611 50925 52582 58345
61647 86843 90858 91864 95981
4th Prize Rs.200/-
3176 5454 5931 6654 6781 7772 8255
8456 9088 9778
5th Prize Rs.100/-
1913 2007 2851 4757 5806 6768 7258
7298 8356 9000
6th Prize Rs.50/-
0242 1097 1935 3609 5441 7059 9265
0332 1139 2121 3864 5675 7174 9330
0358 1193 2124 3879 5721 7315 9377
0367 1262 2201 3933 5855 7408 9379
0380 1387 2230 4079 5873 7496 9592
0496 1401 2246 4148 5970 7505 9631
0517 1476 2388 4364 6111 7571 9794
0521 1623 2483 4505 6177 7723 9804
0529 1624 2619 4550 6257 7737 9828
0714 1724 2862 4799 6400 7831 9874
0735 1730 2980 4868 6445 8250
0783 1766 3158 4891 6477 8546
0790 1790 3217 4973 6509 8727
0930 1849 3257 5075 6579 8893
1080 1914 3397 5370 6722 8930

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:01/06/24

SWARNALAXMI SERIES Dr No:241
1st Prize Rs.50000/- 546434
2nd Prize Rs.7000/- 79828
3rd Prize Rs.3500/-
13549 24216 24678 35405 46777
57855 68847 79278 81591 92578
4th Prize Rs.200/-
0950 1685 2732 3559 4372 5958 6109
6826 8587 9798
5th Prize Rs.100/-
0348 1417 2997 4908 5080 5293 5985
6623 7096 7277
6th Prize Rs.50/-
0004 1306 2858 4345 6361 8156 9125
0038 1388 2967 4888 6397 8169 9301
0060 1584 3140 4938 6415 8171 9434
0333 1585 3424 5022 6461 8238 9519
0385 1921 3457 5122 6616 8388 9662
0396 2079 3599 5408 6700 8452 9688
0446 2100 3630 5427 6741 8632 9769
0482 2183 3807 5526 6860 8689 9801
0503 2240 3914 5609 7182 8741 9802
0850 2395 4001 5617 7438 8853 9982
0934 2459 4106 5675 7452 8906
1108 2568 4201 5971 7490 8908
1192 2642 4218 6172 7748 9055
1266 2682 4227 6209 7944 9071
1302 2725 4270 6347 7997 9080

DAY - LION SERIES Dr No:100
1st Prize Rs.50000/- 612929
2nd Prize Rs.7000/- 45973
3rd Prize Rs.3500/-
12170 23830 34143 34818 45560
56359 67796 78531 89286 91339
4th Prize Rs.200/-
2587 2866 3478 4423 5990 6511 7181
7469 7485 7882
5th Prize Rs.100/-
0320 1025 1289 2983 3192 6531 7263
7394 7487 9020
6th Prize Rs.50/-
0146 1673 3212 5202 6423 7216 9291
0180 1764 3238 5223 6495 7251 9375
0378 2011 3295 5456 6544 7433 9428
0408 2038 3471 5486 6591 7569 9434
0436 2076 3592 5684 6601 7575 9494
0548 2092 3647 5822 6674 7597 9546
0572 2142 3816 5849 6684 7856 9631
0577 2342 3925 5884 6706 7978 9775
0794 2459 4045 5887 6718 8179 9927
0815 2472 4140 5951 6810 8201 9942
1049 2602 4216 6148 6958 8482
1089 2645 5057 6186 6974 8543
1183 2975 5089 6237 7165 8630
1368 3072 5155 6395 7169 8685
1661 3199 5196 6421 7205 8789

## వారం - వర్జ్యం

తేది : 02-06-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
ఏకాదశి రా. 2.42,
రేవతి రా. 1.40,
వర్జ్యం ప.2,27-3.57,
దు.సా. 4.58-5.50,
శుభసమయం ఉ.7.45-8.30,
రా. 11.20-12.00
రాహుకాలం - సా. 4.30-6.00

## వారాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** వివాదాలకు, కోపతాపాలకు, దూరంగా వుండండి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూరప్రాంతాలనుండి విలువైన సమాచారం అందుతుంది.

**కర్కాటకం :** ఆరోగ్య సమస్యలు, కొంత వరకు తీరుతాయి. సంతానం నుండి శుభవార్తలు వింటారు.

**సింహం :** ఆర్థిక లావాదేవీలు సంతృప్తి కరంగా ఉంటాయి. అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి.

**కన్య :** ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. కార్యజయం కలుగుతుంది.

**తుల :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా జీవిత భాగస్వామి సలహాలు తీసు కుంటారు. సన్నిహితుల నుండి ఆహ్వానాలు.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** వివాహ, యత్నాలకు అనుకూలమైన కాలం ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం:** పనుల్లో విజయం సాధిస్తారు. ఆర్థిక వ్యవహారాలున ఆశాజనకంగా సాగుతాయి.

**కుంభం :** ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఆరోగ్యం, వాహనాలు విషయంలో నిర్లక్ష్యం తగదు.

**మీనం :** పనుల్లో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### ఎమ్మెల్సీ ఉపఎన్నిక

## ఫలితం నేడే

>> ఎంపీలు 2, 3 ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు 14, జెడ్పీటీసీలు 83, కౌన్సిలర్లు 449, ఎంపీటీసీలు 888 కలిపి మొత్తం 1439 మంది సభ్యులు ఓటర్లు ఉండగా 1437ఓట్లు పోలయ్యాయి. ప్రాధాన్యత ఓట్లు ప్రకారం విజేతను ప్రకటిస్తారు. ఈమేరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో ఓట్ల లెక్కింపు జరగనున్నది. శనివారం ఉప ఎన్నిక కౌంటింగ్ ఏర్పాట్లను మహబూబ్‌నగర్ జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి రవినాయర్ పరిశీలించా రు. కౌంటిం గ్ సిబ్బంది ఉదయం 6.30 గంటలవరకు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. కౌంటింగ్‌ను ఐదు టేబుళ్లలో ఏర్పాటు చేశారు. జిల్లాలోని మొత్తం 10 పోలింగ్ కేంద్రాల్లో నమోదైన ఓట్లను, వచ్చిన బ్యాలెట్ పేపర్లను లెక్కిస్తారు. అనంతరం మొత్తంచెల్లుబాటు అయిన ఓట్ల సంఖ్య ఆధారంగా గెలుపుకోసం కావాల్సిన కోటాను నిర్ధారిస్తారు. ప్రారంభ లెక్కింపు అనంతరం మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగుతుంది. మొదటి ప్రాధాన్యత ప్రకారం ప్రతిఅభ్యర్థి సాధించినఓట్లను లెక్కించిమొదటి ప్రాధాన్యత అభ్యర్థి ఎవరైనాకోటాకు సరిపడా ఓట్లు సాధించినట్లయితేఅభ్యర్థి గెలుపొందినట్లుగా ప్రకటిస్తారు.

## విచారణ జరపాలి

>> విపక్షాల అణచివేత కోసం ఫోన్ ట్యాపింగ్ ద్వారా సైబర్ దాడికి తెగబడటం సహించరాని విషయం అన్నారు. ప్రతిపక్షాలను దెబ్బతీయడానికి ఉద్దేశ్యపూర్వకంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వాధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, ఆయన కుమారుడు కెటిఆర్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించారని విచారణలో వెలుగు చూసినా ఇంత వరకు వారికి కనీసం నోటీసులు ఇవ్వకపోవడాన్ని చూస్తుంటే రాష్ట్ర దర్యాప్తు సంస్థల పనితీరు పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మీడియాకు లీకులివ్వడమే తప్ప అధికారికంగా ఏం జరుగుతుందో ఇప్పటి వరకు వెల్లడించకపోవడం చూస్తుంటే రాష్ట్ర దర్యాప్తు సంస్థల విచారణపై నెలకొన్న అనుమానాలకు మరింత బలం చేకూరుతోందన్నారు. మాకు అందుతున్న సమాచారం ప్రకారం రాజకీయ ప్రయోజనాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలతో పాటు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపైన పూర్తిస్థాయిలో విచారణ జరపకుండా ఢిల్లీ స్థాయిలో ఒత్తిళ్లు వస్తున్నట్లు తెలిసిది. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున డబ్బులు కూడా మారినట్లు తెలిసింది. రాష్ట్ర ఇంటలిజెన్స్ సంస్థ(ఎస్ఐబి) అధికారుల విదేశాల నుంచి ఫోన్ ట్యాపింగ్ కోసం నిబంధనలకు విరుద్ధంగా ప్రత్యేకంగా పరికరాలు తెప్పించినట్లు వార్తలు వెలువడ్డాయన్నారు.

సాహితీ గత వారంరోజుల్లో విడుదలైన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
2-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 123 పేజీలు: 8+16 వెల: 8.00

నేడు మళ్లీ జైలుకు వెళ్లనున్న కేజ్రీవాల్
రెండు బస్సులు ఢీ: ముగ్గురు దుర్మరణం
5లో

# మళ్లీ ఎన్డీయేే



## మూడోసారి మోడీయే ప్రధాని అంటున్న ఎగ్జిట్ పోల్స్

### తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి
## నువ్వా? నేనా?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్1: తెలంగాణ** లోక్‌సభ ఫలితాల్లో కాంగ్రెస్,బిజెపి మధ్య తీవ్రమైన పోటీ ఉన్నట్లుగ సర్వేలు చెబుతున్నాయి.



రాష్ట్రంలోని 17లోక్‌సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 6-9 స్థానాల్లో విజయదుందుబి మోగించబోతోందని మెజారిటీ సర్వే సంస్థలు >>2

| సర్వే సంస్థలు | కాంగ్రెస్ | బిజెపి | బిఆర్ఎస్ | ఎంఐఎం |
|---|---|---|---|---|
| ఆరా | 7-8 | 8-9 | 0 | 1 |
| ఇండియా టీవీ | 6-8 | 8-10 | 0-1 | 1 |
| పీపుల్స్ పల్స్ | 7-9 | 6-8 | 0-1 | 1 |
| ఏబీపీ సీ ఓటర్ | 7-9 | 7-9 | 0 | 1 |
| జన్‌కీ బాత్ | 4-7 | 9-12 | 0-1 | 1 |
| న్యూస్ 18 | 5-8 | 7-10 | 2-5 | 0-1 |
| యాక్సిస్ మై ఇండియా | 4-6 | 11-12 | 0-1 | 0-1 |

**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశ వ్యాప్తంగా ఏడుదశల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీల బలాబలాలపై అంతర్జాతీయ స్థాయిలో అంచనాలుపెరిగిపోయాయి. ప్రపంచ దేశాలు కూడా ఈసారి భారత్‌లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలపై ఎక్కువ ఆసక్తిచూపించాయి. పొరుగుననే ఉన్న పాకిస్తాన్‌నుంచి చైనా, రష్యా, అమెరికా వంటి అగ్రరాజ్యాలు భారత్‌లో ఎన్నికలపై తమతమ సొంత అంచనాలు కూడా వెల్లడించాయి. ఇక భారత్‌లో అయితే >>2

ఎపిలో సమ ఉజ్జీ పోటీ 9లో

బిజెపి ప్లస్: 350 - 390
ఇండియా: 120 - 160
ఇతరులు: 40 -50

### బెంగాల్ సహా ఉత్తరాదిలో అధికశాతం బిజెపి ఆధిక్యం

| సర్వేసంస్థపేరు | ఎన్డీయే | 'ఇండియా' | ఇతరులు |
|---|---|---|---|
| దైనిక్‌భాస్కర్ | 281-350 | 145-201 | 33-49 |
| ఇండియా న్యూస్ డి డైనమిక్స్ | 371 | 125 | 47 |
| జన్‌కీబాత్ | 362-392 | 141-161 | 10-20 |
| టైమ్స్‌నౌ, ఇటిజి | 371-401 | 109-139 | 28-38 |
| రిపబ్లిక్‌టివి పిమార్క్ | 359 | 154 | 30 |
| రిపబ్లిక్ భారత్‌మాట్రైజ్ | 353-368 | 118-133 | 43-48 |
| ఎన్డీటీవీపోల్ ఆఫ్ పోల్స్ | 358 | 148 | 37 |
| న్యూస్ 18 మెగా ఎగ్జిట్‌పోల్ | 250-260 | 111-121 | 19-24 |
| సీఎన్ఎక్స్ | 371-401 | 109-139 | 28-38 |

### రాష్ట్ర అవతరణ వేడుకలపై
# గౌరవంలేని కెసిఆర్



పాకిస్థాన్ వారిలా ప్రవర్తిస్తున్న మాజీ సిఎం
ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్‌ను కాపాడేందుకు బిజెపి యత్నం
రాష్ట్రంలో విత్తనాల కొరత లేదు,10 శాతం అధికంగా బఫర్ స్టాక్ ఉంచాం
లోక్‌సభ ఎన్నికల్లో 9 నుంచి 12 సీట్లు గెలువబోతున్నాం
మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్1:** బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.మాజీ సిఎం,ఉద్యమకారుడని గుర్తించి కేసిఆర్‌కు రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు రమ్మని ఆహ్వానం పలికితే... తాను రానంటూ 22 పేజీలత లేఖ రాయడం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలపై కెసిఆర్‌కు గౌరవం లేదని... కెసిఆర్ పాకిస్తాన్ వాళ్లల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పాకిస్థాన్ మాదిరే ఓ రోజు ముందే వేడుకలా అని ఫైర్ అయ్యారు. తెలంగాణ అంటే కెసిఆర్‌కు వ్యాపారమని మండిపడ్డారు. ఆయన ప్రతిపక్ష నాయకుడా.. కమర్షియల్ వ్యాపారా? అని ప్రశ్నించారు. శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో మీడయా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. సోనియా గాంధీకి ఆరోగ్యం సహకరించడం లేదని, ఆమె రాకపోతే సందేశం పంపొచ్చని తెలిపారు. ఎలక్షన్ కోడ్ ఉన్న నేపథ్యంలో అమరవీరుల స్థూపం వద్దకు తాను వెళ్లాలన్నా ఎన్నికల సంఘం అనుమతి తీసుకోవాలని తెలిపారు. జూన్ 2న రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు, ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సోనియాగాంధీని ఆహ్వానిస్తున్న అంశంపై కూడా ఎన్నికల సంఘం అనుమతి తీసుకున్నామన్నారు. బిఆర్ఎస్ నాయకులు అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లాలంటే ఈసీ అనుమతి తీసుకోవాల్సి ఉందన్నారు. గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఇనుప కంచెలంటూ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను మతిలేనికామెంట్స్ అని కొట్టిపాదేశారు. >>7



# సోనియా రాకపోవచ్చు
### కాంగ్రెస్ వర్గాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్1:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ హాజరుకావడం లేదని సమాచారం. ఆరోగ్య సమస్యవ వల్ల ఆమె రావడం లేదని నేతలకు సమాచారం అందింది. తీవ్రమైన ఎండల వల్ల సోనియాగాంధీ రాలేకపోవచ్చని పిసిసి వర్గాలు తెలిపాయి. ఆమె హాజరు కాలేకపోయినప్పటికీ, వీడియో సందేశం వినిపించే అవకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

# 'పెరేడ్'కు 'ఆవిర్భావ' కళ

నేడు జరిగే వేడుకలకు భారీ ఏర్పాట్లు
తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉత్సవాలు
సోనియా ఒక్క అడుగు వెనక్కి వేసినా రాష్ట్రం వచ్చేది కాదన్న మంత్రులు
గ్రామ గ్రామాన వేడుకలు: మంత్రి పొన్నం

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 1,ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది.ఇందులో భాగంగా పరేడ్ మైదానంలో జరుగుతున్న పనులను శనివారం రాష్ట్రమంత్రులు పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావులు మేయర్ గద్వాల విజయలక్ష్మి,ఎమ్మెల్యే దానం నాగేందర్,రాజ్యసభ సభ్యులు అనీల్‌కమార్ యాదవ్,ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ రాజయ్య,డిప్యూటి మేయర్ మోతే శ్రీలత ఇతర ముఖ్య నేతలు అధికారులతో కల్సి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రం ఏర్పడి 10సంవత్సరాలు అవుతున్నప్పటికీ ప్రజాస్వామికంగా ప్రజలు కోరుకున్న తెలంగాణా



పెరేడ్ గ్రౌండ్స్‌లో ఆవిర్భావ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు పొన్నం, జూపల్లి

జూన్ 2 న ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని ఆయన అన్నారు.తెలంగాణా కోసం ఉద్యమించిన ప్రతి పోరుడు,కుల సంఘాల >>7



# కౌంటింగ్‌కు 10 వేల మంది
### 34 కేంద్రాల్లో లెక్కింపు

మూడంచెల భద్రత ఏర్పాట్లు
4న లిక్కర్ షాపులు బంద్
5న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు
మీడియాతో సిఇఒ వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్1:** రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల ఓట్ల లెక్కింపునకు 12కంపెనీల కేంద్ర బలగాలతో కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు అంచెల భద్రత ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. శనివారం బిఆర్‌కెఆర్ భవన్‌లోని ఎన్నికల సంఘం కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మధ్యాహ్నం 3 గంటల లోపు ఫలితాలు పూర్తిగా వెలువడుతాయని చెప్పారు.రాష్ట్రంలో మొత్తంగా 34 లోకేషన్లలో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాట్లు చేశామని, మొత్తం 120 కౌంటింగ్ హాళ్లు ఏర్పాట్లు చేశామని, చేవెళ్ల,మల్కాజ్‌గిరిల్లో రెండేసి కౌంటింగ్ హాళ్లను ఏర్పాట్లు చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలో ఉండే ఏజెంట్లు,సిబ్బంది సెలఫోన్లు వినియోగించేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఇవీఎంల కోసం 1855 టేబుళ్లను ఏర్పాటు చేశామని,కౌంటింగ్ కేంద్రంలోకి ఎలక్ట్రానిక్‌పరికరాలు తీసుకెళ్లవద్దని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి లెక్కింపు కేంద్రం వరకు పటిష్ట భద్రత >>2



## ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ జరపాలి
### సిఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ

**హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రాష్ట్ర దర్యాప్తు సంస్థలు చేపడుతున్న విచారణలో సమగ్రత, చిత్తశుద్ధి లోపించినట్లు కనిపిస్తోందని పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలోకి సిబిఐ అనుమతిని నిషేదిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జిఒను రద్దు చేయాలని, ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ కోరాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈమేరకు సిఎంకు బహిరంగ లేఖ రాసారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తెలంగాణ ప్రతిష్ట మసకబారిందన్నారు. అధికార పార్టీతో సహా ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల ప్రత్యేక హక్కులను మంట కలిపారన్నారు. రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన ప్రాథమిక హక్కులను కూడా కాలరాశారన్నారు. భార్యభర్తలు, కుటుంబ సభ్యులు ఫోన్‌లో మాట్లాడుకునే అంశాలను కూడా ఫోన్ ట్యాపింగ్ ద్వారా వినడం ద్వారా వ్యక్తిగత జీవితాల్లోకి చొరపడ్డారన్నారు. >>2



బెంగాల్‌లో పోలింగ్ సందర్భంగా ఘర్షణలు జరిగిన దృశ్యం

### ఏడోవిడతలో
# బెంగాల్ ఉద్రిక్తం

చెరువులోకి వివిపాట్, ఈవిఎంలు
ఎఐఎస్ఎఫ్ కార్యకర్తలపై దాడులు

**కోల్‌కత్తా, జూన్ 1:** సార్వత్రిక ఎన్నికల్లో చిట్టచివరి విడత ఎన్నికలు బెంగాల్‌లో ఉద్రిక్తతలు, ఘర్షణలమధ్య ముగిసాయి. వివిధ ప్రాంతాల్లో జరిగిన అల్లర్లు, దాడుల్లో పలువురు గాయపడినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసారు. మొత్తం 140కిపైగా ఫిర్యాదులు అందాయని ఎన్నికల అధికారులు ప్రకటించారు. 1.63 కోట్లమంది ఓటర్లు ఏడో విడత పోలింగ్‌లో ఓటుహక్కు కోసం బారులు తీరి నిలుచున్నారు. కోల్‌కత్తా, ముర్షిదాబాద్ ప్రాంతాల్లో నాటు బాంబులను పోలీసులు రికవరీచేసారు. తొమ్మిది లోక్‌సభ నియోజకవర్గాలకు శనివారం జరిగిన పోలింగ్ మొత్తం ఘర్షణలమయంగా మారింది. శాతులియా ప్రాంతంలో ఐఎస్ఎఫ్,సిపిఎం మద్దతుదారులమధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ జరిగింది. భంగార్, జాదవ్‌పూర్ నియోజకవర్గంలో పలుచోట్ల ఈ దాడులు జరిగాయి. కొన్ని చోట్ల అయితే ఇవిఎం, వివిపాట్ మెషిన్లను ఎత్తుకెళ్లి సమీపంలోని చెరువులో పడేసారు. దక్షిణ 24 పరగణాల జిల్లాల్లోని కుల్తాలిలో కోపోద్రిక్తులైన అల్లరిమూకలు పోలింగ్‌కేంద్రంలోకి వెళ్లి మొత్తం ఇవిఎం, వివిపాట్‌లను ఎత్తుకుపోయారు. కొందరు పోలింగ్ ఏజెంట్లను బూత్‌లోకి అనుమతించకపోవడంతో స్థానికులు కోపోద్రిక్తులయ్యారు. దీనితో ఇవిఎం, >>2

# బిఆర్ఎస్ కొవ్వొత్తుల ర్యాలీ



శనివారం గన్‌పార్కువద్ద అమరవీరులకు నివాళులర్పిస్తున్న కెసిఆర్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించిన మాజీ సిఎం కెసిఆర్
గన్‌పార్కు వద్ద నివాళులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 1 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మూడు రోజుల తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గన్‌పార్కు వద్దకు చేరుకుని క్యాండిల్ ర్యాలీని ప్రారంభించారు. గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం అక్కడి నుంచి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయం ఎదురుగా ఉన్న అమరజ్యోతి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో కెసిఆర్‌తో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావుతో పాటు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, సుధీర్ రెడ్డి, అరికెపూడి గాంధీ, పాడి కౌశిక్‌రెడ్డి, కాలె యాదయ్య, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీలు, నేతలు ఆశీష్‌కుమార్ యాదవ్, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, జైపాల్‌యాదవ్, సంజయ్‌యాదవ్, శంభీపూర్ రాజు, కర్నె ప్రభాకర్, ఎల్.రమణ, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, ఉద్యమకారులు, వివిధ వర్గాల వారు ర్యాలీలో పాల్గొన్నారు. కెసిఆర్ ముందుగా అమరవీరులస్థూపం వద్ద అమరులకు నివాళులు అర్పించి ర్యాలీని ప్రారంభించారు. కొవొత్తులర్యాలీ చేయడం వల్ల ఆ ప్రాంతమంతా వెలుగులు ఆకర్షవంతంగా మారిపోయింది. ఈ ఉత్సవాలను మరో రెండు రోజుల పాటు చేయనున్నారు. ఆదివారం తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, పదేళ్ళ పాలనా కార్యక్రమాలు అద్దంపట్టేలా ఛాయాచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నారు.

**రాష్టానికి రేవంత్‌రెడ్డి సిఎం అవడం దురదృష్టకరం: కెటిఆర్**

జై తెలంగాణ అనే పదాన్ని ఎప్పుడూ ఉచ్చరించని రేవంత్‌రెడ్డి లాంటి వ్యక్తి రాష్ట్రానికి సిఎం కావడం దురదృష్టకరమని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ >>2

## రాష్ట్ర దశాబ్ది వేడుకలకు నేను రాను
### సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బహిరంగ లేఖ
2లో



శనివారం మహబూబ్‌నగర్‌లో ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ జి రవినాయక్

### ఎమ్మెల్సీ ఉపఎన్నిక
# ఫలితం నేడే

ఐదు టేబుళ్లలో లెక్కింపు..
రెండు గంటల్లో రిజల్ట్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్1, ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక ఫలితాలు మరికొన్ని గంటల్లో వెలవడనున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక అనివార్యం కాగా ఉప ఎన్నికకు మార్చి 28న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఉత్కంఠగా సాగిన పోరులో గెలుపుపై ఎవరి ధీమా వారికి ఉన్నది. ప్రధానంగా పోటీ కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి మధ్యే గెలుపోటములు ఉండనున్నాయి. ఉమ్మడి జిల్లాలో 10కేంద్రాల్లో పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఉప ఎన్నిక ఫలితం కౌంటింగ్ ప్రారంభమైన రెండు గంటల్లోనే తేలనున్నది. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో >>2

విత్తనాల కొరత రైతును కలవర పెడుతోంది. వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందే రాష్ట్రంలో విత్తన కొరత మొదలైంది. జీలుగ, జనుము, పిల్లిపెసర తదితర పచ్చి రొట్టతో పాటు, పత్తి విత్తనాల కొరత కూడాఉంది. వివిధ ప్రాంతాల్లో వ్యాపారులు విత్తనాలకు కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నారు. సాధారణ ధరలకు పత్తివిత్తనాలు లభించేపరిస్థితి లేకుండాపోయింది. విత్తనాలకోసం షాపులకు వెళితే తాము కోరుకున్న కంపెనీలవి కావాలంటే అధిక ధరలు పెట్టాల్సివస్తోంది. రైతులు గతంలో తాము సాగుచేసిన కంపెనీల విత్తనాలే అడుగుతున్నారు. ఇతర కంపెనీలవి కొనేందుకు మొగ్గు చూపడం లేదు. ప్రయోగాలు చేసే ఓపికలేక కొన్ని కంపెనీలకు చెందిన విత్తనాల కోసమే ప్రయత్నిస్తుంటే పలువురు వ్యాపారులు వాటినే సొమ్ము చేసుకుంటున్నారు. మరి కొన్ని జిల్లాల్లో తమకు కావాల్సిన విత్తనాలు అందుబాటులోలేకపోవడంతో సరిహద్దు జిల్లాలు, రాష్ట్రాలకువెళ్లి అవసరమైనవాటిని అధిక ధరలకు తెచ్చుకుంటున్నారు. కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్లా, జగిత్యాల తదితర జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. రైతుల నమ్మకాన్ని కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. 860 రూపాయలకు లభించే విత్తనాల ప్యాకెట్‌ను 1,600 రూపాయలకు అమ్ముతున్నారు.కొన్నిచోట్ల ఈ ధర వివిధ కంపెనీలవి అయితే 2వేల రూపాయల వరకూ పలుకుతోంది. రైతులు ఎక్కువ కోరే కంపెనీల విత్తనాలు తమవద్ద లేవని నోస్టాక్ బోర్డులు పెడుతున్నారు. అవే కావాలని ఒత్తిడి తెస్తే అధిక ధర అవుతుందని, వాటిని తెప్పించి ఇస్తామని పలువురు కృత్రిమ కొరతను సృష్టిస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారు. అమాయకులైన రైతులకు ఎరవేసి నకిలీ, నాసిరకం విత్తనాలు అంటగడుతున్నాయి. రైతులను లక్కీడ్రాల పేరుతో మోసం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బుకింగ్ చేయడంతోపాటు, బహుమతులు అంటూ బురిడీ కొట్టిస్తున్నారు.

# రైతన్నకు విత్తన కష్టాలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణలో వానాకాలం సీజనుకు సంబంధించి విత్తన సమస్యలు రైతులను కలవర పెడుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంటలూ కలిపి 1.34 లక్షల ఎకరాల్లో సాగవుతాయని లెక్కవేసింది. ఇందుకు అనుగుణంగా విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రైవేటు కంపెనీలకు ప్రభుత్వం స్పష్టం చేసినా క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదు. రైతులకు అవసరమైన జీలుగ, జనుము,పత్తి తదితర విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో ఆందోళనలకు దిగుతున్నారు. సంగారెడ్డి జిల్లా జోగిపేట్‌లో రైతులు జీలుగ విత్తనాల కోసం క్యూలో పట్టాదారు పాస్‌పుస్తకాలు పెట్టడంతో పాటు ధర్నాకు దిగారు. పుల్కల్, చౌటకూరు మండల కేంద్రాల్లో రైతులు జీలుగ విత్తనా కోసం బారులు తీరారు. మెదక్ జిల్లా తుప్రాన్, వెల్లుదర్తి తదితర మండలాల్లోనూ రైతులు చెప్పులు క్యూలో పెట్టి నిరీక్షించారు. విత్తనాలు అందించాలని రాస్తారోకోలు చేశారు. సిద్ధిపేట్ జిల్లా మిరుదొడ్డి, దుబ్బాకలో కూడా రైతులు జీలుగ విత్తనాల కోసం క్యూ కడుతున్నారు. వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయడం,విత్తనాలు అందచేయడంలో తీవ్రజాప్యం చేస్తుండడంతో రైతులు వరుసలో నిలబడలేక పట్టాదారు పాసుపుస్తకాలు, చెప్పులు క్యూలో పెట్టి గంటల తరబడి పెడుతున్నారు. సంగారెడ్డి జిల్లాకు 1981 క్వింటాళ్లు జనుము విత్తనాలు అవసరం కాగా, ఇప్పటివరకూ 1,300 క్వింటాళ్లు మాత్రమే సరఫరా చేశారు. జీలుగ విత్తనాలు 3,900క్వింటాళ్లు కావాల్సి ఉండగా, 1,800 క్వింటాళ్లను సరఫరా చేసింది. ఇంకా 2,100 క్వింటాళ్ల విత్తనాలు జిల్లాకు రాలేదు. ఇక ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పత్తి, పచ్చిరొట్ట విత్తనాలు సరిపడా లభ్యం కావడం లేదు. పచ్చి రొట్ట విత్తనాలు జీలుగ, పిల్లిపెసర, జనుము అందుబాటులో లేకపోవడంతో విక్రయ కేంద్రాల వద్ద బారులు తీరి తమవంతు వచ్చేసరికి అవి అందుతాయో లేదా అనే రైతులు ఆందోళన చెందుతున్నారు. జగిత్యాల, మల్యాల, నూకపల్లిలో పచ్చి రొట్ట విత్తనాల కోసం రైతులు పడరాన్ని పాట్లు పడుతున్నారు. అవసరానికి సరిపడా పచ్చి రొట్ట విత్తనాలు లేకపోవడంతో అధికారులు ఒక్కో రైతుకు30 కేజీల బ్యాగ్ ఒక్కటి మాత్రమే ఇస్తున్నారు. మెదక్, కరీంనగర్, సూర్యాపేట్, కామారెడ్డి,జగిత్యాల, వరంగల్,నిర్మల్, ఖమ్మం తదితర జిల్లాల్లో మండల కేంద్రాల్లో జీలుగ, జనుము విత్తనాల కోసం రైతులు కాపలా కాస్తున్నారు. తెలంగాణ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నేషనల్ సీడ్ కార్పొరేషన్ జీలుగ, జనుము విత్తనాలను సరఫరా చేస్తామని టెండర్లు తీసుకున్నారని, అయితే వాటిని సరఫరా చేయడంలో జాప్యం అవుతోందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. కరీంనగర్ జిల్లాలో జీలుగ విత్తనాలు ఒక్క బ్యాగు మాత్రమే ఇస్తున్నా, ఇవి కూడా మధ్యలోనే అయిపోయి క్యూలో గండల



కొద్దీ ఉన్న రైతులు వెనక్కివెళ్లిపోవాల్సి వస్తోంది. ఆదిలాబాద్‌లో పత్తి విత్తనాల కోసం రైతులు అధిక సంఖ్యలో వస్తున్నారు.ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే ఇస్తుండటంతో గందరగోళం నెలకొంది. ఒకరినొకరు తోసుకునే పరిస్థితి వరకూ వచ్చింది. తమపై లాఠీ చార్జి చేశారని రైతులు, అవన్నీ తప్పుడు వార్తలని అధికారులు ప్రకటించారు. ఇదే జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పత్తి విత్తనాలు లేవని చెప్పడంతో రైతులు ఆందోళన చేస్తున్నారు. ఆర్‌సీహెచ్ 659రకానికి చెందిన పత్తి విత్తనాలు కావాలంటున్నా అవి లేవని నోస్టాక్ బోర్డులు పెడుతున్నారు. కొన్నిచోట్ల విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. విత్తనాలను బ్లాక్‌లో ఎక్కువ ధరలకు అమ్ముతున్నారంటూ ఆగ్రహించిన రైతులు ఆందోళన చేశారు. మరికొన్ని జిల్లాల్లో 475 గ్రాముల పత్తి విత్తన ప్యాకెట్‌ను రూ.864కుగాను వెయ్యి నుండి రూ.1,300 లకు పైబడి అవసరం, అవకాశాన్ని బట్టి అమ్ముతున్నారు. ఇదే అదనుగా కొందరు అక్రమార్జన పరులు మంచి విత్తనాల్లో నాసిరకం కలుపుతూ రైతులకు అంటగడుతున్నారు.ఇక పలు జిల్లాల్లో విత్తన ప్యాకెట్లు మూడు కొంటే చాలు ఎద్దులు జత లేదంటే నగదు, ఇంకా రకరకాల గిఫ్ట్ ప్యాక్‌లంటూ మభ్యపెడుతున్నారు. గతంలో కూడా కొన్ని కంపెనీలు అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడం, గిఫ్టుల పేరుతో దాదాపు 5 వేల మంది రైతుల వద్ద



నుండి ఒక్కొక్కరి వద్ద రూ.200 నుండి రూ.400 వరకూ లక్కీ డ్రా పేరిట వసూలు చేశారు. గిఫ్ట్ మాత్రం ఎవరికి రాలేదు సరికదా, ఇచ్చిన మిరప, పత్తి తదితర విత్తనాలు సైతం కాత, పూత లేక పెట్టుబడి సైతం నష్టపోవాల్సి వచ్చింది.ఇప్పుడు కూడా అదే విధంగా వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు విత్తనాలు, గిఫ్ట్‌ల పేరుతో మళ్లీవసూలు చేస్తున్నారు. తక్కువ ధరలకు కొనుగోలు చేసి, వాటిలో నకిలీ, నాసిరకం విత్తనాలను కలిపి, బ్యాగ్‌లను మార్చి హైబ్రీడ్‌సీడ్ పేరుతో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ముఖ్యంగా వరికి సంబంధించి కిలో విత్తనాలు రూ.100కు కొనుగోలు చేసి నాసిరకం విత్తనాలను కలిపి వాటిని రూ. 450కు అమ్ముతున్నారు. ఈ విధంగా బీపీటీ, ఆర్‌ఎస్‌ఆర్, 1001, 1010 రకాలతో పాటు, నోటిఫైడ్ వరి విత్తనాలను అమ్ముతున్నారు. అలాగే నిషేధిత బిటి 3పత్తి విత్తనాలను అంటగడుతున్నారు. మార్కెట్లో దొరక ఇబ్బందులు పడుతున్న పలువురు రైతులు ఈ కల్తీ,నాసిరకం పత్తి విత్తనాల బారిన పడుతున్నారు. కాగా సన్నరకం ధాన్యానికి రూ.500ల చొప్పున బోనస్‌ను రాష్ట్ర సర్కార్ ప్రకటించడంతో రైతాంగం దృష్టి వీటిపై పడింది. అయితే సన్నరకం వరి విత్తనాలకు ఎటువంటి ప్రోత్సాహాన్ని ఇవ్వడం లేదు. గతంలో రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు క్వింటాకు రూ.1,000 మేర సబ్సిడీగా భరించగా, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వందాన్ని పూర్తిగారద్దు చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీన్ని పట్టించుకోలేదు. దీంతో సన్నరకాల విత్తనాలను ప్రైవేటు సంస్థలు ఇష్టా రాజ్యాంగా ధరలను వసూలు చేస్తున్నాయి. మరోపక్క రాష్ట్రంలో ఎక్కడా పత్తి విత్తనాలకు కొరత లేదని వ్యవసాయ శాఖ స్పష్టతనిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 1.26కోట్ల పత్తివిత్తన ప్యాకెట్లకుగాను, 49.71 లక్షల ప్యాకెట్లు సరఫరా చేస్తే ఇప్పటివరకూ 9.20 లక్షల ప్యాకెట్లు విక్రయించినట్లు తెలిపింది. అలాగే 109.15 కోట్ల రూపాయల సబ్సిడీతో 1.95 లక్షల క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీకి ప్రతిపాదించగా, 66.81 కోట్ల రూపాయల సబ్సిడీతో 1.27 లక్షల క్వింటాళ్లు సరఫరా చేసినట్లు స్వయంగా సంబంధి మంత్రి ప్రకటించారు. ఇక స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌లు అక్కడక్కడా దాడులు చేస్తూ నకిలీ, అక్రమ విత్తనాలను పట్టుకుంటున్నారు.కరీంనగర్ జిల్లా రామగుండం ప్రాంతంలో నిషేధిత నకిలీ బిటి3పత్తి విత్తనాలు 5.5 క్వింటాళ్లు పట్టుకున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో 260కిలోల నకిలీ పత్తి విత్తనాలు, శాలిగౌరారంలో ఒక వ్యక్తి నుండి 20కిలోలు, ఆదిలాబాద్‌లోని రాంనగర్‌లో నకిలీవిత్తనాల తయారీ కేంద్రంపై దాడి చేసి వివిధ కంపెనీలకు చెందిన 945 పత్తి విత్తన ప్యాకెట్లతో పాటు, 50 కిలోల విడి విత్తనాలు, 330 బ్యాగుల జొన్న విత్తనాలు, వీటి తయారీకి ఉపయోగించే కలర్,కెమికల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని ఒక ఇంట్లో నిల్వఉంచిన 2.21 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో ఒకఇంట్లో 25కిలోలు, ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలో మరో గ్రామంలో 1.50లక్షల రూపాయల విలువైన 70కిలోల నకిలీపత్తి విత్తనాలు సీజ్ చేశారు. ●


---

# ‘పల్లకీ’ ఎవరిదో?

**ఎ.వి.వి ప్రసాద్**

ఢిల్లీ

సుదీర్ఘంగా సాగిన ఎన్నికల ప్రచారం, ఏడు విడతలుగా సాగిన పోలింగ్ ప్రక్రియ గతవారం ముగియడంతో 18వ లోక్‌సభ ఎన్నికల తతంగం దాదాపు పూర్తయినట్లే. ఇక ఫలితాలు రావడమే తరువాయి.మరో రెండు రోజుల్లో ఆ తతంగం కూడా పూర్తయి పల్లకీ ఎక్కేదెవరో,దిగేదెవరో తేలిపోతుంది.దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత 17సార్లు సార్వత్రిక ఎన్నికలు జరిగినా అవన్నీ ఒక ఎత్తయితే, ఈ 18వ ఎన్నిక ఒక్కటీ మరో ఎత్తు అనేచెప్పాలి. ఎందుకంటే వరుసగా రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీయె మూడోసారి అదృష్టాన్ని పరీక్షించుకొంటుండగా, కాంగ్రెస్ నాయకత్వంలో దాదాపు 18రాజకీయ పార్టీలు ఒక్కవేదికపైకి వచ్చి ప్రత్యర్థిని బలంగా ఢీకొంటున్నాయి. గతంలో కూడా ప్రతిపక్షాలుకూటమిగా ఏర్పడి పోటీచేయడంకొన్ని సందర్భాలలో జరిగినా,ఇంతపెద్ద విపక్ష కూటమి ఏర్పాటు కాలేదు. ఈ పరిస్థితిలో మళ్లీ ఎన్డీయె ప్రభుత్వమే ఏర్పడి మోడీయే ప్రధాన మంత్రి అయితే నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధాని అయిన రికార్డు ఆయన సొంతమవుతుంది. ఇండియా కూటమి గట్టెక్కితే ప్రధాని ఎవరవుతారన్నది ఇంకా తేలవలసి ఉంది. ప్రజాదరణ తగినంత ఉన్నది రాహుల్‌గాంధీకే గనుక బహుశా ఆయనకే ప్రధానికాగల అవకాశాలు కూడా ఉంటాయి.అయితే ఇండియా కూటమికి విజయావకాశాలున్నాయా అన్నది సందేహమే. మొత్తం లోక్‌సభ సీట్లు 543 అయినందున సాధారణ మెజారిటీకి 272 సీట్లు రావలసి ఉంటుంది.గత రెండుఎన్నికలను చూస్తే,బిజెపి వరుసగా 282, 303స్థానాలను సాధించి కొత్త రికార్డు సృష్టించింది. అసలు బిజెపి ఏ ఎన్నికల్లోనైనా సొంతంగా మెజారిటీ స్థానాలు సాధించగలదా? అనే సందేహం అందరిలో ఉండగానే, తన సామర్థ్యాన్ని ఆపార్టీ నిరూపించుకొంది.దానికి రెండు ఎన్నికల ముందు అంటే 2004,09 ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఎ అధికారంలో ఉన్నా ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్‌కు వచ్చిన సీట్లు 145,206 మాత్రమే.అంటే సాధారణ మెజారిటీ కూడా కాంగ్రెస్ సాధించలేకపోయింది. మిత్రపక్షాల సీట్లతో కలిసి బొటాబొటి మెజారిటీతో యుపిఎ అధికారంలోకి వచ్చింది. కానీ తరువాత రెండు ఎన్నికల్లోను బిజెపిస్వయంగా పూర్తిమెజారిటీతో అధికారంలోకి వచ్చింది. దానికి ఇంకా ముందు జరిగిన ఎన్నికలను ఒక్కసారి సింహావలోకనం చేస్తే ఇందిరాగాంధీ హత్యానంతరం జరిగిన సాధారణ ఎన్నికల్లో అంటే 1984 పార్లమెంటు ఎన్నికల్లో మాత్రమే కాంగ్రెస్ అత్యధికంగా 415స్థానాలు సాధించి అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికల్లో వీచిన సానుభూతిపవనాలు కాంగ్రెస్‌ను శిఖరాగ్రానికి తీసుకువెళ్లాయి. అయితే



పార్లమెంటు భవనం

ఆ తరువాత జరిగిన ఎన్నికలు మళ్లీ కాంగ్రెస్‌ను అధఃపాతాళానికి నెట్టివేశాయి. ఆ తర్వాత వరుసగా 1989, 91, 96, 99, 2004, 09 ఎన్నికల్లో ఏ జాతీయపార్టీకి కూడామేజిక్‌ఫిగర్ నంబర్లు రాలేకపోయాయి.సంకీర్ణాలకు మించిన ప్రత్యామ్నాయం లేకపోయింది. ఈసారి బిజెపి కూటమికి 400సీట్లు దాటుతాయని ఆ కూటమి నేతలు అంటుండగా, అంతకాకపోయినా కనీసం 340దాకా అయినా వస్తాయనిప్రత్యర్థులేఅంచనా వేస్తున్నారు. ఆ లెక్క ప్రకారం చూసినా ఎన్డీయె కూటమికే ప్రభుత్వాకాశాలున్నాయనే విషయం స్పష్టమవుతుంది. అతిపెద్ద కూటమిగా ఏర్పడ్డారు గనుక ఇండియా కూటమికి అదనంగా మరికొన్ని సీట్లువచ్చినా, అవి 100 దాటకపోవచ్చని కూడా వారు పేర్కొంటున్నారు. విపక్షం స్కోరు ఇంతకు మించదనేవారు ఎక్కువగా ఉండడంతో, ప్రత్యామ్నాయంగా బిజెపి కూటమే మళ్లీ కనిపిస్తుంది. ఇక్కడ గమనించవలసిన మరో ముఖ్యవిషయం ఉంది.యుపిఎ పదేళ్ల పాలనలో కొన్నిలక్షల కోట్ల రూపాయల కుంభకోణాలు వెలుగులోకివచ్చాయి. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కుంభకోణాలకు పాల్పడిన వారిని ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలోకి వెళ్లిపోయింది. దానిని బిజెపి తనకు అనుకూలంగా ఉపయోగించుకొని సొంతంగా అధిక మెజారిటీని సాధించగలిగింది.2014 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అనేకానేక అవినీతిఆలోచనలలో చిక్కుకొనడంతో,వాటినే తన బాణాలుగా ఉపయోగించుకొని బిజెపి గట్టెక్కింది. బిజెపికి ప్రధాన ప్రత్యర్థి అయిన కాంగ్రెస్‌కు ఇప్పుడు ఆ అవకాశం లేదు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా,బిజెపి ప్రతిష్టను దిగజార్చేఎటువంటి కుంభకోణం వెలుగులోకి రాలేదు. మోడీ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేసే అవకాశం కాంగ్రెస్‌కు లేకపోయింది.దానితో కాంగ్రెస్‌కూటమి తన ప్రచార పంథాను మార్చుకొని ‘గ్యారంటీ’లపై దృష్టిసారించింది ఇలా డబ్బు ఆశజూపి పార్టీలు ఎన్నాళ్లు అధికారంలోకి వస్తాయనేది పక్కన పెడితే, అసలు ప్రచారసరళే పూర్తిగా మారిపోయే విధంగా పార్టీలు వ్యవహరించాయనిపిస్తుంది. కాంగ్రెస్ అన్నిగ్యారంటీలు ఇస్తున్నప్పుడు తాము ఇవ్వకపోతే ఏం బాగుంటుందని బిజెపి కూడా తనకుతోచిన ‘గ్యారంటీ’లను ప్రకటించేసింది.ఇలా అవినీతిపై బాణాలువేసే ప్రచారం నుంచి ‘గ్యారంటీ’లు ప్రకటించే ప్రచారంగా 18వ లోక్‌సభ ప్రచారం కనిపిస్తుంది.ఈఎన్నికలలో ఇదొక ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఈ ఎన్నికలకు పోటీచేసిన అభ్యర్థులలో నేరచరితుల సంఖ్య బాగాపెరిగిపోవడం కూడా గమనించవలసిన మరోఅంశం. బరిలో నిలిచిన అభ్యర్థులలో 20 శాతం (1,643) మంది నేరచరితులే అన్నదివింటే రేపుచట్టసభల్లోకి ఎలాంటి వ్యక్తులు ప్రవేశించబోతున్నారో అర్థమవుతుంది. చట్టసభలకు లోపల,వెలుపల నేరచరితులే కనిపిస్తుంటే విలువలగురించి మాట్లాడేవారు ఇక ఎక్కడ ఉంటారనే సందేహం తలెత్తుతుంది.2019లో క్రిమినల్ కేసులున్న అభ్యర్థులు 1500 ఉంటే అది ఇప్పుడు 1643కు పెరిగింది. ఈ ఎన్నికల్లో చెప్పుకోవలసిన మరో ముఖ్య విషయం పోలింగ్ వివిధదశల్లో హింసాత్మకఘటనలు తగ్గడం. నాలుగో విడత, ఆరోవిడతలో ఎపి, బెంగాల్, మరికొన్ని చోట్ల హింసాత్మక ఘటనలు నమోదైనా, ఎన్నిక రద్దు లేదా వాయిదా వరకు ఏది వెళ్లకపోవడం హర్షించవలసిన అంశం. ●

---

# ట్రంప్ మెడకు హష్‌మనీ ఉచ్చు!

**గన్ని మోహన్**

అమెరికా

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కేసులు వెంటాడుతున్నాయి. శృంగార తార స్టార్మీ డేనియల్‌తో తాను గడిపిన వైనాన్ని తాను బయటికి చెప్పకుండా ఉండేందుకుగాను తనకు 1.30 లక్షల డాలర్లు తన లాయర్ ద్వారా ముట్టచెప్పారని చెప్పిన ఉదంతం ఇప్పుడు ట్రంప్ మెడకు చుట్టుకుంది. ఈ చెల్లింపులు ప్రైవేటు వ్యక్తిగతమే అయినా ఈ మొత్తాన్ని లాయర్‌కు ఇచ్చిన ఫీజు మొత్తంగా ఆయన రికార్డుల్లో చూపించారని ప్రాసిక్యూటర్లు చేసిన ఆరోపణలను రుజువు చేయడంతో ఇప్పుడు ట్రంప్‌కు జులై 11వ తేదీ శిక్ష ఖరారు చేస్తామని న్యాయస్థానం ప్రకటించింది. రిపబ్లికన్ అభ్యర్థిగా తాను మళ్లీ బరిలో నిలుచుంటానని ప్రకటించినప్పటి నుంచి డొనాల్డ్ ట్రంప్‌ను కేసులు చుట్టుముడుతున్నాయి. గత ఎన్నికల్లో ఓటమి సమయంలో అమెరికా పార్లమెంటు భవనం క్యాపిటల్ హిల్స్‌పై దాడిని ప్రోత్సహించారన్న అభియోగాలు ఆయనపై నమోదయ్యాయి. దీనికితోడు వ్యాపార లెక్కలు తప్పుగా చూపించి పన్నులు ఎగవేతకు పాల్పడ్డారన్న కేసు మరోటి ఉంది. ఇప్పుడు ప్రత్యేకించి స్టార్మీ డేనియల్ ఆరోపణలతోపాటు వ్యాపార రికార్డులు తారుమారు చేసారన్న 34 నేరారోపణలు ఆయనపై నమోదయ్యాయి. కేవలం స్టార్మీయే కాదు మాజీ ప్లేబాయ్ మోడల్ కరేన్ మెక్‌డౌగల్‌కు కూడా ఆయన ఇలాగే సొమ్ములు చెల్లించి తన పేరు బయటపెట్టవద్దని హెచ్చరించినట్లు కూడా ప్రాసిక్యూటర్లు ఆధారాలు చూపించారు. మన హట్టన్‌లోని క్రిమినల్ కోర్టు ఆయనను 34 ఆరోపణల కింద దోషిగా గుర్తించినట్లు ప్రకటించింది అమెరికా చరిత్రలో ఒక క్రిమినల్ కేసులో దోషిగా నిలిచిన మొట్టమొదటి మాజీ అధ్యక్షుడుగా ఇప్పుడు రికార్డులకెక్కుతున్న ట్రంప్‌ను ఈ ఒక్క కేసే కాదు మరిన్ని కేసులు వెంటాడుతున్నాయి. అంతేకాకుండా దోషిగా ఒక ప్రధాన పార్టీకి చెందిన మొదటి నేతగా కూడా ట్రంప్ ఇప్పుడు నిలుస్తుండటంతో రిపబ్లికన్లకు కూడా ఈ ట్రంప్ వ్యవహారం శిరోభారంగా మారింది. ఈ ఒక్క కేసే కాకుండా రహస్య పత్రాలను వాష్‌రూమ్‌లో చించారన్న ఆరోపణలు, అఫ్ఘనిస్థాన్ నుంచి సేనల విరమణ, కాప్ ఒప్పందం నుంచి బయటికి రావడం, ఇరాన్ అణు ఒప్పందం తప్పుకోవడం వంటి తప్పులు చేసారని ప్రత్యర్థులు ఆయనపై దారికాచి మరీ ఎన్నికల సమయంలో విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఇప్పుడు ఈ స్టార్మీ కేసులో జడ్జిమెర్చాన్ నాయకత్వంలోని 12 మంది న్యాయమూర్తుల బృందం తీర్పును వెలువరించింది. శిక్షను కూడా ఖరారు చేస్తామని చెప్పడంతో ఇప్పుడు ట్రంప్ రాజకీయ భవిష్యత్తు మరోసారి అంధకారంలోకి వెళుతున్నట్లుగా ఉంది. ఈ కేసులో స్టార్మీ డేనియల్ కేవలం సాక్షిగా మాత్రమే వచ్చారు. మొత్తం 22 మంది సాక్షుల్లో హష్‌మనీ అందుకున్నట్లు చెప్పిన సాక్షి ఈ శృంగార తార. డొనాల్డ్ ట్రంప్ ఈ ఏడాది మొదట్లోనే రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా నామినేట్ అయ్యారు. ప్రస్తుత అధ్యక్షుడు



డొనాల్డ్‌ట్రంప్

జోబైడెన్‌కు ట్రంప్ గట్టిపోటీ ఇస్తారని కూడా ఆయనపై విశ్లేషణలు జోరుగా వచ్చాయి. కానీ ఈ కేసులో ట్రంప్ దోషిగా తేలిపోవడంతో పరిస్థితులు ఇప్పుడు తారుమారయ్యే ప్రమాదం ఉంది. ట్రంప్‌పై నేరం రుజువయితే ఆయనకు ఓటు వేసేదే లేదని ఎగ్జిట్‌పోల్ సర్వేలో పలువురు స్పష్టం చేసారు. ట్రంప్ మద్దతుదారుల్లో కనీసం 16 శాతం మంది ఇప్పుడు ఆయనకు వ్యతిరేకులుగా మారారు. అంతేకాకుండా ట్రంప్ అధ్యక్షుడుగా మళ్లీ ఎన్నికయ్యేందుకు యువ ఓటర్లు విముఖంగా ఉన్నారు. విస్కాన్సిన్, పెన్సిల్వేనియా వంటి ప్రధాన రాష్ట్రాల్లో ట్రంప్‌కు మద్దతిచ్చే వారిలో కొన్ని వేలమంది ఓటర్లు ఇళ్లకే పరిమితం అయ్యే ఛాన్స్‌కూడా ఎక్కువగా ఉంది. కాగా ట్రంప్ వ్యవహారశైలి, పాలనా విధానంపై యువ ఓటర్లు ఆయన అధ్యక్షుడుగా ఉన్న కాలం నుంచే గుర్రుగా ఉన్నారు. శివార్లలో నివసించే విద్యార్థుల్లో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. రిపబ్లికన్ పార్టీవైపు చూసేందుకే ఈ యువ ఓటర్లు ఆసక్తి చూపించడంలేదు. గడచిన ఎనిమిదేళ్లుగా ట్రంప్‌పై ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. 2016 ఆయన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కూడా ఆయనపై అనేక కుంభకోణాలకు సంబంధించి ఆరోపణలు వచ్చాయి.ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు జీవితాన్ని తారుమారు చేసే తీవ్రస్థాయి ఆరోపణలు వచ్చినా ట్రంప్ చెక్కు చెదరలేదనే చెప్పాలి. అధ్యక్షుడుగా రెండుసార్లు అభిశంసనలు ఎదుర్కొన్నారు. పదవి చివరి కాలంలో యుఎస్ క్యాపిటల్ భవనంపై గుంపు దాడిచేసినా కూడా రిపబ్లికన్ పార్టీ ఆయన వెన్నంటే నిలిచింది.ఈ కేసులేవీ కూడా ఆయన్ను మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించలేకపోయాయి. కేవలం హష్‌మనీ కేసులోనే దోషిగా తేలడం ఇప్పుడు ఆయన అధ్యక్ష ఎన్నికపై ప్రభావం చూపిస్తుందని చెపుతున్నారు. ఈ కేసులో ట్రంప్ అప్పీలులో విజయవంతం అయితే అధ్యక్షుడుగా ఎన్నికవడం ఖాయం. అలా కాకుండా దోషిగా తేలి జైలుకు వెళ్లాల్సివస్తే ఆయన రాజకీయ జీవితంలో ఒక ప్రధాన మచ్చగా మిగిలిపోతుంది. కానీ ఈ కేసు అమెరికా రాజకీయ చరిత్రలో ఒక అపూర్వసంఘటనగా నమోదవుతుంది. ట్రంప్ దోషిగా తేలడం అన్న అంశంపై నిజమైన తీర్పు నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఓటర్లు వెలువరిస్తారని, ఆయన ఓటమి పాలయితే హష్‌మనీ కేసులో దోషి అన్న అంశమే రిపబ్లికన్లు ప్రధానంగా తెరమీదికి తెస్తారు. పార్టీకి ఈ అప్రతిష్ట అంటకుండా జాగ్రత్తలు తీసుకుంటారని రిపబ్లికన్లు చెపుతున్నారు. అయితే ఒక్క 1.30 లక్షల డాలర్ల హష్‌మనీ చెల్లింపుతో ట్రంప్ రాజకీయ జీవితం హఠాత్తుగా మలుపులు తిరుగుతున్నదనే చెప్పాలి. ఈ కేసు నుంచి బయటపడి ట్రంప్ తన నిర్దోషిత్వం నిరూపించుకోలేకపోతే భవిష్యత్తులో ఇక ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేసే అవకాశామే కోల్పోతారని నిస్సందేహంగా చెప్పగలం. ●

---

# దేశాభివృద్ధిలో ప్రజారోగ్యం కీలకపాత్ర



డి.జె.మోహనరావు

ఆరోగ్యవంతులైన ప్రజలున్న దేశాలలో అభివృద్ధి ఎక్కువగా ఉంటుంది. దేశాభివృద్ధిలో ప్రజారోగ్యం కీలక పాత్ర పోషిస్తుంది. ఆదాయ అసమానతలు, పేదరికం, విద్య, సామాజిక చైతన్యం, వైద్యుల అందుబాటు, నివసించే ప్రదేశం, భౌతిక వాతావరణం, పర్యావరణం, కాలుష్యం, సామాజిక పరిస్థితులు, ప్రకృతి విపత్తులు మొదలగు అనేకఅంశాలు ప్రజలఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం ఆరోగ్యం అంటే ఏ వ్యాధులు లేకపోవడమే కాదు. ఆరోగ్యం అనేది పూర్తి శారీరక మానసిక సామాజిక శ్రేయస్సు స్థితిని కలిగి ఉండటం. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది ఆరోగ్య హక్కుకు ముప్పు పెరుగుతోంది.శిలాజఇంధనాల దహనం, వాతావరణ సంక్షోభానికి స్వచ్ఛమైన గాలిని పీల్చుకునే హక్కును దూరం చేస్తోంది. ఇండోర్, అవుట్‌డోర్ వాయు కాలుష్యం ప్రతి ఐదు సెకన్లకు ఒక ప్రాణాన్ని తీస్తోంది. ప్రపంచంలో 140 దేశాలు తమ రాజ్యాంగంలో ఆరోగ్యాన్ని మానవ హక్కుగా గుర్తించాయి. అయినా కూడా చాలా దేశాలు తమ ప్రజలు ఆరోగ్యసేవలను పొందేందుకు అర్హులని నిర్ధారించడానికి చట్టాలను ఆమోదించడం ఆచరణలో పెట్టడం లేదు. 2021లో కనీసం 4.5 బిలియన్ల మంది ప్రజలు ఆరోగ్య హక్కుకు నోచుకోవడం లేదు. నాణ్యమైన ఆరోగ్యసేవలు, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన నివాసం, మంచి పని పర్యావరణ పరిస్థితులు స్వేచ్ఛను పొందేహక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. మన దేశంలో రాజస్థాన్ ప్రభుత్వం ఆరోగ్యహక్కు బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఇది రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ అన్ని ప్రజారోగ్య సౌకర్యాలలో ఉచిత సేవలను పొందే హక్కును కల్పించింది. పశ్చిమబంగా ఖేత్ మజ్దూర్ సమితీ కేసులో సుప్రీంకోర్టు సంక్షేమ రాజ్యంలో ప్రజల సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని ప్రజలకు తగిన వైద్యసదుపాయాలను అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంది. పర్మానంద్ కటారా వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ప్రతీ వైద్యుడు ప్రభుత్వ ఆస్పత్రిలో లేదా మరేదైనా ఆస్పత్రిలోనైనా బాధితుడు అమాయకుడైనా లేదా నేరస్థుడైనా ప్రాణాలను రక్షించడానికి తగిన నైపుణ్యంతో తన సేవలను విస్తరించాల్సిన వృత్తిపరమైన బాధ్యతను కలిగి ఉంటాడని తెలిపింది. మెడికల్ ప్రాక్టీషనర్‌గా తమ విధిని నిర్వహించడం బాధ్యత గల వారి విధి అని తెలిపింది. మన రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కల్పించింది. అలాగే ఆర్టికల్స్ 38, 39, 42, 43, 47లలో రాష్ట్రాలుప్రజలకు కల్పించవలసిన ఆరోగ్యానికి సంబంధించిన బాధ్యతలను తెలుపుతున్నాయి. భారత్‌లో దాదాపుగా 10కోట్ల మంది అంటే దేశ జనాభాలో 11.4శాతంమంది మధుమేహంతో జీవిస్తున్నారని ‘లాన్సెట్’లో పబ్లిష్ చేసిన ఒక అధ్యయనం తెలిపింది. కేంద్రఆరోగ్య శాఖ నిర్వహించిన అధ్యయనం ప్రకారం దాదాపు 13.6 (15.3శాతం)కోట్ల మందికి ప్రీడయాబెటిస్ ఉంది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో మధుమేహం ఎక్కువగా ఉంది. మారుతున్న జీవనశైలి, మెరుగైన జీవన ప్రమాణాలు, నగరాలకు వలసలు, అస్తవ్యస్తమైన పనిగంటలు, కూర్చునే అలవాట్లు, ఒత్తిడి, కాలుష్యం, ఆహారపు అలవాట్లలో మార్పు, ఫాస్ట్‌ఫుడ్ సులభంగా అందుబాటులో ఉండటం వంటివి భారతదేశంలో మధుమేహం పెరగడానికి కొన్ని కారణాలు. క్షయవ్యాధి రోగుల సంఖ్య 2022లో 2.42 మిలియన్ల నుండి 2023లో 2.23 మిలియన్లకు స్వల్పంగా తగ్గింది. దేశంలో కేన్సర్ కేసులు 2023లో 1,496,972గా అంచనా వేయగా,2022లో 1,461,427 కేసులు నమోదయ్యాయి. అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం పొగాకు, మద్యం వినియోగం భారతదేశంలో కేన్సర్ రోగులు పెరగడానికి కారణం. పౌష్టికాహార లోపం మరో సవాలు. ఈ సమస్య దేశంలోని సామాజిక, ఆర్థిక సాంస్కృతిక వ్యత్యాసాలను కలిగిస్తుంది. జాతీయ



కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఐదు సంవత్సరాల లోపు వయస్సుఉన్న పిల్లల్లో 35.5 శాతం మంది వయసుకు తగ్గ ఎత్తులేరు. 19.3 శాతం మంది ఎత్తుకు తగిన బరువు లేరు.32.1 శాతంమంది వారి వయసుకు తగ్గ బరువులేరు. మూడు శాతం మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 15 నుండి 49 మధ్య వయస్సుగల వారిలో 18.7 శాతం మందిలో పోషకాహారలోపం ఉంది.రక్తహీనత కూడా ఎక్కువ మందిలో ఉంది. ప్రపంచంలో తలసరి పడకల సంఖ్య తక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశం ఒకటి. ప్రతీ పదివేల జనాభాకు 15 పడకలు అందుబాటులో ఉన్నాయి. జాతీయ ఆరోగ్య విధానం 2017అనేది అన్ని రంగాల్లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వానికి మార్గదర్శకత్వం, మద్దతునిచ్చే ప్రణాళిక. ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టడం, వ్యాధులను నివారించడం, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, సాంకేతికతను మరింత అందుబాటులోకి తీసుకురావడం, ప్రజల నైపుణ్యాలను మెరుగుపరచడం వంటి అనేక పనులను చేయడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచాలని పాలసీతెలిపింది. ఇది నాణ్యతతో పాటు సరసమైన ఆరోగ్య సంరక్షణను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది 2025 నాటికి కేన్సర్, హృదయ సంబంధ వ్యాధులు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహం, అకాల మరణాలను 25శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023 ప్రకారం భారతదేశం వృద్ధాప్యజనాభా 2050నాటికి మొత్తంజనాభాలో 20.8 శాతానికి రెట్టింపు అవుతుందని అంచనా. ఈ పెరుగుతున్న వృద్ధాప్య జనాభా వయస్సు సంబంధిత ఆరోగ్య సవాళ్లలో పెరుగుదలతో కూడి ఉంటుంది. 2022 ఆర్థిక సర్వేలో ఆరోగ్య సంరక్షణపై భారతదేశం ప్రభుత్వ వ్యయం2021-22లో జిడిపిలో 2.1శాతంగా ఉంది. ఇంతకుముందు 2019-20లో 1.3శాతంగా, 2020-21లో 1.8శాతంగా ఉన్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రకారం ప్రతి వెయ్యిమంది జనాభాకు ఒక డాక్టర్ అవసరమని తెలుపగా మనదేశంలో 834 మంది జనాభాకు ఒక డాక్టర్ ఉన్నారు. జాతీయ వైద్య కమిషన్ ప్రకారం 5.65 లక్షల ఆయూష్ వైద్యులు 13.809 లక్షల అల్లోపతి వైద్యులు ఉన్నారు. అంతేకాక 34 లక్షల నర్సింగ్ సిబ్బంది, 13 లక్షల అనుబంధ ఆరోగ్యసంరక్షణ నిపుణులు ఉన్నారని తెలిపింది.ప్రపంచంలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అత్యధిక సంఖ్యలో మనదేశంలోనే ఉన్నారు. ఇందులో 2019, 2021 మధ్య నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఐదవ రౌండ్ ప్రకారం 15-49 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో 6.4 శాతం, పురుషులు 4.0శాతం ఊబకాయంతో ఉన్నారు. దేశంలో కేన్సర్ కేసుల సంఖ్య 2022లో 14.6లక్షల నుంచి 2025 నాటికి 15.7లక్షలకు పెరుగుతుందని అంచనా. భారతదేశంలో ప్రస్తుతం దాదాపు 80 మిలియన్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. 2045నాటికి ఈ సంఖ్య 135 మిలియన్లకు పెరుగుతుందని అంచనా. హృదయ సంబంధ వ్యాధులు మనదేశంలో ప్రధాన ఆరోగ్య సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు కారణంగా సంభవించే 17.9మిలియన్ల మరణాలలో ఐదవ వంతు భారతదేశంలోనే సంభవిస్తున్నాయి. అదనంగా రక్తపోటు, అవయవాల జబ్బులు మొదలైనవి అదనం. ఒత్తిడితో కూడిన జీవనశైలి పెద్ద కారణం. క్రమరహిత ఆహారపు అలవాట్లతో మాంసాహారం, జంక్‌ఫుడ్ ఎక్కువగా తీసుకుంటున్నారు. రాత్రులు ఆలస్యంగా నిద్రపోతున్నారు.కనీసం వ్యాయామం చేయడం లేదు. ఒకే దగ్గర కూర్చొని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. యువతలో నిత్యం పొగాకు, మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతూ ఉంది. వీటి వినియోగం వలన ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు పాడైపోతున్నాయి.వివిధ కేన్సర్లు రావడానికి ఎక్కువ అవకాశంఉంది. నిర్మాణ కార్యకలాపాలు పెరుగుదల, ఎక్కువవుతున్న కర్మాగారాలు, వాహనాల సంఖ్య పెరగడం వలన గాలి కాలుష్యం అవుతుంది. దీనివలన ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు పెరుగుతన్నాయి. నీటి కాలుష్యం వలన పొట్టకు సంబంధించిన వ్యాధులు పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి.మారుమూల ప్రాంతాలకు ప్రత్యేక సేవలను అందించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధాన సంస్థ (ఇస్రో) టెలిమెడిసిన్ ప్రాజెక్టును ప్రారంభించింది. ●

# ఎగ్జిట్ పోల్స్ చర్చల్లో పాల్గొంటాం

## భేటీ అనంతరం ఇండియా కూటమి నేతల నిర్ణయం, కౌంటింగ్ కేంద్రాల్లో జాగ్రత్తలపై చర్చలు

**న్యూఢిల్లీ, జూన్ 1:** ఎన్నికలనంతరం పోలింగ్ సరళిని సమీక్షించుకునేందుకు ఇండియా కూటమి నేతలందరూ సమావేశం అయ్యారు. ఇద్దరు ముగ్గురుమినహా కూటమి నేతలందరూ ఈ సమావేశంలో పాల్గొని కౌంటింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎక్కువ చర్చించారు. ఓట్లలెక్కింపులో పార్టీపరంగా ఏర్పాట్లు ఫారమ్ 17సి, ఈవిఎంల పరంగా కూటమి పార్టీలనాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, శక్తివంచలేకుండా మనం పోరాడామనిప్రజలు మద్దతిచ్చారనే ధీమాతో ఉన్నట్లు నేతలు పలువురు పేర్కొన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే నివాసంలోజ రిగిన ఈ భేటీలో అస్వస్థతకు గురయినప్పటికీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ హాజరయ్యారు. రాహుల్, ప్రియాంకలు కూడా పాల్గొన్న ఈ సమావేశంలో కూటమి నేతలు ఒకరిద్దరుమినహా అందరూ హాజరయ్యారు. శక్తివంచనలేకుండా పోరాటం



చేసామని, ప్రజలు మాకు మద్దతిచ్చారనే భావిస్తున్నట్లుఖర్గే పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో తమ కూటమికి 295కిపైగా సీట్లు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తచేస్తూ సమావేశం తర్వాత సోషల్‌మీడియాలో ట్వీట్‌చేసారు. అలాగే కూటమిపై అనవసర ఊహాగానాలకు తావు లేకుండా ఎగ్జిట్‌పోల్స్‌పై జరిగే చర్చల్లోకూడా పాల్గొనాలని కూటమి భేటీలో నిర్ణయించారు. తమ ప్రత్యర్థులు అనవసరంగా కించపరిచే వ్యాఖ్యలకు తావీయకూడదన్న లక్ష్యంతోనే కూటమి నేతలు భాగస్వామ్య పార్టీలు కూడి ఎగ్జిట్‌పోల్ చర్చల్లో పాల్గొనాలని నిర్ణయించారు.

సమావేశానికి కాంగ్రెస్ కార్యదర్శి కెసివేణు గోపాల్, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్; ఎస్పీ అధినేత అఖిలేష్‌యాదవ్, ఆర్జేడి అధినేత తేజస్వియాదవ్, అనిల్‌దేశాయ్, సిపిఎంనుంచి సీతారామ్ ఏచూరి, ఆప్ ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్,పంజాబ్‌సీఎం భగవంత్‌మాన్, సంజయ్‌సింగ్; రాఘవ్‌చడ్డా, కల్పానాసోరెన్; చంపై సోరెన్, టిఆర్‌బాలు, ఫరూక్ అబ్దుల్లా, డి.రాజా, ముకేష్ సహాని తదితరులు పాల్గొన్నారు. చివరిదశ ఎన్నికలు ఉన్నందున తాను హాజరుకావడంలేదని పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సమాచారం ఇచ్చారు. అలాగే తమిళనాడు సీఎం డిఎంకె అధినేత ఎంకె స్టాలిన్‌కూడా ముందుగా ఏర్పాటయిన కార్యక్రమాల కారణంగా రాలేకపోతున్నట్లు తెలిపారు. పార్టీనాయకులు టిఆర్‌బాలు వచ్చారు. వ్యక్తిగత కారణాలపై పిడిపి చీఫ్ మెహబూబా ముఫ్తీకూడా ఈ భేటీలో పాల్గొనలేదు.



## భారీగా డ్రగ్స్ పట్టివేత

**గాంధీనగర్, జూన్ 1:**గుజరాత్ రాష్ట్రంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. అహ్మదాబాద్‌లో విదేశాల నుంచి వచ్చిన వారి నుంచి సుమారు రూ.కోటికి పైగా విలువైన డ్రగ్స్ కస్టమ్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ తోపాటు కస్టమ్స్,ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో అమెరికా, కెనడా, థాయ్‌లాండ్ నుంచి వచ్చిన వారివద్ద నుంచి 1.15కోట్ల విలువైన హైబ్రిడ్, సింథటిక్ గంజాయి పొట్లాలను అధికారులను స్వాధీనం చేసుకున్నారు. వీటిని చిన్నారుల ఆట బొమ్మలు, చాక్లెట్లు, లంచ్‌బాక్స్‌లు, క్యాండీ విటమిన్‌లలో దాచి అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన ఓ విదేశీయుడిని అదుపులోకి తీసున్నట్లు అధికారులు వెల్లడించారు.

## రెండు బస్సులు ఢీ: ముగ్గురు మృతి, 40 మందికి గాయాలు

**మోదాసా(గుజరాత్), జూన్ 1:** ప్రభుత్వ రవాణా సర్వీసుల్లోని బస్సు ఒకటి మోటారుబైక్‌ను ఢీకొని తర్వాత వెంటనే మరో ప్రైవేటు బస్సుకు ఢీకొనడంతో కనీసంముగ్గురుచనిపోగా మరో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గుజరాత్‌లోని ఆర్వాల్లి జిల్లాలో శనివారం ఈప్రమాదం జరిగింది. శనివారం ఉదయం 11 గంటలకు సకారియా గ్రామం వద్ద రాష్ట్ర హైవేపై ఈప్రమాదం జరిగింది. ట్రాన్స్‌పోర్టుబస్సు ముందుగా ఒక మోటార్ బైక్‌ను ఢీకొట్టింది. బస్సు డ్రైవర్‌కు స్టీరింగ్ కంట్రోలు తప్పిందని అందుకే ఈప్రమాదం జరిగిందని చెపుతున్నారు. దీనితో బస్సు రోడ్డుమీద ఉన్న డివైడర్‌ను ఢీకొని అటుగా వస్తున్న లగ్జరీ బస్సును ఢీకొట్టింది. వదోదర



నుంచి సాప్లీకి ప్రయాణీకులతో వెళుతున్న బస్సు ఒడిశాలోని పూరి జగన్నాథుని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో శాప్లీకి వెళుతోంది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులుచనిపోగా 40 మందికిపైగాప్రయాణీకులు గాయాలపాలయ్యారని ఎస్‌ఐ అజయ్‌సింగ్ రాథోడ్ చెప్పారు. మోటారు బైక్‌పైవస్తున్న ఇద్దరు బస్సులో ఒక ప్రయాణీకుడు చనిపోయారు. రెండు బస్సులనుంచి గాయాలపాలయిన వారిని సమీపంలో ఉన్న హిమత్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. సబర్‌కాంతజిల్లాలోని ఇతర ఆసుపత్రులకు కూడా క్షతగాత్రులను తరలించారు. ప్రస్తుతం మోదాసాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరికొంత మందికి చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రాథోడ్ తెలిపారు.

## నేడు మళ్లీ జైలుకు కేజ్రీవాల్, బెయిల్‌పై 5న కోర్టు నిర్ణయం

**న్యూఢిల్లీ, జూన్1:** మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో బెయిల్ విషయంలో ఆప్ అధినేత, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట దక్కలేదు. ఆయన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు జూన్ 5న నిర్ణయం తీసుకోనుంది. ఆ రోజు తీర్పు వెలువరించనుంది. దీంతో కేజ్రీవాల్ రేపు జైలు అధికారుల ముందు లొంగిపోవాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇడి అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. నేటితో ఆ బెయిల్ గడువు ముగిసింది. ఈ నేపథ్యంలోనే బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజులపాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. దానిపై ఈ రోజు విచారణ జరిగింది. విచారణ సమయంలో కేజ్రీవాల్‌కు ఇడి బెయిల్ వ్యతిరేకించింది. ఆయన వాస్తవాలను తొక్కిపెట్టి, తన ఆరోగ్యంతో సహా పలు విషయాల్లో తప్పుడు



ప్రకటనలు చేశారని దర్యాప్తు సంస్థలు తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ఆరోగ్య కారణాలతో బెయిల్ ఇవ్వాలని సిఎం తరఫు న్యాయవాది కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును జూన్ 5కు వాయిదా వేసింది.

## సల్మాన్‌పై లారెన్స్ బిష్ణోయ్ ట్రిగ్గర్.. పాక్ నుంచి ఎకె 47 తుపాకులు!

**ముంబయి, జూన్1:**ఈ యేడాది ఏప్రిల్‌లో బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్‌ఖాన్ ఇంటి వద్ద కాల్పుల ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఇది ట్రైలర్ మాత్రమే. ముందుంది అసలు సినిమా అంటూ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌సోదరుడు అన్మోల్ పోస్టు పెట్టాడు. తాజా పరిణామాలు చూస్తుంటే ఆ వార్నింగ్ నిజమేననిపిస్తోంది. గత కొంతకాలంగా సల్మాన్‌ను టార్గెట్ చేసిన బిష్ణోయ్ గ్యాంగ్ పక్కా ప్లాన్‌తో నటుడి హత్యకు కుట్రలు పన్నుతున్నట్లు తెలిసింది. ఇందుకోసం పాక్ నుంచి ఆయుధాలను తెప్పించిందింది కూడా. మరోవైపు అతడి కదలికలను ఎప్పటికప్పుడు చేరవేసేందుకు 15, 20 మంది నిత్యం రెక్కీ నిర్వహిస్తున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. బాంద్రాలో నటుడి ఇంటి వద్ద కాల్పుల కేసులో దర్యాప్తు చేపట్టిన ముంబయి పోలీసులకు మరో హత్య కుట్ర గురించి తెలిసింది. సల్మాన్ కారుపై ఎకె47



తుపాకులతో దాడి చేసేందుకు బిష్ణోయ్‌గ్యాంగ్ ప్లాన్ చేసినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఇందుకోసం ఈ గ్యాంగ్ పాకిస్తాన్‌కు చెందిన ఓ ఆయుధాల సప్లయిర్ నుంచి తుపాకులు కొనుగోలు చేసినట్లు పోలీస్ వర్గాల సమాచారం. ఎకె 47, ఎం16,ఎకె 92 తుపాకులు, హై కాలిబర్ ఆయుధాలను తెప్పించినట్లు తెలుస్తోంది. వీటితో సల్మాన్‌ఖాన్ కారును చుట్టుముట్టి కాల్పులు జరపడం లేదా పన్వేల్‌లోని ఆయన ఫామ్‌హౌస్‌లోకి దూసుకెళ్లి భీభత్సం సృష్టించాలని నిందితులు పథకం రచించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నారు. ఈ కుట్రకు సంబంధించి తాజాగా బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన నలుగురు వ్యక్తులను నవీ ముంబయి పోలీసులు అరెస్టు చేశారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్, అతడి సోదరుడు అన్మోల్, మరో గ్యాంగ్‌స్టర్ గోల్డీబ్రార్ సహా 17 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి పన్వేల్‌లోని నటుడి ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన 15,20 మంది రెక్కీ నిర్వహిస్తున్నట్లు సమాచారం. రాజస్థాన్‌లో కృష్ణజింకలను వేటాడి చంపిన కేసులో సల్మాన్‌ఖాన్ పేరు బయటకు వచ్చిన నాటి నుంచి బిష్ణోయ్ గ్యాంగ్ నటుడిని టార్గెట్ చేసింది. ఇటీవలి కాలంలో తమ ప్రణాళికలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. కెనడా కేంద్రంగా ఈ కుట్రలు జరుగుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

## పరువునష్టం కేసులో కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లకు బెయిల్



**బెంగళూరు, జూన్1:** ప్రజాప్రతినిధుల కోర్టులో కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం శివకుమార్‌లకు ఊరట లభించింది. బిజెపి ప్రధాన కార్యదర్శి కేశవప్రసాద్ దాఖలు చేసిన పరువు నష్టం కేసుకు సంబంధించి వీళ్లిద్దరికి ప్రత్యేక ఎంపి, ఎమ్మెల్యే కోర్టు శనివారం బెయిల్ మంజూరు చేసింది. కాగా గత బిజెపి ప్రభుత్వం అన్ని పనుల్లో 40 శాతం కమిషన్ వసూలు చేసిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేపర్లలో ప్రకటనలు ఇచ్చింది. 40 శాతం కమిషన్ ప్రభుత్వం పేర్కొంటూ పూర్తి పేజీ ప్రకటన ప్రచురించింది. వివిధపనుల కోసం గత సర్కార్ అవినీతిరేటు కార్డులు నిర్ణయించిందంటూ ఆరోపిస్తూ పోస్టర్లను కూడా ముద్రించింది. అయితే అప్పటి ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై సహా తమ పార్టీ నేతలపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రకటనలు ఇస్తున్నారని బిజెపి ఆరోపించింది. ఈ మేరకు సిద్ధరామయ్య, శివకుమార్‌తోపాటు రాహుల్‌గాంధీలపై బిజెపి ఎమ్మెల్సీ, ప్రధాన కార్యదర్శి కేశవ్‌ప్రసాద్ కోర్టులో పరువునష్టం దావా వేశారు. ఈ కేసుపై నేడు విచారణ సందర్భంగా సిద్ధరామయ్య, శివకుమార్ 42వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎదుట వ్యక్తిగతంగా హాజరయ్యారు. అనంతరం సిద్ధరామయ్య, శివకుమార్‌లకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది.

## లైంగిక దౌర్జన్యం కేసు.. పరారీలో ప్రజ్వల్ రేవణ్ణ తల్లి!

**బెంగళూరు, జూన్1:** దేశవ్యాప్తంగా కలకలం రేపిన హాసన అశ్లీల వీడియో, కిడ్నాప్ కేసుల్లో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మహిళలపై లైంగిక దౌర్జన్యం, బ్లాక్‌మెయిల్ ఆరోపణలతో హాసన ఎంపి ప్రజ్వల్ రేవన్నను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో ప్రజ్వల్ తల్లి భవానీ రేవన్న పైనా ఆరోపణలు వచ్చాయి. దీంతో విచారించేందుకు పోలీసులు ఇంటికి వెళ్లగా ఆమె అందుబాటులో లేరు. ప్రస్తుతం ఆమె పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. రేవన్న ఇంటి పనిమనిషి కిడ్నాప్ ఘటనలో భర్త రేవన్నతో పాటు భవానీకి కూడా సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో విచారించేందుకు సిట్ అధికారులు ఆమెకు నోటీసులు పంపారు. శనివారం ఇంటికి వచ్చి



ప్రశ్నిస్తామని అందులో పేర్కొన్నారు. నేడు ఆమెను అరెస్టు చేసే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపించాయి. ఈ క్రమంలోనే నేటి ఉదయం సిట్ అధికారులు హొళెనరసి పురలోని ఆమె నివాసానికి వెళ్లగా భవానీ అక్కడ కనిపించలేదు. ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో ఆమె ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా న్యాయస్థానం తిరస్కరించింది. కర్ణాటక హాసనలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన మరుసటి రోజే ఈ అశ్లీల వీడియోల వ్యవహారం బయటికొచ్చింది. అప్పటికే ప్రజ్వల్ రేవన్న విదేశాలకు వెళ్లిపోయారు. ఆయన తండ్రి రేవన్నపైనా ఆరోపణలు రావడంతో పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ వివాదం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపడంతో ప్రజ్వల్ లొంగిపోవాలని ఆయన తాత, మాజీ ప్రధాని దేవెగౌడ సహా కుటుంబసభ్యులు హెచ్చరించారు. ఈ క్రమంలోనే బెంగుళూరు చేరిన హాసన ఎంపిని అధికారులు ఎయిర్‌పోర్టులోనే అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా ఈ నెల 6 వరకు సిట్ కస్టడీకి అప్పగించారు.

## పిఒకె విదేశీ భూభాగం.. హైకోర్టులో అంగీకరించిన పాకిస్థాన్ ప్రభుత్వం




**న్యూఢిల్లీ /ఇస్లామాబాద్, జూన్ 1:** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పిఒకె) విదేశీ భూభాగమని పాకిస్థాన్ అంగీకరించింది. ఆ దేశంలోని హైకోర్టుకు ఈ విషయాన్ని స్పష్టం చేసింది. పిఒకెకు చెందిన కవి, జర్నలిస్ట్ అహ్మద్ ఫర్హాద్ షా కిడ్నాప్ కేసులో కోర్టుకు ఈ మేరకు తెలిపింది. అహ్మద్ ఫర్హాద్ షా పలు నిరసనల్లో పాల్గొన్నారు. పిఒకెపై పాకిస్థాన్ ప్రభుత్వం పెత్తనం, ఆ దేశ ఆర్మీ మోహరింపునకు వ్యతిరేకంగా పలు ఉద్యమాల్లో ఆయన గళమెత్తారు. ఈ నేపథ్యంలో ఆయనపై కేసులు కావడంతో మే 15న ఇంటి ధీర్కోట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ తన భర్తను కిడ్నాప్ చేసిందని అహ్మద్ హర్వాద్ షా భార్య ఆరోపించారు. ఇస్లామాబాద్ హైకోర్టును ఆమె ఆశ్రయించారు. దీంతో ఫర్వాద్‌షాను కోర్టులో ప్రవేశపెట్టాలని న్యాయమూర్తి మోహ్సిన్ అక్తర్ కయానీ ఆదేశించారు. మరోవైపు పాకిస్థాన్ అదనపు అటార్నీ జనరల్ శుక్రవారం ప్రభుత్వం తరఫున కోర్టులో వాదించారు. పిఒకెలోని పోలీసు కస్టడీలో ఫర్వాద్ ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. సొంత రాజ్యాంగం, సొంత కోర్టులున్న పిఒకె విదేశీ భూభాగమని చెప్పారు. దీనిపై పాకిస్థాన్‌కు ఎలాంటి అధికార పరిధి లేదని ఆయన అన్నారు. పిఒకెలో పాకిస్థాన్ కోర్టుల తీర్పులను విదేశీ కోర్టుల తీర్పులుగా పరిగణిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో అహ్మద్ ఫర్వాద్ షాను ఇస్లామాబాద్ హైకోర్టు ముందు హాజరుపరచలేమని కోర్టుకు వెల్లడించారు. కాగా, పాకిస్థాన్ అదనపు అటార్నీ జనరల్ వాదనలపై ఇస్లామాబాద్ హైకోర్టు న్యాయమూర్తి మోహ్సిన్ అక్తర్ కయానీ మండిపడ్డారు. పిఒకె విదేశీ భూభాగమైతే పాకిస్థాన్ సైన్యం, పాకిస్థానీ రేంజర్లు ఆ భూమిలోకి ఎలా ప్రవేశించారని ఆయన ప్రశ్నించారు. పాకిస్థాన్ గూఢచార సంస్థలు పిఒకె ప్రజలను బలవంతంగా అపహరించే పద్ధతిని కొనసాగిస్తున్నాయని న్యాయమూర్తి కయానీ విమర్శించినట్లు పాక్ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. అయితే పిఒకె తమ అంతర్భాగమని ఎప్పటి నుంచో భారత్ చెబుతోంది.

# 'పోల్' పదనిసలు



పశ్చిమబెంగాల్‌లోని చివరి విడత పోలింగ్ సందర్భంగా సందేశ్‌ఖాళీ నార్త్ 24పరగణాస్ జిల్లాలో జరిగిన ఘర్షణలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం, సౌత్ 24 పరగణాస్‌జిల్లాలోని కుల్‌తాళి వద్ద పోలింగ్ సామాగ్రిని చెరువులో వేసిన దృశ్యం

## ఓటేసిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ!

**కొల్‌కత్తా,జూన్1:**పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ లోక్‌సభ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కోల్‌కత్తాలోని ఓపోలింగ్ బూత్‌లో ఆమె ఓటు వేశారు. ఓటు వేయడానికి ముందు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఉన్న జవానుతో మమత ముచ్చటించారు. అనంతరం పోలింగ్ బూత్‌కు వెళ్లి ఆమె ఓటువేశారు. ఆ తర్వాత బయటికి వచ్చి ప్రజలకు విక్టరీ సింబల్ చూపించారు. లోక్‌సభ ఏడవ, చివరి విడత పోలింగ్‌లో భాగంగా ఇవాళ పశ్చిమ బెంగాల్‌లోని 9లోక్‌సభ నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల పలితాలు వెల్లడి కానున్నాయి.



## బిజెపికి 200 సీట్లు కూడా రావు!



**కొల్‌కతా, జూన్ 1:** ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 150 -200 సీట్లు కూడా రావని అలనాటి బాలీవుడ్ నటుడు, అసన్‌సోల్ నియోజకవర్గం తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి శత్రుఘ్నసిన్హా జోష్యం చెప్పారు. ఈసారి గెలుపు ఇండియా కూటమిదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈలోక్‌సభ ఎన్నికల్లో మోడీకి న్యాయానికి మధ్యపోరు జరుగుతోందన్నారు. ప్రధాని మోడీ గడిచిన రెండు లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారని, కానీ వాటిలో ఏ ఒక్క హామీని కూడా నేరవేర్చలేదని శతృఘ్నసిన్హా విమర్శించారు. దాంతో మోడీ క్రెడిబిలిటీని కోల్పోయారని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 200 కంటే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశమే లేదని వ్యాఖ్యానించారు.

## ఝార్ఖండ్‌లో 92 ఏళ్లలో తొలిసారి ఓటు వేసిన వృద్ధుడు!

**రాంచీ, జూన్1:** ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైంది. కానీ తనకు 92 ఏళ్లు వచ్చే వరకు అసలు పోలింగ్ కేంద్రం వైపు చూడని ఓ వ్యక్తి ఎట్టకేలకు జీవితంలో తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయనే ఝార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్‌కు చెందిన ఖలీల్ అన్సారీ. దృష్టిలోపంతో బాధపడుతున్న ఆయన రాజ్‌మహల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి మండ్రోలోని పదో నెంబరు పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఈ యేడాది ఏప్రిల్‌లో మండ్రో పోలింగ్ కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఖలీల్ అన్సారీ తనకు ఓటు లేదని, ఇప్పటివరకు అసలు ఓటే వేయలేదని తెలిపారు. దీంతో వెంటనే ఆయన పేరును ఓటరు జాబితాలో చేర్చాలని జార్ఖండ్ ఎన్నికల ముఖ్య అధికారి రవికుమార్ ఆదేశించారు. ఈ క్రమంలోనే జిల్లా అధికా



రులు అన్సారీ వివరాలు నమోదు చేసుకున్నారు. మొట్టమొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని ఓటేసిన అనంతరం అన్సారీ తెలిపారు. ఇదిలా ఉండగా జార్ఖండ్‌లో మొత్తం 14 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. చివరిదశలో భాగంగా శనివారం మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోలింగ్ కొసాగుతోంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు మూడుచోట్ల కలిపి 46.80 శాతం ఓటింగ్ నమోదైంది.

## ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పోలింగ్ స్టేషన్‌లో ఓటింగ్




**సిమ్లా, జూన్1:** ప్రజాస్వామ్య పండుగగా అభివర్ణించే సార్వత్రిక ఎన్నికలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరును భాగస్వామిని చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కృషి చేస్తోంది. అందుకోసం మారుమూల గ్రామాల నుంచి అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో కూడా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచుతోంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పోలింగ్ స్టేషన్ లోనూ నేడు ఓటింగ్ జరుగుతోంది. ఈ పోలింగ్ బూత్ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉంది. హిమాలయ కొండల్లో సుమారు 15,256 అడుగుల ఎత్తులో ఉన్న చిన్న గ్రామం తాషిగంగ్. ఇది భారత్, చైనా వాస్తవాధీనరేఖ సమీపంలో ఉంది. ఇక్కడి పోలింగ్ స్టేషన్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైనదిగా గుర్తింపు పొందింది. మండి నియోజకవర్గం, స్పితి లోయ ప్రాంతం ప్రజలు ఇక్కడ ఓటు వేస్తున్నారు. నేటి ఉదయం హిమాలయాల్లోని ఒడిదొడుకులను దాటుకుని పోలింగ్ సిబ్బంది ఈ ప్రాంతానికి చేరుకున్నారు. పోలింగ్ బూత్‌ను అందంగా ముస్తాబుచేసి ఓటర్లకు స్వాగతం అని రాసి ఉన్న ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. 2019లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదైంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో నాలుగోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. మండి నియోజకవర్గం నుంచి బిజెపి తరఫున బాలీవుడ్ నటి కంగనా రనౌత్, కాంగ్రెస్ నుంచి విక్రమాదిత్య సింగ్ బరిలోకి దిగిన విషయం తెలిసిందే.

## పుట్టెడు దుఃఖంలోనూ.. 'ఓటు' బాధ్యత మరవలేదు!



**పాట్నా, జూన్ 1:** ఇంటికి పెద్దదిక్కు కన్ను మూసినా.. ఓటు హక్కును మరువలేదు. బీహార్‌లోని ఓ కుటుంబం ఓటు బాధ్యతను నిర్వర్తించాకే అంత్యక్రియలు నిర్వహించింది. ఓటు అంటే బాధ్యత. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వర్తించాలని పుట్టేడు దుఃఖంలో ఉన్న ఓ కుటుంబం నిరూపించింది. ఇంటి పెద్ద కన్ను మూసినా.. ఓటు వేశాకే అంత్యక్రియలకు సిద్ధమైంది. బాధ్యతను మరవని ఆ కుటుంబం ఎంతోమంది ఆదర్శంగా నిలిచింది. అసలేం జరిగిందంటే. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బీహార్‌లో నేడు పోలింగ్ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే జెహనాబాద్ నియోజకవర్గంలోని దేవ్‌కురి గ్రామంలో ఓ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. ఒకవైపు ఎన్నికల పండగ జరుగుతుండగా మరోవైపు మిథిలేశ్ యాదవ్ తల్లి (80ఏళ్లు) ప్రాణాలు కోల్పోయింది. ఇంటి పెద్దను కోల్పోయి దుఃఖంలోఉన్న ఆ కుటుంబ తమ బాధ్యతను మరవలేదు. దీంతో కుటుంబసభ్యులంతా ఒక నిర్ణయానికి వచ్చారు. ఓటు హక్కును వినియోగించు కున్నాకే ఆమె అంత్యక్రియుల నిర్వహించా లనుకున్నారు. వారు తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో మందికి ప్రజాస్వామ్య ప్రాధాన్యాన్ని తెలియజేసిందనటంలో అతిశయోక్తి లేదు. కాగా..చివరి విడతలో భాగంగా 57లోక్‌సభ స్థానాలకు పోలింగ్ కొనసాగింది. బీహార్‌లోని ఎనిమిది స్థానాలకు శనివారం ఓటింగ్ పూర్తయింది.

# ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణానికి కాంగ్రెస్ కట్టుబాటు

## పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ




**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని గత పదేళ్లుగా కొనసాగిన గడీల పాలనను బద్దలు కొట్టి ప్రజలు స్వేచ్ఛను, స్వాతంత్రాలను పొందారని తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఏఐసిసి కార్యదర్శి దీపాదాస్ మున్షీ అన్నారు. శనివారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవ శకటాన్ని లాంఛనంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్‌గౌడ్‌లో కలిసి దీపాదాస్ మున్షీ ప్రారంభించారు. తెలంగాణలో గత పదేళ్లు అభివృద్ధి లేకుండా కుంటుపడిందని ఆవేదన చెందారు. తెలంగాణలో ప్రజాపాలనతో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో ప్రజల వద్దకు తీసుకొస్తామని తెలిపారు. గత పదేళ్లుగా రాష్ట్ర వనరులు కొంతమందికి మాత్రమే దక్కాయని ఇక ప్రజలందరికి సమన్యాయం చేయడానికి సమగ్ర కులగణన చేసి వారి ఆర్థిక సామాజిక అభివృద్ధికి బాటలు వేయాలని సోనియాగంధీ, రాహుల్‌గాంధీ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ప్రజల పట్ల సోనియాగాంధీకి ఉన్న మమకారం వల్లే తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పాటైందని తెలిపారు. తెలం గాణ ప్రజల స్వప్నం సాకారమైంది ఆమె సంకల్పం వల్లే అని అన్నారు.

**గాంధీభవన్‌లో ఉదయం జాతీయజెండా ఆవిష్కరణ**

గాంధీభవన్‌లో ఉదయం 8:30 జాతీయజెండాను ఆదివారం ఎగురవేస్తామని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. సీనియర్ నాయకులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, పెద్దఎత్తున హాజరుకావాలని అన్నారు. గాంధీభవన్‌లో తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తారు.

# ఫోన్ ట్యాపింగ్ రాష్ట్రానికే మచ్చ

## అవినీతికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్లెం వేయాలి

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ తెలంగాణ రాష్ట్రానికి మచ్చ లాంటిదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చాడ మాట్లా డుతూ రాష్ట్రంలో గత పదేళ్ళ పాలనలో ఎన్నో అక్రమాలు జరిగాయని జరిగిన అన్యా యాలకు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్లెం వేయడంతోపాటు రాష్ట్ర ప్రజల ఉద్యమ ఆకాంక్ష లను నెరవేర్చాలన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు సంపాదించిందని ఆరోపించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తరహాలో ప్రజా దర్బార్ నిర్వహించి, ఉద్యమ నినాదాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న టెట్-2024 పరీక్షలు

## మొదటిసారి ఆన్‌లైన్‌లో నిర్వహించిన విద్యాశాఖ

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)- 2024 పరీక్షలు నేటి(ఆదివారం)తో ముగియనున్నారు. ఈ నెల 20 నుంచి టెట్- 2024 పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. 20 నుంచి 24 వరకు పేపర్-2 పరీక్షలు జరగగా.. రాష్ట్రంలో మే 27న నల్గొండ- వరంగల్- ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో 25, 26, 27 తేదిల్లో టెట్ పరీక్షలకు విశ్రాంతినిచ్చారు. 28 నుంచి తిరిగి టెట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.. మే 29తో పేపర్-2 పరీక్షలు ముగిశాయి. మే 30 (గురువారం) నుంచి పేపర్-1 పరీక్షలు ప్రారంభమయ్యాయి. నేటి(ఆదివారం)తో పేపర్-1 పరీక్షలు ముగియనున్నాయి. రాష్ట్రంలో 10 రోజులపాటు టెట్-2024 పరీక్ష లను నిర్వహించారు. మొదటిసారి టెట్ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో టెట్‌పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిం చారు. టెట్-2024కి 2,86,386 మంది దరఖాస్తు చేసుకున్నారు.

# సోనియా చలవతోనే తెలంగాణ ఆవిర్భావం

## హాజరుకాకపోయినా ఆమె ఆశీస్సులు ఉంటాయి

## మాజీ ఎంపి, మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** సోనియా గాంధీ చలువతోనే తెలంగాణ స్వప్నం సాకరమైందని పార్లమెంట్‌లో ఆంధ్ర ఎంపిపిలు అడ్డుపడినా గట్టిగా తెలంగాణ ఎంపిలు కొట్లాడినారని మాజీ ఎంపి పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు.

శనివారం గాంధీభవన్‌లో మీడియా సమావేశం మాట్లా డుతూ 1969లో తెలంగాణ ఉద్యమం ఖమ్మంలో పవార్ ప్లాంట్‌లో ప్రారంభ మైందని ఆయన తెలిపారు. లేక్‌వ్యూ గెస్ట్‌హౌజ్‌లో సోనియాగాంధీకి 42 మంది ఎమ్మెల్యేల సంతకాలతో వినతి పత్రం అందజేసి ఆంధ్రపెద్దతనంలో ఉండలేం అని చెప్పారు. ఆరు గ్యారెంటీలను సోనియాగాంధీ ప్రకటించినతప్పక అమలు చేస్తుందని ఆయన తెలిపారు. సోనియాగాంధీ అనారోగ్య కారణాలతో హాజరుకాకపోయినా ఆమె ఆశీస్సులు తెలంగాణపై ఉంటాయని అన్నారు. తెలం గాణ సంస్కృతిక సంప్రదాయాలు కళారూపాలు వంటకాలు ఉత్సవాలలో పెట్టాలని ఆయన సూచించారు.

# రేపు పాలిసెట్-2024 ఫలితాలు

## విడుదల చేయనున్న విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2024 పరీక్ష ఫలితాలను రేపు(సోమవారం) విడుదల చేయనున్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు మాసబ్ ట్యాంక్‌లోని ఎస్‌వీ భవన్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేయను న్నారు. పాలీసెట్-2024 మే 24న ప్రశాంతంగా జరిగింది. పరీక్షకి 89.23 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షకి 92,808 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో బాలురు 51,618 మంది ఉన్నారు.

**20 నుంచి కౌన్సెలింగ్**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలిసెట్)- 2024 కౌన్సెలింగ్‌ను జూన్ 20 నుంచి ప్రారంభించనున్నారు. జూన్ 22 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనుండగా.. అదే రోజు నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జూన్ 20 నుంచి విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు జూన్ 30 నుంచి జులై 4 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.

# మూసివేసిన పాఠశాలల్ని తెరిచి టీచర్లను నియమించాలి

## సిఎంకు టిఆర్‌టిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మూసిన ప్రతిపాఠశాల తెరవాలని, ప్రతి గ్రామపంచాయతీ, తండాలో ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలన్న ప్రభుత్వ ఉద్దేశం నెరవేరాలంటే .. బడిబాట ప్రారంభించేకంటే ముందే ఆయా పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయున్ని లేదంటే.. విద్యా వాలంటీర్‌ను అయినా నియమించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టీఆర్‌టీఎఫ్) ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించినట్టు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి అశోక్ కుమార్ తెలిపారు. ప్రతి పాఠశాలలోనూ.. పాఠశాల ప్రారంభానికి ముందే స్కావెంజర్‌ను నియమించాలని కోరారు. పాఠశాల నిర్వహణ గ్రాంట్ 50 శాతం నిధులను జూన్ మాసంలోనే పాఠశాలలకి కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా చేయాలి

## ప్రొ. గాలి వినోద్‌కుమార్

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 1, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరాన్ని తెలంగాణ రాష్ట్రానికి రాజధానిగా కొనసాగిస్తూనే దేశానికి రెండో రాజధానిగా చేయాలని సౌత్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటి కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకోసం పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని చెప్పారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి హైదరాబాద్ నగరాన్ని రెండో రాజధానిగా చేస్తే లక్షలాది ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వస్తాయని, ప్రపంచంలో గొప్ప నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. విభజన హామీలను పదేళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విస్మరించిందన్నారు.

# గ్రూప్-1 పరీక్షలు నెల రోజులు వాయిదా వేయాలి

## లేదంటే నిరుద్యోగుల్లో తిరుగుబాటు: ఎంపి ఆర్.కృష్ణయ్య



నిరుద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 1, ప్రభాతవార్త:** ప్రభుత్వం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలను నాలుగు వారాలపాటు వాయిదా వేయాలని నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, జి.అనంతయ్య, నిరుద్యోగ అభ్యర్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లా డుతూ 13 యేళ్ల తరువాత గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని, నిరుద్యోగ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధం కావడానికి సమయం సరిపోదన్నారు. 9న హెచ్ఎఎల్, ఐబి పరీక్షలు కూడా ఉన్నందున పరీక్షలు నెల రోజులు వాయిదా వేయాలని కోరుతున్నారని, లేదని ప్రభుత్వం బలవంతంగా పరీక్షలు నిర్వహించాలని ప్రయత్నిస్తే నిరుద్యోగులలో తీవ్రమైన వ్యతిరేకత వస్తుందని ఆయన హెచ్చరించారు. సౌత్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆమరణ నిరాహారదీక్ష చేపడతానని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ బిసి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జి.అనంతయ్య, నాయకుడు శివకుమార్, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# రాచరిక ఆనవాళ్లున్న జిల్లాల పేర్లను మార్చండి

## కొన్ని పట్టణాలవి కూడా మార్చాలి

## బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



శనివారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ లోగోలో రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని, లోగోను మారిస్తే కొన్ని పట్టణాల పేర్లు కూడా మార్చాలని బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణాలు, జిల్లాల్లో పేర్లలో కూడా రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని వాటిని మార్చాలన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆదిలాబాద్- ఎదులాపురంగా, నిజామబాద్- ఇందూర్‌గా, జహీరాబాద్-పెద్దెక్కిలిగా, కరీంనగర్- ఎలగందలగా, సికిందరా బాద్- లష్కర్/ఉల్వులుగా, మహబూబ్‌నగర్- పాలమూరుగా, మహబూబా బాద్-మానుకోటగా పేర్లు ఇంకా స్థానికులు వాడుతున్నారన్నారు. వాటిని కాంగ్రెస్ సర్కార్ అధికారికంగా పునరుద్ధరణ చేయాలన్నారు. తెలంగాణ సాంస్కృతిక పునరు జ్జీవానికి బాటలు వేయాలన్నారు. ఇక రాచరికపు గుర్తులను రాష్ట్ర చిహ్నంలోనే కాకుండా అసలు రాచరికపు ఆనవాళ్లను ప్రత్యేకించి తెలంగాణ హిందువుల రక్త మాంసాలతో, ఆడబిడ్డల మానాభిమానాలతో ఆటలాడుకుని క్రూరంగా హింసించి, నిరంకుశ పాలన సాగించిన ముస్లిం పాలకుల గుర్తులన, ఆనవాళ్లను తెలంగాణ నుంచి లేకుండా చేయాలనేది బిజెపి డిమాండ్ అన్నారు. మరి ముస్లిం ఓట్ల కోసం పాకులాడే రేవంత్‌రెడికి ముస్లిం పాలకుల గుర్తు అయినా చార్మినార్‌ను తొలగించే దమ్ము, ధైర్యం ఉందా అంటూ ప్రశ్నించారు.

నిజంగా రాచరికపు గుర్తులను తొలగించాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రికి ఉంటే తెలంగాణ నుంచి దుర్గ్రమణ దారులైన ముస్లిం పాలకుల ఆనవాళ్లు లేకుండా చేయాలని, ప్రజల ఆదరణ పొందిన కాకతీయుల వంటి హిందూ పాలకుల గుర్తులను తొలగించడం సరికాదన్నారు. ఇక ప్రభుత్వం రూపొందించిన కొత్త లోగోలో అమరవీరుల స్థూపం పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన మహేశ్వర్‌రెడ్డి, ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లతో అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన యువతీ, యువకులను ఉద్యమ అమరవీరులుగా గుర్తించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు వారి తల్లికిగానీ, తండ్రికిగానీ, భార్యకుగానీ ప్రతినెల రూ. 25వేలు గౌరవ పెన్షన్, ఇళ్ల స్థలాలు అందజేస్తామన్న హామీలను అమలు చేయాలన్నారు.

ఇక తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోనియాగాంధీని ఆహ్వానిం చిన రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఏర్పాటుకు కీలకంగా వ్యవహరించిన బిజెపి నేతలను విస్మరించడం సరికాదన్నారు. ఉద్యమ సమ యంలో తెలంగాణకు సోనియాగాంధీని బలి దేవతగా మారారని ఆరోపించిన ఆనాటి టిడిపి నేత, నేటి ముఖ్యమంత్రి ఇప్పుడు బలిదేవతకు భక్తుడిగా మారాడని ఎద్దేవా చేశారు. బిజెపి పాత్రను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విస్మరించిన, తెలంగాణ ప్రజలకు తెలుసు బిజెపి నేతలు ఎంత మంది సహకరించారో అన్నారు. దివంగత నేత సుష్మాస్వరాజ్‌ను తెలంగాణ చిన్నమ్మగా తెలంగాణ ప్రజలు కొనియాడారు అన్నారు.

# రాష్ట్ర ప్రజలందరూ ఆనందంగా ఉండాలి

## రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

**ములుగు, జూన్ 1, ప్రభాతవార్త:** వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండడంతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆనందంగా ఉండాలని శ్రీ అభయాంజనేయస్వామిని కోరినట్లు రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి తెలిపారు. ములుగు మండలం మామిడ్యాల గ్రామ శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలో నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలు, హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆలయ ప్రధాన అర్చకులు తీగుల్ల బాలకృష్ణశర్మ ఆధ్వర్యంలో వేదపండితులచే రేణుకాచౌదరి ఆమె భర్త శ్రీధర్‌చౌదరి, కూతురు, అల్లుడు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆంజనేయ స్వామికి పంచామృ తాలతో అభిషేకం, చందనం సమ ర్పించి హోమం, పూర్ణాహుతి చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాటా డుతూ తన వ్యవసాయ క్షేత్రంలో హనుమాన్ దేవాలయం నిర్మించే అవకాశం తమకు కలగడం, ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున ప్రత్యేక పూజలు నిర్వహిం చడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొనగా వారికి తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

# రేపు లాసెట్, పిజి లాసెట్-2024 పరీక్షలు

## 50,684 మంది దరఖాస్తు

## ఎపి, తెలంగాణలో పరీక్షా కేంద్రాలు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్- 2024తో పాటు పీజీ లా కోర్సుల్లో చేరడానికి నిర్వహించే పీజీలాసెట్-2024కి సంబంధించిన పరీక్షలు రేపు(సోమవారం) నిర్వహించనున్నట్టు లాసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను ఇప్పటికే విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. మొత్తం 50,684 దరఖాస్తులు వచ్చాయి. తెలంగాణతోపాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. లాసెట్ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 28న జారీ చేయగా.. మార్చి 1 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. అపరాధ రుసుం రూ. 2000తో ఈ మే నెల 23 వరకు స్వీకరించారు. లాసెట్-2024 పరీక్షకి ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోవడంతో.. ఈసారి రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. విద్యార్థుల నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో రేపు(జూన్3న) రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించాలని నిర్ణయించారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను సోమవారం ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు మరో సెషన్‌ను మధ్యాహ్నం 12,30 గంటల 2 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం 36,079 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 68 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహిస్తున్నారు. తెలంగాణలో 64 కేంద్రాలు ఏర్పాటు చేయగా.. ఏపీలో 4 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించ నున్నారు. పీజీలాసెట్‌తోపాటు.. 5 సంవత్స రాల లాకోర్సులో ప్రవేశాల కోసం పరీక్షను మధ్యాహ్నం 4 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షను నిర్వహించ నున్నారు. 5 సంవత్సరాల లా కోర్సుకి 10,197 మంది దరఖాస్తు చేసుకోగా.. పీజీ లా కోర్సులో ప్రవేశాల కోసం 4408 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరీక్షలను 50 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. తెలంగాణలో 46 కేంద్రాలుండగా.. ఏపీలో 4 కేంద్రాలున్నాయి.

# కార్పొరేట్ కాలేజీలకు ఇంటర్‌బోర్డు రెడ్‌కార్పెట్

## గుర్తింపులేని కాలేజీలపై చర్యలేవి? : ఎఐవైఎఫ్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గుర్తింపులేని ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) డిమాండ్ చేసింది. గుర్తింపులేకుండా కొనసాగిస్తున్న కాలేజీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ కొండాపూర్‌లోని ఒక గుర్తింపులేని కాలేజీ ముందు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లాఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధరేంద్ర నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం డీఐఈవోకి వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. గుర్తింపులేని కార్పొరేట్ కాలేజీలపై ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపులేని కాలేజీలను సీజ్ చేయకుండా కేవలం నోటీసులు జారీ చేసి ఇంటర్ బోర్డు అధికారులు చేతులు దులుపు కుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# తెలంగాణ పునర్నిర్మాణానికి మనమంతా కృషి చేయాలి

## ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం

## రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు



ప్రొఫెసర్ హరగోపాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (అత్తాపూర్) జూన్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ పునర్నిర్మాణానికి మనమందరం కృషి చేయాలని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యా లయం విశ్రాంత అధ్యాపకుడు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు పిలుపుని చ్చారు. పిజెటిఎస్ఎయు తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సం ఘం(టిఎఎస్ఎ) బోధనేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ వ్యవ సాయ కళాశాల ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

గత దశాబ్దం విషాదంగా మిగిలిపోయిందన్నారు. ప్రభుత్వాలు నిరంతరం ప్రజలతో చర్చలు సాగిస్తుండాలని ఆయన అభిప్రాయపడ్డారు. రైతుల్లో అధికశాతం సన్న, చిన్నకారు రైతులేనని వారి అభ్యున్నతిలో వ్యవసాయ విశ్వవిద్యాల యానిది కీలకపాత్రని ఆయన పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. వ్యవసాయ పరంగా తెలంగాణ అభివృద్ధి జరగడానికి అవకాశాలు ఎన్నో ఉన్నా గత ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయలేదని అన్నారు.


పిజెటిఎస్ ఎయు రిజిస్ట్రార్ డాక్టర్, రఘురామిరెడ్డి మాట్లా డుతూ.. తెలంగాణ పునర్నిర్మాణానికి మన అందరం మన బాధ్యతలను నిర్వర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని పురోగతి దిశగా నడిపించనప్పుడే అమరవీరుల త్యాగాలకి అసలైన ఫలితం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులను ఉద్యమ కాలంలో చురుకుగా పనిచేసిన పూర్వ అధ్యాపకులను, పాత్రికేయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధనేతన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదు జిల్లాల నిరుద్యోగులే వారి టార్గెట్

## ఉద్యోగాల పేరిట నమ్మించి రూ. 6 కోట్లతో పరారైన దంపతులు

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), జూన్ 1, ప్రభాతవార్త:** ఐదు జిల్లాల నిరుద్యోగులనే టార్గెట్‌గా చేసుకుని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని వారిని నమ్మించి దంపతులు పరారైన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా పిట్లం మండలానికి చెందిన షెకావత్ సంతోష్, సుగుణ భార్యభర్తలు. బతుకుదెరువు కోసం వలసవచ్చి కొంపల్లి మున్సిపల్ జయభేరిపార్క్ బాలాజీ అపార్ట్‌మెంట్ లో మూడేళ్లుగా నివాసం ఉంటున్నారు. పేట్ బషీరాబాద్‌లో రాధ చికెన్ సెంటర్‌ను ప్రారంభించి బల్కంపేటకు చెందిన ప్రవీణ్ ద్వారా అపార్ట్‌మెంట్‌లో ప్లాట్ తీసుకున్నాడు. ఇండియన్ ఎయిర ఫోర్స్ అకాడమీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నానని పరిచయం పెంచుకున్నాడు. ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించాడు.

ప్రవీణ్ బంధువు నవీన్‌గౌడ్‌ను నమ్మించి నిరుద్యోగులకు ఫేక్ హాల్‌టికెట్స్‌తో ఎయిర్ ఫోర్స్ అకాడమీ సమీపంలో కారులో పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణ పొందినట్లుగా సర్టిఫికెట్స్‌ని ఇచ్చాడు. ఇలా ఒక్కొక్కరి నుంచి ఆరు లక్షల నుండి పది లక్షల చొప్పున మొత్తం 54 మంది వద్ద తీసుకున్నాడు. ఇదంతా నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మేడ్చల్, సిద్దిపేట జిల్లాల పరిధిలోని నిరుద్యో గులను నమ్మించి రూ.4 నుండి 6 కోట్లతో ఉడాయించాడు. ఫేక్ కాల్‌లెటర్స్, సర్టిఫికెట్‌తో బేగంపేటలోని ఎయిర్ ఫోర్స్ అకాడమీకి చేరుకోగా స్పందిం చిన అధికారులు షెకావత్ సంతోష్ గుట్టురట్టు చేశారు. తాము మోస పోయామని గ్రహించిన కొందరు నిరుద్యోగులు శనివారం సంతోష్ ఇంటికి వెళ్లి చూడగా తాళం వేసి ఉంది. ఓ పది మంది నిరుద్యోగుల పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



పరారీలో ఉన్న షెకావత్ సంతోష్

## జూన్ 2తో తెలంగాణకు సంపూర్ణ విముక్తి

### హైదరాబాద్ ఇకపై తెలంగాణకు మాత్రమే రాజధాని
### రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజలకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 1:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాక్షలు తెలిపారు. ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తయి 11వ సంవత్సరంలో అడుగుపెడుతోందని, ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు,కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది జూన్ 2వ తేదీకి అత్యంత ప్రాధాన్య ముందని, ఈ రోజుతో తెలంగాణ స్వరాష్ట్రానికి సంపూర్ణ విముక్తి లభించిందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. విభజన చట్టం ప్రకారం ఇంత కాలం ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఇకపై తెలంగాణకు మాత్రమే రాజధానిగా ఉంటుందని గుర్తు చేశారు. ఇకపై విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో సింహభాగం మన రాష్ట్ర ప్రజలకే దక్కుతాయని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర పునర్నిర్మాణానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి ప్రతిన బూనారు. గడిచిన పదేండ్లలో తెలంగాణలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టడంతో పాటు, ఇంతకాలం కోల్పోయిన ప్రజాస్వామిక వాతావరణాన్ని పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారు. తెలం గాణ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టు కుంటామని ప్రజా పాలనను అంది స్తామని ముఖ్యమంత్రి పునరుద్ఘా టించారు. అన్ని రంగాల్లోనూ తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా భవిష్యత్తు ప్రణాళికలు, సరికొత్త విధానాల రూపకల్పన మొదలైందని తెలిపారు.

## రాష్ట్రావతరణ వేడుకలకు అప్పర్ ట్యాంక్‌బండ్ ముస్తాబు

### అడ్డగోలు ట్రాఫిక్ ఆంక్షలు, వన్‌వేలతో ట్రాఫిక్ ఆగం
### పది మీటర్ల దూరం దాటేందుకు కిలోమీటర్ ప్రయాణం

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** జూన్ రెండున జరగనున్న తెలంగాణ దశాబ్ది వేడుకలకు ఓవైపు రాష్ట్రవ్యాప్తంగా ధూంధాంగా ఏర్పాట్లు జరుగుతుండగా మరోవైపు అప్పర్ ట్యాంక్‌బండ్ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. అయితే ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలలో విధించిన ట్రాఫిక్ ఆంక్షలు అటు వాహనదారులకు నరకాన్ని చూపిస్తుండగా సమీపబస్తీల్లోని చిన్నపాటి రహదారులపై ఒక్కసారిగా వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్ జామ్‌లకు దారితీయసాగింది. ట్యాంక్‌బండ్ పరిసరాలలో గల బస్తీ వాసులు పది మీటర్ల దూరం ప్రయాణానికి కిలోమీటర్ నుంచి కిలోమీటరున్నర దూరం చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

ట్యాంక్‌బండ్‌కు శతాబ్దాల చరిత్ర వుంది. ఉమ్మడి ఎపి హయాం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకు రాష్ట్ర వేడుకలు ఏది జరిగినా ఇక్కడే జరగడం రివాజుగా మారింది. దాంతో ఇక్కడి ప్రజలకు, వాహనదారులకు కష్టాలను తెచ్చిపెడుతోంది. నిత్యం ఈ మార్గం గుండా రెండు లక్షలకుపైగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని అంచనా. ఈ మార్గానికి సమాంతరంగా వున్న లోయర్ ట్యాంక్‌బండ్ మార్గం వున్నా ఇది అప్పర్ ట్యాంక్ బండ్ రహదారికి ఎంతమాత్రం ప్రత్యామ్నాయం కాదని అనేక మార్లు రుజుయ్యింది. ఈ క్రమంలోనే ట్యాంక్‌బండ్‌పై అధికారికంగా జరిగే కార్యక్రమం కోసం ఈ మార్గాన్ని మూసివేస్తే దాని ప్రభావం ట్యాంక్‌బండ్ పరిసరాలలో గల పదుల సంఖ్యలోని బస్తీలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గణేష్ వేడుకల సమయంలో, ఉమ్మడి ఎపి హయాంలో నవంబర్ ఒకటవ తేదీన ట్యాంక్‌బండ్‌ను రాష్ట్రావతరణ వేడుకల రిహార్సల్స్‌కు వాడుకున్నపుడు...ఇలా అనేక సందర్భాలలో ఇలా జరిగాయి. ఇక తాజా విషయానికి వస్తే రాష్ట్రావతరణ వేడుకలు ఆదివారం నాడు జరగనుండగా రెండు రోజులు ముందుగానే అంటే శుక్రవారం నుండే ట్యాంక్ బండ్‌పై ట్రాఫిక్ ఆంక్షలు మొదలయ్యాయి. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు పోలీసులు సూచించిన గజిబిజి మార్గాల గుండా ప్రయాణం సాగించేందుకు ప్రత్యక్ష నరకాన్ని చూడసాగారు. లిబర్టి, తెలుగుతల్లి నుంచి ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను అంబేద్కర్ విగ్రహం వద్ద ఆపడం లేదా తెలుగుతల్లి ఫ్లైఓవర్ మీదుగా మళ్లిస్తుండడం చేస్తున్నారు. ఇదే సమయంలో రాణీగంజ్ నుంచి ట్యాంక్‌బండ్ మీదుగా లిబర్టి లేదా తెలుగుతల్లి చౌరస్తా వైపు వచ్చే వాహనాలను లోయర్ ట్యాంక్‌బండ్ ప్రాంతం గుండా మళ్లిస్తున్నారు. మొన్నటి వరకు లోయర్ ట్యాంక్‌బండ్‌లో తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మార్గాన్ని కట్టమైసమ్మ చౌరస్తా వద్ద మూసివేయగా దానిని ఒక సారి తెరిచి మళ్లీ మూసివేశారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌ను ంచి ఇందిరా పార్క్ వైపు వెళ్లే వాహనాల కోసం కాగా రెండవది లోయర్ ట్యాంక్‌బండ్ నుంచి తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వైపు వెళ్లేందుకు, మూడవది ఇందిరా పార్క్ నుంచి కట్ట మైసమ్మ దేవాలయం నుంచి లోయర్ ట్యాంక్‌బండ్, గోశాల వైపు వెళ్లే మార్గం వెళ్లే వాహనాల కోసం వుంది. ఈ చౌరస్తాలోని సిగ్నల్ మూడు వైపుల ట్రాఫిక్‌ను నియంత్రించాల్సి వుండడంతో తెలుగుతల్లి ఫ్లై ఓవర్ నుంచి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జాంలు ఇరుక్కుంటున్నాయి. ఇంతవరకు భాగానే వున్నా బండమైసమ్మ, లోయర్ ట్యాంక్‌బండ్, ఇందిరా పార్క్‌ల వద్ద గల బస్తీల ప్రజలకు, ఈ మార్గాల గుండా నిత్యం ప్రయాణాలు సాగించే వాహనదారులకు తాజాగా విధించిన ట్రాఫిక్ ఆంక్షల కారణంగా పది మీటర్ల దూరం కోసం కిలోమీటర్ నుంచి కిలోమీటర్న్నర దూరం వరకు ప్రయాణం చేయాల్సి రావడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఇదంతా ఒక ఎత్తయితే గోశాల నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వైపు వచ్చే మార్గంలో ఇందిరా పార్క్ వేస్టేజ్ డెన్ గేట్ వెళ్లే మార్గంలో రాంగ్ రూట్లో వాహనాలను వెళ్లేలా ఏర్పాట్లు చేయడం ప్రమాదాలకు తావిచ్చేదిగా వుంది.



### నెక్లెస్‌రోడ్, పీపుల్స్ ప్లాజాలోల వేడుకలు నిర్వహిస్తే బాగుండేదని ప్రజల వినతి

ఇదిలావుండగా రాష్ట్రావతరణ వేడుకల కోసం ట్యాంక్‌బండ్ మార్గాన్ని మూసివేయడంతో వాహనదారులతోపాటు ప్రజలు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. ఈ నేపథ్యంలోనే భవిష్య త్తులో ట్యాంక్‌బండ్‌పై జరిగే అధికారిక కార్యక్రమాలను జనం రద్దీ తక్కువగా వుండే నెక్లెస్‌రోడ్ లేదా పీపుల్స్ ప్లాజా ప్రాంతాలలో నిర్వహించాలని ఇక్కడి బస్తీల ప్రజలు కోరుతున్నారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన కరడుగట్టిన నేరగాళ్లు

### రౌడీ హత్యకు కుట్రభగ్నం.. రివాల్వర్, తూటాలు, కత్తులు స్వాధీనం



రౌడీల నుంచి జప్తు చేసిన రివాల్వర్, కత్తులను మీడియాకు చూపుతున్న టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్. చిత్రంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాస్‌రావు ఉన్నారు.

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఐదుగురు కరుడుగట్టిన నేరగాళ్లను అరెస్టు చేశారు. వీరి నుంచి రివాల్వర్‌తోపాటు తూటాలు, కత్తులను జప్తు చేశారు. నలుగురు రౌడీలు తమ ప్రత్యర్థి ముఠాకు చెందిన మరో రౌడీని హత్య చేసేందుకు పన్నిన కుట్రను పోలీసులు భగ్నం చేయడంతోపాటు నార్సింగి పరిధిలో జరిగిన దోపిడీ కేసును చేధించారు. వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ శనివారం మీడియాకు వెల్లడించారు. శివార్లలోని కిస్మత్‌పూర్‌కు చెందిన షేక్ ఇర్ఫాన్ అహ్మద్ అలియాస్ షూటర్ ఇర్ఫాన్(27) డ్రైవర్. ఇతనిపై హత్య కేసుతోపాటు చాలా కేసులు, రౌడీషీట్ వుంది. ఇతని మిత్రుడు మహమ్మద్ ఆరిఫ్ అలియాస్ యాసిర్ డాన్ (27) వెల్డింగ్ కార్మికుడు. సయ్యద్ అబ్దుల్‌రహీం కుయిజన్ యాకూబీ(23) లంగర్‌హౌజ్‌కు చెందిన షేక్ ఇస్మాయిల్ అలియాస్ ఆదిల్(27) (ఇతను లంగర్‌హౌజ్ పోలీసు స్టేషన్‌లో రౌడీషీటర్)ను చంపేందుకు పథకం పన్నారు. షూటర్ ఇర్ఫాన్‌కు ఆదిల్‌కు మధ్య పాతపగలున్నాయి. వీరిద్దరు స్నేహితులైనా గొడవలతో విడిపోయారు. ఆదిల్‌పైనా హత్యలతో పాటు 16 తీవ్రకేసులున్నాయి. ఆదిల్‌ను చంపేందుకు మహారాష్ట్రలోని నాందెడ్ నుంచి రివాల్వర్ ఐదు తూటాలు, నాలుగు పెద్దకత్తులు, రెండు ఇనుప రాడ్లు ఖరీదు చేసి హత్యకు పథకం రచించాడు. ఈ క్రమంలో మిత్రులు మహ్మద్ ఆరిఫ్, మహమ్మద్ అక్బర్‌పాషా, సయ్యద్ అబ్దుల్ రహీం కుయిజర్ సహాయం తీసుకున్నాడు. కాగా వీరంతా శుక్రవారంరాత్రి మీర్‌చౌక్ పరిధిలో దక్షిణ, తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయారు. దాంతో వీరి నుంచి మారణాయుధాలతో పాటు కారు, సెల్‌ఫోన్‌ను జప్తు చేసి మీర్‌చౌక్ పోలీసులకు అప్పగించారు. కాగా ఇదే ముఠాపై షాఇనాయత్ గంజ్‌లో ఆయుధాల కేసుతోపాటు నార్సింగిలో ఇటీవల జరిగిన దోపిడీ కేసు వీడింది. కాగా ఈ ముఠా పగ పెంచుకున్న ఆదిల్‌ను దక్షిణ, పశ్చిమ మండల పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు. ఆదిల్‌ను హత్య చేసేందుకు బయలుదేరిన ముఠాను దక్షిణ, తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్న సమయంలోనే ఇతను మరోచోట దక్షిణ, పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయాడు. ఇటీవలే ఇతను జైలు నుంచి బెయిల్‌పై విడులయ్యాడు. ఇతని వద్ద ఒక కత్తి లభ్యమయ్యింది.ఇతన్ని లంగర్‌హౌజ్ పోలీసులకు అప్పగించారు.

## రాష్ట్ర అవతరణ వేడుకలపై గౌరవంలేని కెసిఆర్

>> కంచె వేయాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదన్నారు. రాష్ట్ర గీతంపై ఏ విధంగా అభిప్రాయాలు తీసుకుని నిర్ణయం తీసుకున్నామో, అధికార చిహ్నం విషయంలో కూడా అదే చేస్తామన్నారు. అధికార చిహ్నం మార్పుపై కెటిఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని, అమరవీరుల ఆనవాళ్లపై బిఆర్ఎస్ నేతలకు ఎందుకంత ద్వేషమని ప్రశ్నించారు. లోగోపై అభ్యంతరాలుంటే ప్రభుత్వానికి ఎందుకు సూచించలేదని ప్రశ్నించారు. ప్రకటించక ముందు ధర్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు బిఆర్ఎస్,బిజెపి నాయకులకు ఆహ్వానం పంపించాం, ఎవరినీ విస్మరించలేదని పేర్కొన్నారు. కిషన్‌రెడ్డి, దత్తాత్రేయలను ఆహ్వానించామని చెప్పారు. గీతాలాపనలో వ్యక్తులకు ప్రాధాన్యత లేదు. అందరూ కలిసి పాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ గీతం కీలక పాత్ర పోషించింది. దాన్ని రాజకీయం చేయాలని మాకు లేదు. గీతాన్ని పాడించే బాధ్యత అందెశ్రీకి అప్పగించాం,అంతటితో నా బాధ్యత తీరింది.

రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవు, అంతరాయాలు మాత్రమే ఉన్నాయి. వివిధ కారణాలతో ఈ అంతరాయాలు ఏర్పడుతున్నట్లు ప్రభుత్వ పరిశీలనలో వెల్లడైందన్నారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కైన కొందరు కావాలనే విద్యుత్ సరఫరా ఆపుతున్నారని, ఇటీవల ఒక సంఘటన వెలుగులోకి వచ్చిందని, విచారణ చేయించి చర్యలు తీసుకుంటామన్నారు.వేసవికారణంగా ఇటీవల ఓ రోజు 298 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదైందన్నారు. సామర్థ్యానికి మించి విద్యుత్ వాడకం ఉన్నప్పుడు... లైన్‌లు ట్రిప్ అయ్యి అంతరాయం ఏర్పడుతుందన్నారు. అయితే సరఫరాలో ప్రభుత్వం వైఫల్యం చెందినట్లు చూపాలని కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో విద్యుత్ సమస్యలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అవుతోందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెటిఆర్‌కు కరెంట్ షాక్ ఇవ్వాలని వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు చిల్లర పనుల వల్లే పవర్‌కట్ అవుతోందన్నారు. సబ్‌స్టేషన్‌కు వెళ్లి లాక్ బుక్ చూడటానికి తాను రెడీ అని... దానిపై చర్చకు కూడా సిద్ధమన్నారు.ఎన్నికల కోడ్ ముగియగానే అధికారులతో సమీక్ష నిర్వహించి పరిస్థితిని చక్కబెడతామన్నారు.

రాష్ట్రంలో విత్తనాల కొరత లేదని, ఫలానా బ్రాండ్ కావాలని మాత్రమే రైతులు అడుగుతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని బ్రాండ్లనే కావాలని నిజామాబాద్ జిల్లాలో రైతులు పట్టుబడుతున్నారన్నారు. విత్తనాల స్టాక్ లేనప్పుడు చెప్పులు లైన్‌లో ఉండి ఏం లాభమన్నారు. ప్రతి ఏడాది ఎంత అవసరమో... దాని కంటే పది శాతం అధికంగా బఫర్ స్టాక్ ఉంచామన్నారు. ఆగస్టు 15న రుణమాఫీ చేస్తామని, దాని కోసం బ్యాంకుల నుంచి వివరాలు తీసుకుంటున్నామన్నారు. రైతు భరోసాపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. సంక్షేమం పేదోడికి ఇవ్వాలని, పెద్దడోకి కాదని,కెసిఆర్.... వెంచర్లు,ఫామ్‌హౌస్‌లు,గుట్టలు,రోడ్లకు సైతం రైతుబంధు ఇచ్చారని విమర్శించారు. అమరవీరుల విషయంలో ప్రత్యేక కమిటీ వేసి వాళ్లకు తగిన న్యాయం చేస్తామన్నారు. దీనిపై పోలీస్ స్టేషన్ల నుంచి సమాచారం సేకరిస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యమకారులు,అమరవీరులకు చెందిన ఎఫ్ఐఆర్‌లను ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని, బిజెపి,బిఆర్ఎస్ వాళ్లు పనిగట్టుకొని ప్రచారం చేశారని, అందుకనే గేట్లు తెరిచానన్నారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి రావడం నిరంతర ప్రక్రియ అని ఒక ప్రశ్నకు సమాదానంగా చెప్పారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి తనను అప్పాయింట్‌మెంట్ అడగలేదని, సచివాలయానికి ఎవరు వచ్చినా కలుస్తామ న్నారు. ఉద్యోగుల్లో జవాబుదారి కోసం సచివాల యం నుంచి మొదలు పెడతామని, సిఎం,సిఎస్‌లకు బయోమెట్రిక్ పెడతామని చెప్పారు. కెసిఆర్ హయాంలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెడతామని, కొత్త బీరు బ్రాండ్‌లపై బీవరేజ్ కార్పొరేషన్ చూసుకుంటుందని, రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలించడమే రాష్ట్ర ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహన్ని సెక్రటేరియట్ బయట కాకుండా కాంపౌండ్ లోపల పెడతామ న్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు తన ఆధ్వర్యంలో జరగటం జీవితకాలం గుర్తుండి పోయే జ్ఞాపకమన్నారు. జూన్ 27 నాటికి టిపి సిసి అధ్యక్ష పదవి చేపట్టి మూడేళ్లు పూర్తవుతుం దని, ప్రముఖ నాయకుడే కొత్త పీసీసీ చీఫ్‌గా వస్తాడన్నారు.

## ఏడో విడత పోలింగ్ 59.45%

### 57 నియోజకవర్గాల్లో 904 మంది పోటీ
### బెంగాల్‌లో పెచ్చుమీరిన హింస

**న్యూఢిల్లీ, జూన్ 1:** సార్వత్రిక ఎన్నికల్లో చిట్టచివరి అంకం ఏడో విడత పోలింగ్‌లో రాత్రి 8.45 గంటలకు 59.45శాతం పోలింగ్ నమోదయిందని ఎన్నికల సంఘం ప్రకటించింది. సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లోని అసెంబ్లీలకు కూడా ఎన్నికలు పూర్తి అయ్యాయి. ఓటర్లు ఎంతో సంయమనం పాటించి పెద్ద ఎత్తున పోలింగ్‌కేంద్రాలకు తరలి వచ్చి స్వేచ్ఛగా నిర్భయంగా ఓటువేసారని సిఇసి రాజీవ్‌కుమార్ అభినందనలు తెలిపారు. ఏడో విడతలో ఎనిమిది రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 57 నియోజక వర్గాలకు పోలింగ్ పూర్తి అయింది. మొత్తం 904 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఈ ఏడో విడతతో మొత్తం పార్లమెంటు ఎన్నికలకు పోలింగ్‌ప్రక్రియ పూర్తి అయిందని, ఓట్లలెక్కింపు జూన్ నాల్గవ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. పశ్చిమబెంగాల్‌లోని కొన్నిప్రాంతాల్లో అల్లరిమూకలు వివిప్యాట్‌లు, ఈవీఎంలను ఎత్తుకెళ్లి నీటి కుంటల్లో పడేసారు. అలాగే పోలింగ్‌కేంద్రాల బయటనే దాడులకు దిగారు. బసిర్హట్ పరిధిలోకి వచ్చే సందేశ్‌ఖాలి ప్రాంతంలో ఉద్రిక్తతల నడుమ పోలింగ్‌జ రిగింది.

## సైబర్ నేరగాళ్లపై పోలీసుల పైచేయి

### మే నెలలో నేరగాళ్ల బ్యాంకు ఖాతాల్లోని రూ.4.9 కోట్ల నగదు జప్తు
### ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి: కొత్వాల్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు దేశవ్యాప్తంగా ఎంత బరితెగించారో అందరికి తెలిసిందే. దేశవ్యాప్తంగా నిత్యం అనేకచోట్ల కోట్లాది రూపాయ లను సైబర్ నేరగాళ్లు ఏదో ఒక నేరంతో కొట్టేస్తున్నారు. దీనికి విరుగుడు ప్రజలు అప్రమత్తంగా వుండడమేనని పోలీసులు చెబుతూనే నేరగాళ్ల భరతం పట్టేందుకు తమ దైన శైలిలో ఎదురు దాడులు చేయసాగారు. ఈ క్రమంలో జంట నగరాలలో ఒక మే నెలలోనే సైబర్ నేరగాళ్లకు సంబంధించి దేశ వ్యాప్తంగా ఆయా నగరాలలో గల బ్యాంకుల్లో వారి ఖాతాల్లో వున్న నాలుగు కోట్ల తొమ్మిది లక్షల 23 వేల 217 రూపాయలను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు జప్తు చేశారు. ఇది ఒక రికార్డుగా చెప్పాలి. ఇటీవల కాలంలో అనేక మందిని సైబర్ నేరగాళ్లు పోలీసు పేరిట బెదిరించి లక్షలాది రూపాయలను దోచుకోగా దీనిపై బాధితులు వెంటనే సైబర్ క్రైం పోలీ సులకు ఫిర్యాదు చేయగా పోలీసులు రంగంలో దిగి నేరగాళ్ల బ్యాంకు ఖాతాల్లో వున్న నగదును జప్తు చేశారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా వుండడంతో పాటు దీనిపై పోలీసులకు సకాలంలో ఫిర్యాదు రావడం వల్లే ఆయా బ్యాంకుల్లో సైబర్ నేరగాళ్ల ఖాతాల్లో వున్న నగదును జప్తు చేయగలిగామని సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు సైబర్ నేరగాళ్ల బెదరింపులకు భయపడ్డ వద్దని, ఎలాంటి సమస్యలు వచ్చినా ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశాం

### ట్యాంక్‌బండ్‌పై ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 1:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. ట్యాంక్ బండ్ ఏర్పాట్లను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర అవతరించి పదేళ్లు పూర్తి చేసుకొని 11వ ఏట అడుగులు పెట్టిందన్నారు. జూన్ 2న సిఎం రేవంత్‌రెడ్డి ట్యాంక్ బండ్‌పై నిర్వహించే వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు.వేడుకల్లో భాగంగా ట్యాంక్ బండ్‌పై ఫుడ్ స్టాల్స్, షాపింగ్, పిల్లలకు ప్లేజోన్ ఏర్పాటు చేశామన్నారు. ఉత్సవాల్లో భాగంగా ట్యాంక్ బండ్‌పై సాగర తీరాన లేజర్‌షో,కళాకారుల ఆటపాట ఉంటాయన్నారు. ప్రజలు భారీగా తరలివచ్చే అవకాశాం ఉన్నందున అన్ని రకాల ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## 'పెరేడ్'కు 'ఆవిర్భావ' కళ

>>జేఏసీ, తెలంగాణా సమాజం, ఆర్టీసీ, సింగరేణి, జర్నలిస్టులు,ఎన్జీవోలు,రిటైర్డ్ ఉద్యోగులు, కళాకారులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తెలంగాణా ఆకాంక్షలను అందరూ గమనించాలని ఆయన అన్నారు. ప్రాణాలు అర్పించి సాధించుకున్న తెలంగాణాలో కొద్ది సంవత్సరాలకే మరొక నియంతృత్వ వేదికకు మారిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మార్పు కోరుకుంటూ ప్రజలు ప్రజాస్వామిక తెలంగాణాని ప్రజల పాలనను తెచ్చుకున్న సందర్భంగా నిర్వహించుకునే వేడుకలే ఇవి అన్నారు. ఇందులో ప్రతి తెలంగాణా బిడ్డ ఉత్సాహంగా జరుపుకోవాలని,అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు.

తెలంగాణా కి ఒక గీతం ఉండాలని ఆనాడు ఉద్యమానికి స్ఫూర్తి నిచ్చిన గీతాన్ని రాష్ట్ర గీతంగా నిర్ణయించుకొని ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించుకుంటున్నామని అన్నారు. అమర వీరుల కుటుంబాలను సన్మానించుకుంటున్న సందర్భంలో తెలంగాణా ఉద్యమ స్ఫూర్తితో పోరాడిన వారిని జ్ఞాపకం చేసుకుంటామన్నారు.రాబోయే భవిష్యత్ తెలంగాణా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏ విధంగా ఉండాలో తెలియజేసేలా రేపటి ఆవిర్భావ దినోత్సవం జరుపు కుం టున్నా మన్నా రు.ఇది రాజకీయాలకు వేదిక కాదని,అన్నీ పార్టీలు ఈ వేడుకలను జరుపుకోవాలని,అందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఆనాటి తెలంగాణా పార్లమెంట్ సభ్యులుగా సోనియా గాంధీ తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఇచ్చే విషయంలో ఒక అడుగు వెనక్కి వేసినా తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేది కాదన్నారు.తెలంగాణా ఇచ్చిన సోనియాను ప్రతి ఒక్కరూ కొనియాడాల్సిందే నన్నారు.వారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేయాల్సిన అవసరం ప్రతి తెలంగాణా పౌరునిపై ఉందని పొన్నం ప్రభాకర్ అన్నారు.ప్రస్తుత ప్రధాన మంత్రి తెలంగాణా సమాజాన్ని అవహేళణ పర్చేవిధంగా తెలంగాణా అమర వీరులను కించపరిచే విధంగా తల్లిని చంపి బిడ్డను తెచ్చుకున్నారని అనే మాట పై ప్రతి తెలంగాణా బిడ్డ స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణా ఏర్పాటులో సుష్మా స్వరాజ్ పాత్ర మరచిపోమని ఆయన పేర్కొన్నారు.రాబోయే కాలంలో తెలంగాణా అన్ని రంగాల్లో మరింత అబివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.గతంలో ఆత్య గౌరవం లేకుండా ఉండేదన్నారు. తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర జన్మదినంగా అందరూ సంతోషంగా జరుపుకోవా లన్నారు. ప్రతి గ్రామాన తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జరుపుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.ఎవరో చెబితే రాష్ట్ర చిహ్నాలు వాయిదా వేయలేం, అందరం ఆహ్వానిస్తామ న్నారు. గతంలో చిహ్నాలు ఏర్పాటు సమయంలో ఎవరినైనా సంప్రదించారా,ఎవరి అభిప్రాయాలు అయినా తీసుకున్నారా అంటూ పొన్నం ప్రశ్నించారు. తెలంగాణా వాస్తవ పరిస్థితులు,భౌగోళిక చరిత్ర, అమర వీరులపై క్యాబినెట్ చర్చించి ఒక నిర్ణయం తీసుకుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎవరూ మాట్లడే హక్కు కూడా లేకుండె అని అన్నారు. అభ్యంతరాలు ఉన్న వారు వారి నిరసన తెలుపు కోవచ్చన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే కొందరు పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని, ప్రభుత్వం కూలిపోతుందని, బీజేపీ, బీఆర్ఎస్‌లు మాట్లా డుతున్నాయన్నారు. ప్రభుత్వాన్ని వారు ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఉమ్మడి రాజధానిపై అధికారికంగా జరగాల్సినవి జరుగుతాయని మంత్రి పొన్నం అన్నారు. ఈ సందర్భంగా నార్త్‌జోన్ డీసీపీ రోహిణీ ప్రియదర్శిని మంత్రులకు ఏర్పాట్లను, రూట్ మ్యాప్‌ను వివరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య శాఖ అధికాకులు,పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అతిక్రమించకుండా ఆవిర్భావ వేడుకలు

### తెలంగాణ ఉద్యమకారులకు పరిమితంగా ఆహ్వానాలు
### ట్యాంకుబండ్‌పై వేడుకలకు మాత్రం అపరిమితం
### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు అద్దెంకి దయాకర్



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ అతిక్రమించకుండా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకొంటున్నామని ఉద్యమ కారులకు ఎవరికి సన్మానాలు ఇతర సత్కారాలు వంటి కార్యక్రమాలను కూడా చేపట్టలేకపోతున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ మొదటిసారి ఉద్యమకారులే ఆహ్వానాలు అందించుకొని వారే ముఖ్యులుగా ఆవిర్భావ వేడుకలు జరుపు కుంటున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రీయ గీతాన్ని మొదటిసారిగా ప్రకటించబోతున్నామని ఆయన తెలిపారు. ఉద్యమకారుల బ్లూప్రింట్ తీసుకున్నాం చాలా బాగా నిర్వహించుకోవాలని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా సంబురాలు పరిమితంగా చేసుకొనే పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. ఎటువంటి అతిక్రమణలకు పాల్పడకుండాఉండటానికి వేలమందితో నిర్వహించుకోవాలని భావించినా కొద్ది మందితో చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఉద్యమంలో పాల్గొన్నవారు అనేక మంది ఎఫ్ఐఆర్‌లు పంపారు జెఏసి బయట ఉన్న అనేక సంఘాలు పాల్గొనున్నారు అని ఆయన తెలిపారు. జెఏసి సంఘాల ప్రతినిధులు హైదరాబాద్ వరకు రాకపోతే జిల్లాలో కలెక్టరేట్‌లలో జరుపుకోవాలని కోరారు. ట్యాంక్ బండ్‌పై అపరిమితమైన సంఖ్యలో హాజరు కావడానికి ఎటువంటి పరిమితులు లేవని అన్నారు. ఎన్నికలకోడ్ ఉన్నా పోలీసులకు అవా ర్డులు అనేది ప్రభత్వ కార్యక్రమం కావడంతో ఇవ్వబోతున్నామని తెలిపారు.

అన్ని రాజకీయ పార్టీలకు ఆహ్వానం అందిస్తున్నామని తెలిపారు. అద్దంకి దయాకర్ మాట్లాడుతూ ఆహ్వానం విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే కోదండ రామ్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి లేదా నా దృష్టికైనా తీసుకొని రావాలని కోరారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలలో ఉద్యమకారుల సంక్షేమం కోసం కార్యా చరణ ఉంటుందని ఆయన తెలిపారు. కెసిఆర్ ఈ వేడుకలకు హాజరుకావాలని ఆయనకోరారు. అందరం కలిసి సంబురాలు చేసుకొందామని అద్దంకి దయాకర్ పిలుపు నిచ్చారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్, మాగంటిపై కేసు

**హైదరాబాద్ (చార్మినార్), జూన్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర లోగో నుంచి చారిత్రక చార్మినార్,కాకతీయ తోరణాన్ని తొలగించినందుకు నిరసనగా మే నెల 30వ తేదీన చారిత్రక చార్మినార్ వద్ద పోలీసుల అనుమతి లేకుండ నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెశిడెంట్ కేటీఆర్,ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్,,మాగంటి గోపీనాథ్, మాజీమంత్రి టి.రాజయ్య, చార్మినార్, బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గాల బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిలతోపాటు పలువురు నాయకులపై 158 ఐపిసి సెక్షన్ కింద చార్మినార్ పోలీసులు కేసు నమోదు చేశారు.చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం....తెలంగాణ రాష్ట్ర లోగో నుంచి చారిత్రక చార్మినార్,కాకతీయ తోరణాన్ని తొలగించినందుకు నిరసనగా మే నెల 30వ తేదీన చారిత్రక చార్మినార్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెశిడెంట్ కేటీఆర్,ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్,మాగంటి గోపీనాథ్,మాజీ మంత్రి టి.రాజయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.పోలీసుల అనుమతి లేకుండ చార్మినార్ వద్ద నిరసన వ్యక్తం చేయటంతో విలేకర్ల సమావేశం నిర్వహించినందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెశిడెంట్ కేటిఆర్,ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్,మాగంటి గోపీనాథ్,మాజీ మంత్రి టి,రాజయ్య, చార్మినార్, బహదూర్‌పుర నియోజకవర్గాల బిఆర్ఎస్ ఇంఛార్జీలతో పాటు బిఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులపై కేసు నమోదు చేశామని చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

# 'మనమే' స్ట్రాంగ్ ఎమోషనల్ మూవీ

- హీరోయిన్ కృతిశెట్టి

డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్‌మార్క్ 35వ మూవీ 'మనమే'తో హోల్సమ్ ఎంటర్‌ట్రైన్మెంట్ అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై రామ్‌సే స్డూడియోస్ ప్రొడక్షన్‌లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ ప్రమోషనల్ కంటెంట్ ట్రైమండస్ రెస్పాన్స్ హ్యూజ్ బస్‌ని క్రియేట్ చేశాయి. 'మనమే' జూన్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ కృతి శెట్టి మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.



**'మనమే'లో మీ క్యారెక్టర్ ఎలా వుండబోతోంది?**

ఇందులో నాక్యారెక్టర్ పేరు సుభద్ర. ఇప్పటివరకూ నేను చేసిన క్యారెక్టర్స్‌కి డిఫరెంట్‌గా వుంటుంది. నాకు చాలా కొత్తగా వుంటుంది. ఇప్పటి వరకూ క్యూట్, సాఫ్ట్, బబ్లీ క్యారెక్టర్స్ చేశాను. కానీ ఈ క్యారెక్టర్ చాలా స్ట్రిక్ట్‌గా వుంటుంది.

**సుభద్ర పాత్రకు మీకు పోలికలు ఉన్నాయా?**

పర్సనల్‌గా నాకు పెద్ద కోపం రాదు. పెద్దగా అరవను. చాలా కామ్‌గా వుంటాను. సుభద్ర క్యారెక్టర్ నాకు పూర్తిగా కొత్త. టీజర్‌లో బేబీ కనిపిస్తోంది.

**ఇందులో మదర్‌గా కనిపిస్తారా?**

అదీ తెలీదు. మీరు సినిమా చూపినప్పుడు తెలుస్తుంది. సినిమా చూసినప్పుడే నా క్యారెక్టర్ ఏమిటనేది పూర్తిగా తెలుస్తుంది.

**శర్వానంద్‌తో వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ ఎలా వుంది?**

శర్వానంద్ వన్‌ఆఫ్‌ది ఫైనెస్ట్ ఫెర్మార్మర్. నిన్న సినిమా చూశాను. ఆయన ప్రతి సీన్‌లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఆయన ఎక్స్‌పీరియన్స్ కనిపించింది.

**మనమేలో మ్యూజిక్ ఎలా వుంటుంది?**

హేశం అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. పాటలన్నీ ఆకట్టుకుంటాయి. టప్పా టప్పా మంచి డ్యాన్స్ నంబర్. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా కనెక్ట్ అవుతుంది.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో పని చేయడం ఎలా అనిపించింది?**

చాలా ఫ్యాషన్ వున్న ప్రొడ్యూసర్స్. లండన్‌లో వున్నప్పుడు చాలా కేర్ తీసుకున్నారు. రొటిన్ భిన్నంగా, కొత్త కంటెంట్‌తో చేసిన సినిమాలకు తెలుగు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ వుంటుంది. డిఫరెంట్ అండ్ న్యూ కంటెంట్‌తో రాబోతున్న మా సినిమాపై అందుకే పూర్తి విశ్వాసంతో వున్నా అంటున్నారు.

# కెసిఆర్ లాంచ్ చేసిన జబర్దస్త్ రాకింగ్ రాకేశ్ 'కెసిఆర్'

జబర్దస్ట్ ఫేమ్ రాకింగ్ రాకేష్ హీరోగా తెరకెక్కిన కేసీఆర్ (కేశవ చంద్ర రమావత్) సినిమాలోని తెలంగాణ తేజం పాటను బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవిష్కరించారు. గోరేటి వెంకన్న అద్భుతంగా రచించిన ఈ పాటను చరణ్ అర్జున్ కంపోజ్ చేశారు. 'పదగతులు స్వరజతులు పల్లవించిన నేల, తేనే తీయని వీణ రాగా తెలంగాణ, ద్విపద దరువు నేల,యక్ష జానపుశాల, పోతనా కవి యోగి, భాగవత స్కందాల, జయ గీతికై మోగేరా, తెలంగాణ జమ్మి కొమ్మై ఊగరా, సింగిడై పొంగిందిరా తెలంగాణ, తంగెడై పూసిందిరా' అంటూ సాగిన లిరిక్స్ పవర్‌ఫుల్, ఇన్స్‌ప్రెషనల్‌గా వున్నాయి. సింగర్ మను, కల్పన, గోరేటివెంకన్న కలిసి ఆలపించిన ఈ పాట అందరి





లో ఉత్తేజాన్ని కలిగిస్తోంది. పాట ఆవిష్కరణ సందర్భంగా సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, యాంకర్ జోర్దార్ సుజాత, సింగర్‌విహ, గీత రచయిత సంజయ్‌మహేష్‌లు, బిఆర్ఎస్ అధినేతకేసీఆర్‌ను గురించి రాకింగ్‌రాకేష్‌ను కేసిఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పాట ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ దీపకొండ దామోదర్ రావు, ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ మధుసూధన చారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ రాఘువ తదితరులు.

# గెహ్నా సిప్పీ న్యూలుక్



# నటిగా నా కల నిజమైంది -నటి శర్వారి

బాలీవుడ్‌లో రూపొందుతోన్న అతిపెద్ద ఫ్రాంచైజీల్లో భాగమైన నేటితరం నటిగా బాలీవుడ్ రైజింగ్‌స్టార్ శర్వారి అందరిదృష్టిని ఆకర్షిస్తున్నారు. దినేష్ విజన్స్ హారర్ కామెడీతో పాటు చోప్రా యష్‌రాజ్ ఫిల్మ్ యూనివర్స్ రూపొందిస్తోన్న స్పైయూనివర్స్‌లో భాగమవుతున్నారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియాభట్‌తో ఆమె స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. దినేష్ విజన్ యొక్క హారర్ కామెడీ ఫ్రాంచైజీ ముంజ్యాలో శర్వారి నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 7న రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఇండస్ట్రీలో అతి పెద్ద సినీప్రముఖులతో నేను భాగం అవుతున్నాను. నాకు అవకాశం కలిగించిన మన దర్శకులు, నిర్మాతలకు ధన్యవాదాలు. అయితే ఈ స్థాయికి చేరుకోవడానికి నేను చాలా కష్టపడ్డాను. దినేష్ విజన్ హారర్ కామెడీ యూనివర్స్‌తోపాటు ఆదిత్యచోప్రా యష్‌రాజ్ ఫిల్మ్ రూపొందిస్తోన్న స్పైథ్రిల్లర్‌లో నటించడంతో నటిగా నా కల నేరవేరింది. నేను ఇప్పటి వరకు ఓ సినిమానే చేశారు.అయితే న్యూ టాలెంట్‌ను గుర్తించటంలో ఎప్పుడూ ముందుండే ఇండస్ట్రీ నాకు ఇంత మంచి అవకాశాలను కల్పించటంపై నాకెంతో థ్రిల్లింగ్‌ఉంది. పెద్ద సంస్థలు చేస్తోన్న ఫ్రాంచైజీల్లో పెద్ద సూపర్‌స్టార్ ఉంటారు. ఇలాంటి వాటిలో నేను భాగం కావటం అనేది నేను చేసిన పనికి దొరికిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నాను అన్నారు. దేశంలోని అగ్ర దర్శకులు, నిర్మాతలు శర్వారిని తమ చిత్రాన్ని ఎంపిక చేసుకోవటం అనేది ఆమెలోని నైపుణ్యాన్ని గుర్తించిన దానికి నిదర్శనంగా చెప్పొచ్చు. శర్వారి నేటి తరానికి చెందిన స్టార్స్‌లో బెస్ట్‌గా ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు. ముంజ్యా చిత్రంతో యష్‌రాజ్ ఫిల్మ్ చేస్తోన్న స్పైయూనివర్స్ చిత్రంతో పాటు మరో మాస్టర్ ఫిల్మ్ మేకర్స్ నిఖిల్ అద్వానీ సైతం ఆయన తెరకెక్కించబోతున్న వేద చిత్రంలోనూ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శర్వారి స్పందిస్తూ నటనలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన మన నటీనటులంటే నాకెంతో ఇష్టం, గౌరవం.



# యేవమ్ చిత్రం నుంచి ర్యాంప్ సాంగ్

దర్శకుడు ప్రకాష్‌దంతులూరి. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'యేవమ్' చాందినిచౌదరి, వశిష్టసింహా, భరత్‌రాజ్, ఆశురెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్‌గోపరాజు నిర్మాతలు, ఇప్పటి వరకు ఈ చిత్రానికి సంబంధించి విడుదల చేసిన ప్రతి ప్రచార చిత్రానికి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఏది మంచి, ఏది కాదు అనే ర్యాప్ సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు, నటుడు తరుణ్‌భాస్కర్ విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ మహిళ సాధికారికతను చాటి చెప్పే నేపథ్యంలో ఈ సినిమా వుంటుంది. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంతో మినింగ్‌ఫుల్, కొత్తగా వుంటుంది. ఈ చిత్రంలో ప్రతి




పాత్రకు ఒక మార్క్‌వుంటుంది. కొత్త కంటెంట్‌తో పాటు ఎంతో డిఫరెంట్ నేరేషన్‌తో ఈ సినిమా వుంటుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది' అన్నారు. చాందిని చౌదరి, వశిష్టసింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజురమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ ఎస్‌వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తనశేషు, నీలేష్‌మండలపు, అందిస్తున్నారు. సుజనా ఆడుసుమిల్లి ఎడిటర్‌గా, రాజుపెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# శరవేగంగా 'హరి హర వీరమల్లు'

పవన్‌స్టార్ పవన్‌కళ్యాణ్ కెరీర్‌లో తొలిసారిగా హిస్టారికల్ ఎపిక్ వారియన్ మూవీ అయిన 'హరిహర వీరమల్లు'లో ఒక యోధుడి పాత్రలో కనిపించనున్నారు. దర్శకుడు జ్యోతికృష్ణ, 'హరి హర వీరమల్లు' చిత్రం యొక్క మిగిలిన షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులను క్రిష్ జాగర్లమూడి పర్యవేక్షణలో పూర్తి చేయబోతున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 17వ శతాబ్దంలో పేదల పక్షాన పోరాడిన ఒక యోధుడి కథగా రూపొందుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం కోసం, నిర్మాతలు ప్రత్యేకంగా చార్మినార్, ఎర్రకోట సహా మచిలీపట్నం ఓడరేవు వంటి భారీసెట్‌లు అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారు. ఈ సినిమా చేస్తున్నట్లు అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాదు యావత్ సినీ ప్రేమికులు సైతం చాలా ఆసక్తికరంగా ఎప్పుడెప్పుడు ఈసినిమా థియేటర్లలో వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో సినిమా యూనిట్ నుంచి ఒక కీలక ఆప్డేట్ వచ్చింది. భారతదేశంలో అత్యంత డిమాండ్ ఉన్న ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మనోజ్‌పరమహంస ఈ సినిమాకి సంబంధించిన సినిమాటోగ్రఫీ బాధ్యతలు స్వీకరించారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించే పనిలో పడ్డారు. అందులో భాగంగానే నిర్మాత ఏం రత్నం, దర్శకుడు జ్యోతి కృష్ణ పాటు ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, వివిఎక్స్ సూపర్‌వైజర్ శ్రీనివాస్‌మోహన్‌లతో మనోజ్‌పరమహంస చర్చిస్తున్న ఒక పొటోని చిత్ర యూనిట్ అధికారికంగా విడుదల చేసింది. అంతే కాదు సినిమాకి సంబంధించిన షూటింగ్ త్వరతగతిన పూర్తి చేసేందుకు కొత్త లొకేషన్ల కోసం రెక్కీ కూడా పూర్తి చేస్తోంది. సమాంతరంగా మరొకపక్క ఇప్పటి వరకు షూట్ చేసిన సినిమాకి సంబంధించి వీఎఫ్‌ఎక్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ఈ ఏడాది చివరి నాటికి హరి హర వీరమల్లు పార్ట్-1 'స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'ని విడుదల చేయడానికి టీమ్ సిద్ధమవుతోంది. హరిహర వీరమల్లు టీజర్ విడుదలైన తర్వాత సినిమా మీద అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఎప్పుడెప్పుడు సినిమా విడుదలవుతుందా, ఎప్పుడెప్పుడు ఈ విజువల్ వండర్‌ని వెండితెరపై చూస్తామా అని ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో పవన్‌కళ్యాణ్ పాటు అందాల నటి నిధిఅగర్వల్, బాబీడియోల్, సునీల్, నోరాఫతేహి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. జ్ఞానశేఖర్ వి.ఎస్.మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు.



# 'బేవార్స్ గాడు' రెండో షెడ్యూల్ పూర్తి

శ్రీ శోభా క్రియేషన్స్ పతాకంపై హర్షవర్ధన్, నిహారిక హీరో హీరోయిన్లుగా జి వి అంజనీ ప్రసాద్ స్వీయ దర్శకత్వంలో యూత్‌ఫుల్ ఎంటర్టైనర్ చిత్రం 'బేవార్స్ గాడు' ఇటీవల ఈ చిత్ర విశేషాలను తెలియజేయడానికి తెలంగాణ ఫిలింఛాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా టి.ఎఫ్ సిసి ఛైర్మన్ డా: ప్రతాని రామకృష్ణ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకుడు జి వి అంజనీ ప్రసాద్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులనే ప్రత్యక్ష దైవాలుగా భావించాలి అనే కథ అంశంతో 'బేవార్స్‌గాడు' చిత్రం చేయడం జరిగింది. చివరి షెడ్యూల్ జూన్ 9 నుండి హైదరాబాద్ పరిసర ప్రాంతాలో




చిత్రీకరణ పూర్తి అవుతుందని, కీలక పాత్రలో సుమన్ నటిస్తున్నారు. ఈ చిత్రంలో నాలుగు పాటలు, నాలుగు ఫైట్లు ఉన్నాయన్నారు. ఆర్‌కెగౌడ్ మాట్లాడుతూ, హీరో హర్షవర్ధన్ హీరోయిన్ నిహారిక కొత్తవారైనా చాలా బాగా చేశారు. చిన్న నాలుగు పాటలు, నాలుగు ఫైట్లు ఉన్నాయన్నారు. ఆర్ కె గౌడ్ మాట్లాడుతూ, హీరో హర్షవర్ధన్ హీరోయిన్ నిహారిక కొత్తవారైనా చాలా బాగా చేశారు. చిన్న సినిమాలలో ఒక మంచి పెద్ద సినిమా అవుతుందని నమ్మకం ఉంది. ఈ చిత్రంలో డాక్టర్ శ్రీధర్ ముఖ్యపాత్ర పోషించడం జరిగింది. వారికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నారు. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ, ఈ సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. ఇంకా ఆకులు రాజు సునీత రెడ్డి సుద్దాల చంద్రయ్య సీతామహాలక్ష్మి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా జవహర్‌లాల్ రాజు సంగీతం రాము.

# 'దేవకీ నందన వాసుదేవ' నుంచి జై బోలో కృష్ణ సాంగ్ రిలీజ్

మ్యూజికల్ ప్రమోషన్లలో భాగంగా సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, సూపర్‌స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా సెకెండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ' మేకర్స్ సెకండ్ సింగిల్ జై బోలో కృష్ణపాటతో ముందు కొచ్చారు. డివైన్ వైబ్స్ గల ఈ పాటని సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా విడుదల చేశారు. టైటిల్ సూచించినట్లు జై బోలో కృష్ణ జన్మాష్టమి స్పెషల్‌సాంగ్. ఇందులో హీరో తన బ్యాచ్‌తో కలిసి పండుగ సెలబ్రేట్ చేసుకోవడం అలరించింది. భీమ్స్ సిసిరోలియో ఎనర్జిటిక్ బీట్‌లలో ఆకట్టుకునే ఫుట్- ట్యాపింగ్ నంబర్‌ను స్కోర్ చేశాడు. రఘురామ్ అడ్వకేట్ రాసిన లిరిక్స్ హీరో క్యారెక్టర్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. స్వరాగ్ కీర్తన్ సూపర్బ్ సింగింగ్ తో పాటకు ఎక్స్‌ట్రా ఎనర్జీ అందించాడు. యష్‌మాస్టర్ కొరియో గ్రఫీ చేసాడు. అశోక్ గల్లా డ్యాన్స్ కూల్ అండ్ ఎలిగెంట్‌గా వుంది. విజువల్స్ వైబ్రెంట్, గ్రాండ్‌గా వున్నాయి. ఇది సినిమా ఆల్బమ్‌లోని మరో చార్ట్‌బస్టర్ సాంగ్‌కానుంది. గుణ 369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం స్పిరిచువల్ ఎలిమెంట్స్‌తో కూడిన ఫ్యామిలీ, యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్, హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం.1గా ఎన్‌ఆర్‌ఐ (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. రూరల్ ఎల్లోర్‌లో పాటు ప్రసాద్ మూరెళ్ల ఈ చిత్రానికి డీవోపీగా పనిచేస్తున్నారు. టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో చాలా గ్రాండ్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రానికి తమ్మిరాజు ఎడిటర్. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.



నటీనటులు: అశోక్‌గల్లా, వారణాసి మానస.
కథ: ప్రశాంత్‌వర్మ, దర్శకత్వం: అర్జున్ జంధ్యాల,
నిర్మాత: సోమినేని బాలకృష్ణ, బ్యానర్: లలితాంబిక ప్రొడక్షన్స్, సమర్పణ: నల్లపనేనియామిని, సంగీతం: భీమ్స్ సిసిరోలియో.

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'గం..గం..గణేశా'

ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'గం.. గం..గణేశా'. ఆనందర్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్‌సారిక హీరోయిన్స్‌గా కనిపించారు. ఈ సినిమాను హై -లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మించారు. ఉదయ్‌శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఈ రోజు థియేటర్స్‌లోకి వచ్చిన 'గం..గం..గణేశా' సినిమా అన్ని ఏరియాల నుంచి సూపర్ హిట్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ నేపథ్యంలో మూవీ టీమ్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ అనురాగ్ పర్వతనేని మాట్లాడుతూ, మా 'గం..గం. గణేశా' సినిమాను ప్రేక్షకుల మధ్యలో కూర్చుని చూశాము. మంచి రెస్పాన్స్




వస్తోంది. కామెడీ సీన్స్‌కు ఊగిపోతూ నవ్వుతున్నారు. ఫ్యామిలీస్‌తో మీడియా మిత్రులు వచ్చి సినిమా చూశారు. మా దర్శకులు ఉదయ్ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాను రూపొందించారు. అన్ని మేజర్ క్యారెక్టర్స్‌కు ఆడియెన్స్ కనెక్ట్ అవుతున్నారు. డైరెక్టర్ ఉదయ్ శెట్టి మాట్లాడుతూ, 'గం..గం.. గణేశా' సినిమాకు థియేటర్స్‌లో క్లాప్స్, విజిల్స్ వినిపిస్తున్నాయి. ప్రేక్షకుల స్పందన చూస్తుంటే హ్యాపీగా ఉంది. ఇది పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. సినిమా ఇంటర్వెల్ ట్విస్ట్, చెక్‌పోస్ట్ సీన్, క్లైమాక్‌లో రివీల్ అయ్యే ట్విస్టులు మంచి రెస్పాన్స్ వస్తోంది. నిర్మాతవంశీ కారుమంచి మాట్లాడుతూ, 'గం..గం..గణేశా' సినిమా మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనే రెస్పాన్స్ వస్తోంది. రివ్యూస్ కూడా చాలా పాజిటివ్‌గా ఉన్నాయి. వెన్నెల కిషోర్ ఆర్గాన్ డేవిడ్, ఇమ్మాన్యుయేల్ చేసిన శంకర్ క్యారెక్టర్ ఆడియెన్స్‌కు బాగా రీచ్ అయ్యింది. యాక్టర్‌కృష్ణచైతన్య మాట్లాడుతూ, 'గం..గం..గణేశా'తో మా ఉదయ్ ఫస్ట్ మూవీస్ హిట్ ఇచ్చారు. ఈ సినిమాలో ఆనంద్‌తో స్క్రీన్‌షేర్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. ఆయన పర్ఫార్మెన్స్ అదిరిపోయింది. మా చిత్రానికి విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అన్నారు. జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ, మేము మూవీ స్టార్ట్ చేసేటప్పుడు ఆనంద్ అన్న నేను అనుకున్నాం. ఈ సినిమాకు కామెడీ వర్కవుట్ అయి ఫ్యామిలీస్ వస్తే మనం సక్సెస్ కొట్టినట్లే అని ఈ రోజు మాట నిజమైంది. హీరో ఆనందర్ దేవరకొండ మాట్లాడుతూ, 'గం..గం..గణేశా' సినిమాకు మీరు ఇస్తున్న రెస్పాన్స్, సపోర్ట్‌కు థ్యాంక్స్.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన డ్రగ్స్ స్మగ్లర్లు, కొకైన్, ఎల్ఎస్‌డి జప్తు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ఆగడం లేదు. స్మగ్లర్ల భరతం పట్టేందుకు పోలీసు, అబ్కారీ శాఖతో పాటు కేంద్ర విభాగాలు వరుసగా దాడులు చేస్తున్నా కొత్త నేరగాళ్లు వస్తూనే వుండగా పాత నేరగాళ్లు తిరిగి ఇదే దందా సాగిస్తూనే వున్నారు. ఈ క్రమంలో ఒక నైజీరియన్ సహా తెలంగాణకు చెందిన మరో స్మగ్లర్ టాస్క్‌ఫోర్స్‌కు చిక్కారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి కొకైన్ సహా ఎల్ఎస్‌డి డ్రగ్స్‌ను పెద్ద మొత్తంలో జప్తు చేశారు. దీనికి సంబంధించిన వి వరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ శనివారం మీడియాకు వెల్లడించారు. భువనగిరికి చెందిన లక్ష్మీపతి అలియాస్ లక్కీ (28) ఓ అంతరాష్ట్ర నేరగాడు. ఇంత కు ముందు ఇతను పలుమార్లు మాదకద్రవ్యాలు అమ్ముతూ పోలీసులతో పాటు అబ్కారీ విభాగం పోలీసులకు చిక్కాడు. ఈ క్రమంలో జైలుకు వెళ్లడం, బెయిలుపై బ యటకు వచ్చి మళ్లీ నేరాలు చేయడం అలవాటుగా మార్చుకున్నాడు. బిటెక్ చదువును మధ్యలో మానేసిన ఇతను మొదట గంజాయికి బానిసగా మారి ఆ తరువాత స మ్మగ్లర్‌గా మారాడు. ఎపిలోని అరకులో తనకు పరి చయం వున్న గంజాయి స్మగ్లర్ నుంచి తక్కువ ధరకు కొని దానిని హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు అమ్ముతున్నాడు.



డ్రగ్స్ స్మగ్లర్ల నుంచి జప్తు చేసిన ఎల్ఎస్‌డి, కొకైన్‌ను మీడియాకు చూపుతున్న టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్. చిత్రంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాస్ రావు కూడా ఉన్నారు.

ఈ క్రమంలోనే ఇతను బడా స్మగ్లర్‌గా మారి గోవాతో పాటు ముంబాయిలో విదేశీ స్మగ్లర్లతో పరిచయం పెంచుకుని ఎల్ఎస్‌డి తరహా మాదకద్రవ్యాలను స్మగ్లింగ్ చేయ సాగాడు. ఈ క్రమంలో ఇతను ముంబాయి నుంచి తాజాగా లక్షా 30 వేల రూపాయల విలువ చేసే 43 ఎల్ఎస్‌బి బ్లాట్లు (చిన్నపాటి బాటిళ్లు) కొన్నాడు. వీటిని హై దరాబాద్‌లో దాచివుంచగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం రాత్రి దాడిచేసి ప ట్టుకున్నారు. ఈ సందర్భంగా లక్కి వద్ద 43 ఎల్ఎస్‌డి బ్లాట్లను, ఒక సెల్‌ఫోన్, కియా కారును జప్తు చేశారు. కాగా లక్కీపై ఇంతకు ముందు ఎపిలో ఒక కేసు తెలం గాణలో ఐదు కేసులు వున్నాయి. ఇవన్నీ మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు సంబంధించినవే కావడం గమనార్హం.

**నైజీరియన్ అరెస్టు కొకైన్ జప్తు:** కాగా మరో ఘటనలో ఫిలింనగర్ ప్రాంతంలో నైజీరియన్ స్మగ్లర్‌ను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్దనుంచి నాలుగు లక్షల రూపాయల విలువచేసే 16గ్రాముల కొకైన్‌తో పాటు 20 వేల రూపాయల నగదు, ఒక కారు, రెండు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. నైజీరియాకు చెందిన ఒకారో కాస్మోస్ రాంసే అలియాస్ ఆండి (38) కొంతకాలంగా షేక్‌పేట్‌లో వుంటూ డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నాడు. ఇంతకు ముందు ఇతను గోల్కొండ పరిధిలో డ్రగ్స్ అమ్ముతూ రెండుసార్లు పట్టుబడ్డాడు. 2018లో భా రత్‌కు బిజినెస్ వీసాపై వచ్చిన ఇతను గడువు ముగిసినా భారత్‌లో అక్రమంగా వుంటూ డ్రగ్స్ దందాలు చేయసాగాడు. ఈ క్రమం లో 2016లో ఒకసారి 2018లో మ రోసారి ఇతను గోల్కొండ పరిధిలో ఒకసారి డ్రగ్స్ కేసులో పోలీసులకు దొరికిపోయాడు. రెండుసార్లు మాద కద్రవ్యాల కేసులో అరెస్టయిన ఇతనిపై పోలీసుల నిఘా వున్నా కూడా ఇతను తన దందాలు మాన లేదు. తాజాగా ఇతను నైజీరియాకే చెందిన తన స్నేహితుడు ఒబాసి నుంచి కొకైన్‌ను కొనుగోలు చేసి దానిని హైదరాబాద్‌లో విక్రయించేందుకు రెడీ అవుతుండగా దీనిపై పక్కా సమాచారం అం దుకున్న హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫిలింనగర్ పోలీ సులు శుక్రవారం రాత్రి దాడిచేసి పట్టుకున్నారు. ఈసందర్భంగా ఇతని వద్ద 16 గ్రాముల కొకైన్‌ను, కారును, రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి సిఎండి బలరామ్‌కు ప్రతిభ అవార్డు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సిఎండి ఎన్ బలరామ్‌కు జాతీయ స్థాయి అవార్డు లభించింది. ఇండియన్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ (ట్రిపుల్ ఐఐ) ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సెలెన్స్-2024 అవార్డును ప్రకటించింది. ఉత్తరాఖండ్‌లోని ముస్సోరిలో రాత్రి జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సిఎండి తరపున సింగరేణి ఆపరేషన్స్ విభాగం డైరక్టర్ ఎన్‌వికె శ్రీనివాస్ ఈ అవార్డును స్వీకరించారు. కాగా బలరామ్ సింగరేణి సిఎండిగా బాధ్యతలు స్వీకరించిన తదుపరి ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. దీంతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి, రవాణా చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది.

ఇదే సమయంలో 35,700 కోట్ల రూపాయల లావాదేవీలు నిర్వహించింది. ఈ నేప థ్యంలో సిఎండి బలరామ్‌కు ఫెర్ఫార్మెన్స్ ఎక్సెలెన్స్ అవార్డు దక్కింది.

# సింగరేణి మెడికల్ బోర్డులో అవకతవకలు

## ఫైళ్లను పరిశీలించిన విచారణ బృందం

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌కు చెందిన మెడికల్ బోర్డులో అవకత వకలు కలకలాన్ని సృష్టిస్తున్నాయి. ఫిట్‌నెస్ తది తర వాటికి సంబంధించి అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపధ్యంలో వీటికి సంబంధించి కొత్తగూడెంలోని ప్రధాన ఆసు పత్రిలో విచారణ బృందం తనిఖీ చేస్తున్నట్లు తెలి యవచ్చింది. ఇటీవల సిఎండిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్ బలరాం సింగరేణి కాలరీస్ మెడికల్ బోర్డులో జరిగిన అక్రమాలపై ఇప్పటికే ఏసీబీ అడిషనల్ డిజీపీ సివి ఆనంద్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపధ్యంలో ఈ అక్రమాలపై విచారణ బృందం దర్యాప్తు వేగవంతం చేసింది. తాజాగా కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రులు, ప్రధాన కార్యాలయంలో విచారణ జరిపారు. కీలకమైన దస్త్రాలను పరిశీలించారు.

మరోవైపు గతంలో మెడికల్ బోర్డుకు అన్ ఫిట్ అయిన సింగరేణి ఉద్యోగుల నుండి వివరాలను సేకరిస్తున్నారు. వీరంతా అన్ ఫిట్ ఎలా అయ్యారు, ఇందులో ఏమైనా పైరవీలకు అవకాశం కలిగిందా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. ఇల్లందు, మణుగూరు, కొత్తగూడెం ఏరియాలో కొంత మందిని విచారించినట్లు సమాచారం.

# తెలంగాణలో రుణ మాఫీపై మహారాష్ట్రలో అధ్యయనం

## రెండు రోజులు పర్యటించిన ఆర్థిక, వ్యవసాయ అధికారులు

**హైదరాబాద్, జూన్1, ప్రభాతవార్త:** తెలంగాణలో 2లక్షల రూపాయల వరకూ వ్యవసాయ రుణాలను ఏక కాలంలో మాఫీ చేసేందుకు రాష్ట్ర సర్కార్ కసరత్తు చేస్తోంది. ఏక కాలంలో రుణ మాఫీ సాధ్యాసాధ్యాలు, నిధుల సమీకరణకు ఉన్న అవకాశాలు తదితర మార్గాలను అన్వేషిస్తోంది. ఈ నేపధ్యంలోనే ఇతర రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అమలు చేసిన రుణ మాఫీ విధి విధానాలను పరిశీలిస్తోంది. ఇందుకు రాష్ట్ర ఆర్థిక, వ్యవసాయ శాఖలకు చెందిన ఇరువురు అధికారులు మహారాష్ట్రలో రెండు రోజుల పాటు పర్యటించి అక్కడి ప్రభుత్వం అమలు చేసిన రుణ మాఫీ విధివిధానాలను అధ్యయనం చేశారు. 2019 సంవత్సరంలో మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడ ఏక కాలంలో 2 లక్షల రూపాయల లోపు వ్యవసాయ రుణాలను రద్దు చేసింది. ఇందుకు అక్కడి ప్రభుత్వం 20,109 కోట్ల రూపాయలను సమీకరించి ఆ సొమ్ముతో రుణ మాఫీని పూర్తి చేసింది. దీంతో ఇంత బారీగా రుణాలు ఏ విధంగా సేకరించిందనే వాటి వివరాలను సేకరించారు. రుణ మాఫీకి అవసరమైన నిధులను ఏ విధంగా సమీకరించుకుంది, అలాగే తెచ్చిన అప్పులు ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌బిఎం) పరిధిలోకి రాకుండా ఉండే అవకాశాలను పరిశీలించారు. ముంబైలో మహారాష్ట్ర అధికారులతో సమావేశమై అక్కడి అనురించిన విధివిధానాల వివరాలను తెలుసుకున్నారు.

# అప్పులు తీర్చ లేక ఇద్దరు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** వ్యవసాయం కలిసి రాక, నష్టాల పాలై చేసిన అప్పులు తీర్చే మార్గం లేక రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాలకు చెందిన ఇరువురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. నల్లగొండ, మెదక్ జిల్లాల్లో ఈ సంఘటనలు చోటు చేసుకున్నాయి. స్థానికుల కథనం ప్రకారం మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం రజాక్‌పల్లి గ్రామానికి చెందిన స్వామికి ఎకరంన్నర వ్యవసాయ భూమి ఉంది. వ్యవసాయం నిమిత్తం స్థానికంగా కొందరి వద్ద 2 లక్షల రూపాయల వరక అప్పులు తీసుకొచ్చారు. అయితే రెండేళ్లుగా ఆశించిన దిగుబడి రాక తెచ్చిన అప్పులు, వాటికి అయ్యే వడ్డీలు పెరిపోయి అవి తీర్చేమార్గం లేక తీవ్రమనస్థాపానికి గురయ్యారు. దీంతో పాత ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అలాగే నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం బీమారం గ్రామానికి చెందిన అవిరెండ్ల ఉపేందర్ తనకున్న అరకరం తో పాటు, మరో 8ఎకరాలు కౌలుకు తీసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆశించిన మేర దిగుబడులు రాకపోవడంతో అప్పటికే చేసిన అప్పులు భారీగా పెరిగిపోయాయి. పంటలు దెబ్బతిని చేసిన అప్పులు ఎలా తీర్చాలనే మనస్థాపం చేసి పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు.

# మరో రూ.2 వేల కోట్ల రుణం

## ఇప్పటికే రెండు నెలల్లో చేసిన అప్పు రూ.8,000 కోట్లు

**హైదరాబాద్, జూన్1, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మరో 2,000 కోట్ల రూపాయల మేర రుణం చేస్తోంది. ఇందుకు గాను రాష్ట్ర సర్కార్ బాండ్లను బహిరంగ మార్కెట్‌లో వేలం వేయడం ద్వారా సమీకరించుకోనుంది. ఈ నెల 4వ తేదీన ఈ మొత్తాన్ని సేకరించనుంది. ఈ మేరకు ఆర్థిక శాఖ రిజర్వ్ బ్యాంకు ద్వారా బాండ్లను జారీ చేసింది. ఈ 2,000 కోట్ల రూపాయల్లో 1,000 కోట్ల రూపాయలకు సంబంధించిన విలువైన బాండ్లను 16 ఏళ్ల కాలానికి, మరో 1,000 కోట్ల రూపాయల విలువ కలిగిన బాండ్లను 19 సంవత్సరాల కాలానికి విడుదల చేసింది. ఈ నెల 4వ తేదీన బహిరంగ మార్కెట్‌లో రిజర్వ్ బ్యాంక్ వేలం వేయనుంది. ఈ వేలంలో బాండ్ల తనఖా తర్వాత రాష్ట్ర ఖజానాకు 2వేల కోట్ల రూపాయలు చేరనున్నాయి. కాగా ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన ఏప్రిల్ నుండి మే నెలాఖరు వరకూ ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టడం ద్వారా 8,000కోట్ల రూపాయలను అప్పుచేసింది. ప్రస్తుత జూన్ నెలలో తీసుకుంటున్న ఈ 2,000 కోట్ల రూపాయలతో ఈ ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న అప్పు 10,000కోట్ల రూపాయలకు చేరుకోనుంది.

ఈ 2024-25 ఆర్థికసంవత్సరంలో మొత్తం అప్పు 59,625.21 కోట్ల రూపాయల మేర తీసుకోనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వార్షికబడ్జెట్ అంచనాల్లో వెల్లడించింది.

## ఎపిలో అధికార పార్టీ, విపక్ష కూటమి

# సమ ఉజ్జీ పోటీ!

**విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఫలితాలపై ముందస్తు అంచనాలు (ఎగ్జిట్‌పోల్స్) వెలవడ్డాయి. ఈ ఫలితాలు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోరు నువ్వా? నేనా ! అన్నట్లుగా సాగినట్లు ఈ ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేసాయి. ఈ ఉత్కంఠ పోరులో మేజార్టీ అంచనా సంస్థలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీ పార్టీ అధికారం లోకి వస్తుందని అభిప్రాయ పడ్డాయి. మరి కొన్ని సంస్థలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి పూర్తి అవకాశాలున్నట్లు వెల్లడిం చాయి. మేజారిటీ సంస్థలు ఈ ఎన్నికలో 52 నుంచి 56 శాతం మహిళా ఓటర్లు అధికార వైకాం గ్రెస్‌కు ఓటు వేసినట్లు వెల్లడిం చాయి. 50 నుంచి 51.5శాతం వరకు పురుషులు టిడిపికి మద్దతుగా నిలిపినట్లు తెలిపాయి. ఇదే సందర్భంలో లోక్‌సభ నియోజక వర్గాల్లో ఎన్డీఏ కూటమి, వైకాంగ్రెస్ పార్టీ పోటాపోటీగా ఎంపి స్థానాలు సాధిస్తాయని స్పష్టం చేసాయి. సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలనతో విప్లవా త్మక మార్పులు తెచ్చిన సిఎం జగన్ ప్రభుత్వానికి జైకొట్టారని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తుంటే, ల్యాండ్ టైలింగ్ యాక్ట్, ఉద్యోగులు నిరసనగా, ప్రధాని నరేంద్రమోడీ ఇమేజ్ టిడిపి (ఎన్డీఏ కూటమి)కి లాభించే దిశలో ఉన్నాయని కొందరం టున్నారు. కౌంటింగ్ రోజు మాత్ర మే ఈ అంచనాలు ఎంత వరకు ఫలిస్తాయో వెల్లడవు తుంది. ఇక ఎగ్జిట్ పోల్స్‌కు సంబంధించి ప్రజలు ఎక్కువ ఆసక్తి కన్పరిచిన ఆరా మస్తాన్ సంస్థ మాత్రం ఎపిలో తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పింది. ఈ సంస్థ వైకాంగ్రెస్ మరో సారి అధికారంలోకి వస్తుందని అసెంబ్లీ స్థానాల్లో 94 నుంచి 104 స్థానాల్లో గెలవబోతుందని తెలిపింది. 13-15 నుంచి లోక్‌సభ స్థానాల్లో వైకాంగ్రెస్ గెలుస్తుందని తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు డిపాజిట్లు రావనే విషయాన్ని స్పష్టం చేసింది. ఎపి అసెంబ్లీ ఎన్నికల్లో వైకాంగ్రెస్‌పార్టీ 98 నుంచి 116 వరకు,. టీడీపీ 59-77 వరకు సీట్లు వస్తాయని ఆత్మసాక్షి సంస్థ అంచనా వేసింది. వైకాంగ్రెస్‌కు 117 నుంచి 120, టిడిపికి 46 నుంచి 50 సీట్లు దక్కవచ్చని రెస్ సంస్థ తెలిపింది. ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలకు, 25 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలో అధికార వైకాంగ్రెస్ పార్టీ ఒంటరిగా, టిడిపి, జనసేన. బిజెపి కూటమిగా. కాంగ్రెస్. సిపిఐ, సిపిఎం కూటమిగా పోటీ చేసాయి. కుప్పం నుంచి టిడిపి అధినేత చంద్రబాబు, పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్, పులివెందుల నుంచి సిఎం జగన్ పోటీ చేసారు. ఈ ముగ్గురు మంచి మేజార్టీతో గెలుస్తున్నట్లు అంచనా సంస్థలు వెల్లడించాయి.

| సంస్థ | వైఎస్సార్సీ | విపక్ష కూటమి |
|---|---|---|
| ఆపరేషన్ చాణక్య | 95-102 | 64-68 |
| చాణక్య పార్థదాస్ | 110-120 | 55-65 |
| పోల్ స్ట్రాటజీ గ్రూప్ | 115-125 | 50- 60 |
| జన్‌మత్ | 95-103 | 67-75 |
| ఎబిపి-సీ ఓటరు | 97-108 | 67- 78 |
| పయనీర్ సంస్థ | 31 | 144 |
| పీపుల్స్ పల్స్ | 45- 60 | 111-135 |

**స్పష్టత ఇవ్వని ఎగ్జిట్ పోల్స్**

**వైఎస్సార్సీకి కొన్ని సంస్థలు అగ్రస్థానం ఇస్తే, టిడిపి కూటమికి మెజారిటీ మరికొన్ని**

**మహిళా ఓట్లు అధికశాతం అధికార పార్టీకే పడ్డాయంటున్న ఎగ్జిట్ పోల్స్**

**విపక్షంలో చంద్రబాబు, పవన్ గెలుపు ఖాయం**

# రష్యాపైకి అమెరికా తయారీ ఆయుధాలు

## ఖర్కివ్ వరకు ఆంక్షల పాక్షిక సడలింపు

## బైడెన్ నిర్ణయంతో ఉక్రెయిన్‌కు ఊరట



**వాషింగ్టన్, జూన్ 1:** ఖర్కివ్ ప్రాంతాన్ని కాపాడుకునే ప్రయత్నంలో రష్యా భూభాగంలోకి 'అమెరికా తయారీ ఆయుధాలు' వినియోగించేందుకు ఉక్రెయిన్‌ను అనుమతించాలని అగ్రరాజ్య అధ్యక్షుడు జో బైడెన్ నిర్ణయించారు. ఇదివరకు విధించిన మౌఖిక ఆంక్షలను ఈ మేరకు పాక్షికంగా సడలించారు. ఈ విషయాన్ని అమెరికా అధికార వర్గాలు వెల్లడించాయి. తాము సమకూర్చిన దీర్ఘశ్రేణి క్షిపణులను, ఇతర ఆయుధాలను రష్యా భూభాగం లోపల దాడులకు ఉక్రెయిన్ ఉపయోగించరాదనే విధానంలో ఎలాంటి మార్పు లేదని, ప్రస్తుత సడలింపు ఖర్కివ్ వరకేనని స్పష్టం చేశాయి. ఆ ప్రాంతంలో రష్యా దళాలు దాడికి దిగినా, అలాంటి సన్నాహాల్లో ఉన్నా, వాటిని ఎదు ర్కొనేందుకు మాత్రం తాము సరఫరా చేసిన ఆయుధాలను వాడుకోవచ్చని వివరించాయి. ఉక్రెయిన్‌లో రెండో పెద్ద నగరమైన ఖర్కివ్.. రష్యా సరిహద్దుకు కేవలం 20 కి.మీ. దూరంలో ఉంటుంది. రష్యా దాడుల నుంచి దీనిని కాపాడుకునేందుకు అమెరికా ఆయుధా లను వాడేలా అనుమతివ్వాలని ఉక్రెయిన్ అధికారులు పలుమార్లు విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇటీవల కీవ్‌కు వెళ్లినప్పుడు కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ దీనిపై ప్రత్యేకంగా అభ్యర్థించారు. బ్లింకెన్ ఆ సందేశాన్ని బైడెన్‌కు చేరవేయడంతో మార్గం సుగమమైంది. 2022 ఫిబ్రవరిలో యుద్ధం మొదలైనా ఇప్పటివరకు తమ ఆయుధాలను రష్యాపై ఉపయోగించడానికి అమెరికా అంగీకరించలేదు. వీటికి అనుమతిస్తే రష్యాను రెచ్చగొట్టినట్లయి, యుద్ధం మరింత విస్తృతమవుతుందని అగ్రరాజ్యం ఉద్దేశం. ఇతర దేశాల నుంచి కూడా సూచనలు రావడంతో ఇప్పుడు వైఖరి మార్చుకుంది. అమెరికా తాజా నిర్ణయం దరిమిలా జర్మనీ కూడా తమ ఆయుధాలను రష్యాపై వినియో గించడానికి ఉక్రెయిన్‌ను అనుమతించింది. ఖర్కివ్‌లోని ఒక అపార్ట్‌మెంట్ సముదాయంపై రష్యా జరిపిన బాలిస్టిక్ క్షిపణి దాడుల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. సహాయక చర్యలు చేపట్టడానికి వెళ్లిన వారిపైనా దాడి కొనసాగింది. పాశ్చాత్య దేశాల ఆయుధాలను ఉపయోగించి రష్యాపైకి ఉక్రెయిన్ దాడులు చేయాలని కొన్ని నాటో దేశాలు చేస్తున్న ప్రతిపాదనను హంగరీ వ్యతిరేకించింది. ఈ ప్రతిపాదనలు ఐరోపాను విధ్వంసం వైపు తీసుకు వెళ్తాయని అభిప్రాయపడింది.

# కరీంనగర్‌లో 70 కిలోల గంజాయి పట్టివేత:ముగ్గురిపై కేసు నమోదు

**కరీంనగర్, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో 70 కిలోల గంజాయి తరలిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. శనివారం కరీంనగర్ శివారు బైపాస్ రోడ్డు కేబుల్ బ్రిడ్జి సమీపంలో వన్ టౌన్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో ఏపీ 31బీహెచ్ 2925 నెంబర్ గల స్విఫ్ట్‌కారులో 70 కిలోల గంజాయిని గుర్తించినట్లు కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ తెలిపారు. నగర శివారులోని పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సిఫ్ట్ కారులో ప్రయాణిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిచ్చిన సమాధానం స్పష్టంగా లేకపోవడంతో క్షుణ్ణంగా తనిఖీ చేయగా గంజాయి పెద్ద ఎత్తున తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. గంజాయిని కారు వెనుక సీట్ కింద దాచి ఉంచి రవాణా చేస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. కారులో ఉన్న ముగ్గురి నిందితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా



ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలి స్తున్నట్లు తెలిపారన్నారు. నిందితుల్లో ఇద్దరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు కాగా ఒకరు మహారాష్ట్రకు చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. ముగ్గురు నిందితుల్లో విశాఖ జిల్లా కొమ్మాదికి చెందిన సెరకనం రామకృష్ణ, కాకినాడ జిల్లా కిర్లం పూడికి చెందిన దొడ్డి మణికంఠ, మహారాష్ట్ర జిల్లా పబ్బని బీమ్‌నగరఖు చెందిన ధర్మేంద్రకుమార్ అలియాస్ అన్నారీలుగా గుర్తించి వారిపై ఎన్‌డీ పీఎస్ యాక్ట్ 1985 ప్రకారం 8(సీ)ఆర్/డబ్ల్యూ 20(బీ)(ఐఐ)(సీ) సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ గంజాయి పట్టివేతకు కృషి చేసిన 1టౌన్ ఇన్స్‌పెక్టర్ సరిలాల్, ఎస్సై స్వామితో పాటు సిబ్బందిని టౌన్ ఏసీపీ అభినందించారు.

# కొండగట్టు అంజన్న జయంతికి పోటెత్తిన భక్తులు

## అర్థరాత్రి నుంచి దీక్షల విరమణ

## అంజన్న దర్శనానికి 4 గంటలు పైనే

## ఆదివారం సాయంత్రం వరకు రద్దీకొనసాగే ఛాన్స్





**మల్యాల (జగిత్యాల జిల్లా), ప్రభాతవార్త:** రామ లక్ష్మణ జానకి..జై బోలోహనుమాన్‌కి... నామ స్మరణలతో శనివారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం మార్మోగింది. పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టులో గత నెల 30 నుండి ఉత్సవాలు ఘనంగా జరుగుతుండగా శనివారం స్వామివారి జయంతికి రాష్ట్ర నలుమూలల దీక్షలు స్వీకరించిన భక్తులతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా స్వామివారి దీక్షలు చేపట్టి కొండగట్టులో మాల విరమణకు దీక్ష పరులు కాలి నడకన నెత్తిన ఇరుముడులతో కొండగట్టుకు వేలాదిగా చేరుకున్నారు. శుక్రవారం రాత్రి నుండి కొండగట్టు అంజన్న క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలన్ని భక్తుల రద్దీతో కాషాయవర్ణంగా మారింది. అంతేకా కుండా స్వామివారి జయంతి సందర్భంగా శనివారం కలిసిరావడంతో దీక్షాస్వాములతో పాటు సాధారణ భక్తుల సంఖ్య కూడా మరింత పెరగ డంతో ఆలయంలో స్వామివారి దర్శనానికి నాలు గుగంటలు పట్టింది. ప్రత్యేక దర్శనాలు, సాధారణ దర్శనాలు కూడా విఐపిల రాకతో మరింత ఆల స్యం కావడంతో భక్తులు క్యూలైన్‌లలో గంటల తరబడి నిలబడ్డారు. ఆలయంలో ప్రము ఖులు వస్తున్నారని, పలుమార్లు ప్రధానగోపురం గేట్లు తెరవడం, మూయడం, వారికి ప్రత్యేకదర్శనాలు కల్పించడంతో భక్తులు గందరగోళానికి గురికాగా అప్పటికే క్యూలైన్‌లో గంటలకొద్ది వేచి చూస్తున్న భక్తులు అసహనానికి గురయ్యారు.

**యాగశాల నుండి ఆలయానికి చేరిన ఉత్సవ మూర్తులు:** ఉత్సవ మూర్తులను యాగశాల నుండి భక్తులతో ఊరేగింపుగా ఆలయంలోకి తరలించారు. అనంతరం ఆరాధన, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, అమ్మవారికి కుంకుమార్చన, ఒడిబియ్యం, సహస్రదీప అలంకరణ, గరుడ వాహనసేవ, కంకణద్వాసన, మంత్రపుష్పం, మహాద్వార్ ఆశీర్వాదం, సామూహిక భజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

**ఆలయంలో కొనసాగుతున్న రద్దీ:** శనివారం జయంతి అయినప్పటికి ఆదివారం సాయంత్రం వరకు కూడా భక్తుల రద్దీకొనసాగే అవకాశం ఉందని భావిస్తున్నారు. జయంతి ఉత్సవాల సందర్భంగా కొండగట్టు ఆలయంలో వివిధ ఆర్జిత సేవలను నిలిపివేసి తిరిగి ఈనెల 2న కొనసాగిస్తామని అధికారులు పేర్కొన్నప్పటికి భక్తుల రద్దీ దృష్ట్యా మరోక రోజువాయిదా వేస్తున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఆర్జిత సేవలను ఈనెల 3నుండి అమలులోకి తీసుకోస్తామని తెలిపారు.

# పవన్‌కల్యాణ్ గెలవాలని తిరుమలకు మోకాళ్లపై తూ.గో జిల్లా అభిమాని





**తిరుమల, జూన్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు ఈనెల 4న వెల్లడి కానున్న నేపధ్యంలో పిఠాపురం నుండి పోటీ చేసిన సినీనటుడు పవన్‌కల్యాన్ గెలవాలని వేడుకుంటూ ఓ అభిమాన మహిళ మోకాళ్ళపై మెట్లెక్కింది. తూర్పుగోదావరిజిల్లాకు చెందిన పసుపులేటి దుర్గా రామలక్ష్మి అలిపిరి మెట్లదారిలో తిరుమలకు మోకాళ్ళపై నడిచింది. ఏకంగా 450మెట్లెక్కింది. పవన్‌కల్యాన్‌పై అభిమానంతోనే ఇలా మొక్కుకున్నానని తెలిపింది. ఈ ఎన్నికల్లో జనసేనాని గెలవాలని, పార్టీలతో సంబంధం లేదన్నారు.

# వరల్డ్ కప్‌లో యువ ఆటగాళ్ల హవా



## ఈ ప్లేయర్లపైనే స్పెషల్ ఫోకస్

**న్యూఢిల్లీ:** ఐసిసి టి-20 వరల్డ్ కప్-2024 మరికొద్ది గంటల్లో ప్రారంభమవుతోంది. ఈ టోర్నీలో యంగ్ ప్లేయర్ల హవా కనిపించనుంది. ఈ ప్రపంచ కప్‌లో పాల్గొనే ఆయా దేశాల్లోని పలువురు యువ ఆటగాళ్లపై ప్రత్యేక దృష్టి ఉండనుంది. ఈ విధంగానే ఇప్పటి వరకూ జరిగిన టి20 వరల్డ్ కప్ 8 ఎడిషన్లలో పలువురు యువ ప్లేయర్లు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. అటువంటి వారిలో ఇప్పటి స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బాబర్ అజామ్, కర్లోస్ బ్రాత్ వంటి వారు ఉన్నారు. ఇలా ప్రతీ ఎడిషన్లలో ఆయా దేశాల జట్ల నుండి పాల్గొనే యంగ్ ఆటగాళ్లు ప్రపంచానికి పరిచయం కావడంతో ఇప్పుడు అందరి చూపు వారిపైనే ఉంది. అటువంటి వారిలో టీమిండియాకు చెందిన యశస్వీ జైస్వాల్ ఒకడు. ఈ 21 ఏళ్ల యంగ్ బ్యాటర్ తన కెరీర్‌లో తొలి టి20 ప్రపంచ కప్ కోసం భారత్ జట్టు తరపున ఆడనున్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేసే అవకాశం దాదాపు జైస్వాల్‌కే దక్కే అవకాశం ఉంది. గత ఏడాది ఐపిఎల్‌లో రాణించిన జైశ్వాల్‌కు టీమిండియా తరపున అరంగేట్రం చేసే ఛాన్స్ వచ్చింది. దీంతో అంతర్జాతీయ టి20ల్లో 16 ఇన్నింగ్స్‌లో 502 పరుగులు చేశాడు.

కాగా ఐపిఎల్-2024లోనూ 435 పరుగులతో అదరగొట్టిన ఈ యువ ప్లేయర్ ప్రపంచ కప్‌లోనూ రాణిస్తే భారత్‌కు మంచి ఆరంభాలు దక్కుతాని క్రీడాభిమానుల అభిప్రాయం. ఇక 25 ఏండ్ల ఇంగ్లండ్ ఆల్ రౌండర్ విల్ జాక్స్ ఒక్కసారి క్రీజులో కుదురు కుంటే విధ్వంసం సృష్టించగలడు. ఇటీవల ముగిసిన ఐపిఎల్ 2024లో గుజరాత్‌తో మ్యాచ్‌లో సాధించిన సెంచరీయే అందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు ప్రాతినిధ్యం వహించిన జాక్స్ ఈ మ్యాచ్‌లో 50 నుండి 100 పరుగుల మార్క్ అందుకోవడానికి కేవలం 10 బంతులు మాత్రమే తీసుకున్నాడు. దీంతో ఒక్కసారిగా జాక్స్ పైనే అందరి దృష్టి పడింది. ఈ వరల్డ్ కప్‌లోనూ ఇంగ్లండ్ ఈ యంగ్ ఆల్ రౌండర్ మీదే ఆశలు పెట్టుకుంది. అలాగే మరో దక్షిణాఫ్రికా యంగ్ ప్లేయర్ స్టబ్స్ అంతర్జాతీయ క్రికెట్‌లో పెద్దగా ఇంపాక్ట్ చూపలేదు. అయితే తాజాగా ముసిగిన ఐపిఎల్‌లో మాత్రం స్టబ్స్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు మిడిలార్డర్‌లో బలంగా నిలిచాడు. 13 ఇన్నింగ్స్‌లో 378 పరుగులు చేసి తన సత్తా ఏంటో చూపించాడు. దీంతో దక్షిణాఫ్రికా ఈ యువ ప్లేయర్‌ను ప్రపంచ కప్‌కు ఎంపికచేసింది. ఇక ఐపిఎల్ ఫామ్ కొనసాగిస్తే సఫారీలకు ఛేజింగ్‌లో కీలక ప్లేయర్‌గా మారే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా యూత్ ప్లేయర్ గ్రీన్ ఇప్పటి వరకూ అంతర్జాతీయంగా టి20లో పెద్దగా రాణించ లేదు. కానీ ఐపిఎల్-2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ఆడిన గ్రీన్ 255 పరుగులు చేసి అందరి దృష్టి ఆకర్షించాడు. దూకుడైన బ్యాటింగ్‌తో పాటు, బౌలింగ్ చేయగల సత్తా, నైపుణ్యం ఉండటం గ్రీన్‌కు కలిసొచ్చే అంశం. ఈ కారణంగానే గ్రీన్ ఆస్ట్రేలియా జట్టుకు ప్రపంచ కప్ టోర్నీకి ఎంపికయ్యాడు. ఒక వేళ తుది జట్టులోస్థానం దక్కితే పవర్ ప్లేలో గ్రీన్ ఇంపాక్ట్ చూపించే ఛాన్స్ ఉంది.



## దక్షిణాఫ్రికాతో టీమిండియా ఢీ

### సిరీస్ మ్యాచ్‌లకై భారత్ మహిళా జట్టు ఎంపిక

### ఈ నెల 16 నుండి జులై 9 వరకూ బెంగళూరు, చెన్నైలో మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో ఆల్ ఫార్మాట్ సిరీస్ మ్యాచ్‌ల కోసం భారత్ మహిళా జట్టును భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఎంపిక చేసింది. ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభమై జూలై 9వ తేదీతో ముగియనున్నాయి. వన్ డే మూడు సిరీస్‌లు జూన్ 16, 19, 23 తేదీల్లో బెంగుళూరులోను, 28న చెన్నైలో ఒకే టెస్ట్ మ్యాచ్, జూలై 5, 7, 9 తేదీల్లో టీ 20 మూడు సిరీస్‌ల మ్యాచ్‌లు చెన్నైలో జరగనున్నాయి. ఈ మేరకు జట్టు వివరాలను ప్రకటించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ మూడు ఫార్మాట్లలో టీమ్ ఇండియాకు నాయకత్వం వహిస్తుంది. స్మృతి మంధాన డిప్యూటీగా ఉంటుంది. జెమియా రోడ్రిగ్స్, ఫాస్ట్ బౌలర్ పూజా వస్త్రాకర్ టీమ్ ఇండియా మూడు స్క్వాడ్‌లలో భాగంగా ఉన్నారు. అయితే వీరిద్దరి ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ దక్షిణాఫ్రికా పర్యటన మూడు మ్యాచ్‌ల వన్ డే ఇంటర్నేషనల్ సిరీస్‌తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత రెండు జట్ల మధ్య ఒక టెస్ట్ మ్యాచ్ కూడా జరుగుతుంది. వన్డే సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లు 2022-2025 ఐసిసి మహిళల ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఉన్నాయి. ఆతిథ్య భారత్‌తో పాటు, ఛాంపియన్‌షిప్‌లోని టాప్ 5 జట్లు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మహిళా క్రికెట్ ప్రపంచ కప్-2025కు నేరుగా అర్హత సాధిస్తాయి. ఈ పర్యటన మూడు మ్యాచ్‌ల టి 20తో సిరీస్‌తో ముగుస్తుంది. వన్డే సిరీస్‌కు ముందు జూన్ 13న బెంగుళూరులో బోర్డ్ ప్రెసిడెంట్స్ ఎలెవన్‌తో విజిటింగ్ టీమ్ వార్మప్ మ్యాచ్ ఆడనుంది. బెంగుళూరు వేదికగా వన్డే సిరీస్ జరగనుంది. అదే సమయంలో చెన్నైలో ఏకైక టెస్టు, టీ 20 సిరీస్‌లు జరగనున్నాయి.

**మూడు వన్డేల సిరీస్ జట్టు:** భారత్ మహిళా జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలి వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (కీపర్), ఉమా ఛెత్రి (కీపర్), దయాళన్ హేమలత, రాధా యాదవ్, ఆశా శోభన, శ్రేయాంక పాటిల్, సైకా ఇషాక్, పూజా వస్త్రాకర్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతిరెడ్డి, ప్రియా పునియా.

**ఏకైక టెస్ట్ జట్టు:** హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైఎస్ కెప్టెన్), షఫాలీ వర్మ, శుభా సతీష్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, ఉమా ఛెత్రి (కీపర్లు), దీప్తి శర్మ, స్నేహా రాణా, సైకా ఇసాక్, రాజేశ్వరి గైక్వాడ్, పూజా వస్త్రాకర్, అరుంధతిరెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, మేఘనా సింగ్; ప్రియా పునియా.

**మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ జట్టు:** హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దయాళన్ హేమలత, ఉమాఛెత్రి, రిచాఘోషక్ష, జెమీయారోడ్రిగ్స్, సజ్నాసజీవన్, దీప్తిశర్మ, శ్రేయాంక పాటిల్, రాధాయాదవ్, అమంజోత్, ఆశాశోభన, పూజా వస్త్రాకర్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతిరెడ్డి.

## ఒలింపిక్స్‌కు భారత్ బాక్సర్ నిశాంత్



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక విశ్వ క్రీడలకు భారత బాక్సర్ నిశాంత్ దేవ్ అర్హత సంపాదించాడు. ఈ మెగా ఈవెంట్‌కు ఆఖరి అర్హత టోర్నీ అయిన వరల్డ్ ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో నిశాంత్ పురుషుల 71 కేజీల విభాగంలో సెమీ ఫైనల్స్ చేరడ ద్వారా బెర్త్ దక్కించుకున్నాడు. బ్యాంకాక్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో అతను 5-0తో మాల్డోవాకు చెందిన వాసిల్ సెంటరీపై ఏకపక్ష విజయం సాధించాడు. కాగా మహిళల 60 కేజీల క్వార్టర్స్‌లో అంకుశిత 2-3తో స్వీడన్‌కు చెందిన అగ్నెస్ చేతిలోను, స్లోవేకియాకు చెందిన జెస్సికా చేతిలో 4-1తో అరుంధతి ఓడి ఒలింపిక్స్‌కు దూరమయ్యారు. అలాగే 57 కేజీల క్వార్టర్స్‌లో సచిన్ సివాచ్ 4-1తో ఫ్రాన్స్‌కు చెందిన శామ్యూల్ కిస్తోహరీపై గెలిచి సెమీస్ చేరాడు. ఈ వెయిట్ కేటగిరిలో మూడు బెర్తులు మాత్రమే ఉండటంతో సచిన్ ఫైనల్ చేరాలి. లేదంటే బాక్స్ ఆఫ్ బౌట్‌లో గెలిస్తే పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తాడు. పురుషుల 92 కేజీల విభాగం ప్రి కార్వర్టర్ ఫైనల్లో భారత్ బాక్సర్ సంజీత్ 0-5తో అజర్‌బైజాన్‌కు చెందిన అల్ఫోన్సో చేతిలో పరాజయం చెందాడు.

## వరల్డ్ సెమీస్‌లో భారత్ మహిళా జోడి ఓటమి



**న్యూఢిల్లీ:** సంచలన పర్వానికి బ్రేక్ పడింది. ప్రతిష్టాత్మక సింగపూర్ వరల్డ్ ఓపెన్ బ్యాట్‌మెంటన్‌లో సంచలనాలు సృష్టించి సెమీస్‌కు వచ్చిన భారత్ మహిళా జోడీకి చుక్కెదురైంది. సింగపూర్ ఓపెన్ మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ, గాయత్రీ గోపీచంద్ జోడీ ప్రస్థానం ముగిసింది. సంచలన విజయాలతో దూసుకెళుతున్న ఈ భారత్ ద్వయానికి సెమీ ఫైనల్లో ఎదురుదెబ్బ తగిలింది. ఫైనల్ బెర్తు కోసం శనివారం సింగపూర్‌లో జరిగిన పోరులో త్రిసా, గాయత్రీ జంట అనూహ్యంగా ఓటమి పాలైంది. ఆద్యాంతం హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో జపాన్ జోకీ నమి మత్సుయమ, చిహరు షిదా ధాటికి భారత్ జోడీ నిలువ లేకపోయింది. తొలి సెట్‌లో త్రిసా, గాయత్రిలు గట్టిగానే ప్రతిఘటించినా రెండో సెట్‌లో తేలిపోయారు. దాంతో 21-25, 11-21తో మ్యాచ్ చేజారిపోయింది. ఫలితంగా బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 750 ఈవెంట్‌లో తొలి టైటిల్ గెలవాలనుకున్న త్రిసా, గాయత్రీల కల చెదిరింది.

## నార్వే చెస్‌లో వైశాలి విజయం



**న్యూఢిల్లీ:** నార్వే చెస్ మహిళల విభాగంలో భారత్ గ్రాండ్ మాస్టర్ ఆర్ వైశాలి తన జోరు కొనసాగిస్తోంది. నాలుగో రౌండ్ గేమ్‌లో వైశాలి 54ఎత్తుల్లో స్వీడన్‌కు చెందిన పియా క్రామ్లింగ్‌పై గెలుపు సాధించింది. ఆరుగురు గ్రాండ్ మాస్టర్ల మధ్య డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరుగుతున్న ఈ టోర్నీలో నాలుగో రౌండ్‌తర్వాత వైశాలి 8.5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇక భారత్ నవంబర్ వన్ కోనేరు హంపి 55 ఎత్తుల్లో ఉక్రెయిన్‌కు చెందిన అనా ముజిచుక్ చేతిలో ఓడిపోయింది. ఇదే టోర్నీ పురుషులవిభాగంలో వైశాలి తమ్ముడు, యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద నాలుగోరౌండ్‌లో 65ఎత్తుల్లో అమెరికాకుచెందిన శికారు నకమురచేతిలో పరాజయం చెందాడు.

## 'ఆటో' సేల్స్‌లో టాటా హైస్పీడ్ గేర్!


**ముంబై,జూన్ 1:** ఆటోమొబైల్ అమ్మకాల్లో టాటామోటార్స్ ఈ సారి తన అమ్మకాలను పెంచుకోగలిగింది. టాటా దేశీయ లమ్మకాలు రెండుశాతం పెరిగి 75,173యూనిట్లకు పెరిగాయి. మొత్తం ఎగుమతులు, దేశీయంగా చూస్తే 76,766యూనిట్లు అమ్మకాలుజరిపింది. కమర్షియల్ వాహనాలు 29,691 యూనిట్లు విక్రయిస్తే దేశీయంగా కమర్షియల్ వాహనాలు 28,476 యూనిట్లకు పెరిగాయి. ప్యాసింజర్ వాహనాలు 47,075కిచేరితే దేశీయంగా ప్యాసింజర్ వాహనాలు 46,697కి చేరుకున్నాయి. కియా మోటార్స్ అమ్మకాలు 3.9శాతం పెరిగాయి. స్థానిక విక్రయాలు 3.9శాతంపెరిగి 19,500 యూనిట్లుగా ఉన్నాయి. ఎగుమతులు 2304 యూనిట్లు జరిగాయి. మేనెలలో మొత్తం కియా కెపాసిటీ 21,804గా ఉంది. ఇక మారుతి సుజుకి విక్రయాలను ఎగుమతులు ప్రభావితం చేసాయి. మొత్తం 1.74 లక్షలయూనిట్లు అమ్మకాలు జరిగాయి. దేశీయంగా 1.57 లక్షల యూనిట్లు కాగా ఎగుమతులు 34 శాతం తగ్గాయి. 17,367 యూనిట్లు ఎగుమతి చేసింది.



ఇక టివిఎస్‌మోటార్ పరంగా చూస్తే 12శాతం పెరిగి 3,69,914 యూనిట్లు జరిగాయి. టూవీలర్ విక్రయాలు 13శాతం పెరిగి 3,59,590 యూనిట్లకు చేరాయి. ఎగుమతులు కూడా 88,450 యూనిట్లకు చేరాయి. త్రీవీలర్ అమ్మకాలు 89.75శాతం క్షీణించాయి. 10,342 యూనిట్లు మాత్రమే విక్రయించింది. ఇక హుండై మోటార్స్ స్థానికంగా 49,151 యూనిట్లు విక్రయిస్తే ఎగుమతులు 14,400 యూనిట్ల వరకూ జరిగాయి. ఇక మహీంద్ర వాహనాలు 71,682 యూనిట్లు జరిగి 17శాతం వృద్ధిని నమోదుచేసింది. టయోటా కిర్లోస్కర్ ఇండియా 24శాతం పెరిగి 25,273 యూనిట్లు జరిగినట్లు ప్రకటించింది. అలాగే ఎస్కార్ట్స్ క్యూబా విక్రయాలు ట్రాక్టర్ల పరంగా చూస్తే 6.1శాతం క్షీణించాయి. 8612 యూనిట్లు మాత్రమే జరిగాయి. మొత్తం అమ్మకాలు 8612వరకూ జరిగినట్లు తేలింది. ఎగుమతులు కూడా 17.9 శాతం క్షీణించాయి.

## ఎఫ్‌డిలకు ఇదే రైట్ టైం..

**ముంబై, జూన్ 1:** ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకునే వారికి ఇదే రైట్ టైం. సాధారణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లకు వచ్చే సరికి అన్ని చోట్ల ఒకే రకమైన వడ్డీ రేటు ఉండదు. బ్యాంకులను బట్టి, కాల వ్యవధులను బట్టి మారుతుంటుంది. ఒకవేళ ఆర్‌బిఐ ఈ యేడాదిలోనే రెపోరేటును తగ్గిస్తే, బ్యాంకులు కూడా వెంటనే తమ బ్యాంకుల్లో టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేట్లనుతగ్గిస్తాయి. ప్రస్తుతం ఎఫ్‌డిలపై బ్యాంకులు అధిక వడ్డీరేట్లను అందిస్తున్న నేపథ్యంలో దానిని సద్వినియోగం చేసుకోవడం మంచిది. మీరు ఒకవేళ ఇప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకున్నా, ముందు అన్ని బ్యాంకుల్లో వడ్డీరేట్లను సరిచూసుకోవాల్సి ఉంటుంది. మీరు డిపాజిట్ చేయాలను కుంటున్న మొత్తం, కాల వ్యవధి ఆధారంగా బ్యాంకును ఎంచుకోవాలి. మీరు ఒక సంవత్సరానికి ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో పెట్టుబడి పెట్టాలనే ప్లాన్ చేస్తున్నట్లయితే ఈ వార్త ఉపకరిస్తుంది. దీనిలో ఒక యేడాది కాలానికి అధిక వడ్డీని అందించే టాప్ బ్యాంకులను పరిశీలిద్దాం. దేశంలోని అతిపెద్ద బ్యాంకు అయిన ఎస్‌బిఐలో సాధారణ పౌరులకు ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సంవత్సరానికి 6.8శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.3శాతం వడ్డీరేటు అందిస్తోంది. ఇవి మే 15, 2024 నుంచి అమల్లోకి వచ్చాయి. అతిపెద్ద ప్రైవేట్ రుణదాత అయిన హెచ్‌డిఎఫ్‌సి సాధారణ పౌరులకు



తన ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వార్షిక వడ్డీ రేటును 6.6శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.1శాతం వడ్డీరేటును అందిస్తోంది. ఈ యేడాది ఫిబ్రవరి 9 నుంచి అమల్లోకి వచ్చాయి. ఐసిఐసిఐ బ్యాంకు ఈ ప్రైవేట్ బ్యాంకు ఒకసంవత్సరం ఎఫ్‌డిపై 6.7శాతం, సీనియర్ సిటిజన్లకు 7.2శాతం అందిస్తోంది.కోటక్ మహీంద్రా బ్యాంకు ఈబ్యాంకు సాధారణ పౌరులకు ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 7.1 శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.6శాతం అందిస్తోంది. తాజా ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు ఫిబ్రవరి 27, 2024 నుంచి అమల్లోకి వచ్చాయి. బ్యాంకు ఆఫ్ బరోడా ఈ రుణదాత సాధారణ పౌరులకు ఒక సంవత్సర కాలవ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.85శాతం, సీనియన్ సిటిజన్‌లకు 7.35 శాతం వడ్డీరేటు అందిస్తోంది.

## వాణిజ్యం

## దిగివచ్చిన ఎటిఎఫ్ ధర

**ముంబై, జూన్ 1:** జూన్ నెలలో చాలా రకాల వస్తువుల ధరలు తగ్గాయి. అన్నింటిలో మొదటిది ఎల్‌పిజి సిలిండర్ల ధర తగ్గడం, రెండోది విమాన ఇంధనంధర కూడా తగ్గడం. ప్రభుత్వ చమురు, గ్యాస్ కంపెనీలు ఇచ్చిన సమాచారం ప్రకారం, జూన్ 1 నుంచి విమాన ఇంధనం అంటే ఎటిఎఫ్ ధరలు కిలోలీటర్‌కు 6,673.87 రూపాయలు తగ్గాయి. ఇండియన్ ఆయిల్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం జూన్ నుంచి ఢిల్లీలో ఎటిఎఫ్ కిలోలీటర్‌కు 94,969.01 రూపాయలకు చౌకగా మారింది. అంతకుముందు మే 1న కిలో లీటర్‌కు రూ.749.25 చొప్పున ఎటిఎఫ్ రేట్లు పెంచారు. ఆ తర్వాత ఢిల్లీలోని ఎటిఎఫ్ ధర కిలోలీటర్‌కు రూ.1,01,642.88కి పెరిగింది. తాజా మార్పు తర్వాత ముంబైలో ఎటిఎఫ్ ఇప్పుడు కిలోలీటర్‌కు రూ.88,834.27కు చేరింది. నాలుగు మెట్రో నగరాలు పరిశీలిస్తే, ప్రస్తుతం ముంబైలో మాత్రమే విమాన ఇంధనం చౌకగా అందుబాటులో ఉంది. అదేవిధంగా కోల్‌కతాలో ఎటిఎఫ్ ధరలు కిలోలీటర్‌కు రూ,1,03,715కి తగ్గాయి. చెన్నైలో కిలోలీటర్‌కు 98,557.14రూపాయలుగాఉంది. ప్రభుత్వ చమురు మార్కెటింగ్ కంపెనీలు ప్రతి నెల ప్రారంభంలో విమాన ఇంధన ధరలను సమీక్షిస్తాయి. కంపెనీలు మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రకారం విమాన ఇంధనం అంటే ఎటిఎఫ్ ధరను తగ్గించా లని లేదా పెంచాలని నిర్ణయించుకుంటాయి. అంతకుముందు గత నెల ఒకటో తేదీన, ఎటిఎఫ్ ధరలో స్వల్ప పెరుగుదల కనిపించింది. విమానయాన సంస్థల అతిపెద్ద వ్యయం ఇంధనంపైనే. ఎటిఎఫ్ రేట్ల మార్పుల ప్రత్యక్ష ప్రభావం విమానయాన ఛార్జీలపై కనిపిస్తుంది.



## తగ్గిన ఎల్‌పిజి సిలిండర్ ధర..

**న్యూఢిల్లీ, జూన్ 1:** లోక్‌సభ ఎన్నికల చివరి దశకు ముందు ఎల్‌పిజి విని యోగదారులకు పెద్ద ఊరట లభించింది. ఎల్‌పిజి సిలిండర్ల ధరలను ప్రభుత్వ చమురు, గ్యాస్ మార్కెటింగ్ కంపెనీలు వరుసగా మూడో సారి తగ్గించాయి. ఈవిధం గా ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఎల్‌పిజి సిలిండర్ల ధర మూడురెట్లు తగ్గింది. ప్రభుత్వ చమురు కంపెనీలు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, శనివారం నుంచి దేశంలోని వివిధ నగరాల్లో ఎల్‌పిజి సిలిండర్ల ధర సుమారు రూ.70 తగ్గింది. అయితే ఈ తగ్గింపు ప్రయోజనం 19 కిలోల వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్లకు మాత్రమే, గృహావసరాలకు వినియోగించే ఎల్‌పిజి సిలిండర్ల ధరల్లో ఈ సారి కూడా ఎలాంటి మార్పు లేదు. ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.69.50 తగ్గి రూ.1676కి చేరుకుంది. అంతకు ముందు ఏప్రిల్ నెలలో ధర రూ.19 తగ్గి రూ.1,745.50 కి వచ్చింది.



కోల్‌కతాలో కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్లు రూ.1,787గాఉంది. ముంబై ప్రజలు ఇప్పుడు ఈ పెద్ద సిలిండర్ కోసం రూ.1,629 చెల్లించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు చివరిదశలో ఉన్న తరుణంలో 19కిలోల వాణిజ్య సిలిండర్ల ధరలో ఈ తగ్గిం చారు. మే1నుంచి వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల ధర రూ.19 తగ్గింది. ఏప్రిల్‌కుముందు వరుసగా మూడు నెలల పాటు వాణిజ్య సిలిండర్ల ధరలు పెరిగాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళా దినోత్సవం సందర్భంగా గృహవినియోగ ఎల్‌పిజి సిలిండర్ల ధరలను రూ.100 తగ్గిస్తున్నట్లు మార్చిలో ప్రకటించారు. 2025 మార్చి 31 వరకు పిఎం ఉజ్వల పథకం లబ్ధిదారులకు రూ.300 సిబ్సిడీని అంద చేస్తున్నట్లు మంత్రివర్గం ప్రకటించింది. అప్పటి నుంచి 14 కిలోల సిలిండర్ల ధరలో ఎలాంటి మార్పులేదు. అంటే దాదాపు 3 నెలలుగా గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పు లేదు.


## స్టాక్ సూచీలపై ఎన్నికల ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల పండుగ ముగితంపు దశకు వచ్చేసింది. శనివారంతో చివరి దశ పోలింగ్ పూర్తయింది. ఆరు వారాల పాటు సాగిన జాతీయ ఎన్నికల కౌంటింగ్ జూన్ 4న జరగనుంది. ఫలితాలపై ప్రజలతో పాటు ప్రధానంగా స్టాక్ మార్కెట్లు అత్యంత ఆసక్తిగా చూస్తున్నాయి. ఇప్పటికే ముగిసిన పోలింగ్ దశలతో ఇన్వెస్టర్లు, రాజకీయ విశ్లేషకులు ఫలితాలపై భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. తక్కువ ఓటింగ్ శాతం జరగడం ముఖ్యంగా ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపికి సవాలుగా మారాయి. గత 2019 ఎన్నికల్లో మొత్తం 543 స్థానాలకు గానూ బిజెపి, దాని మిత్రపక్షాలు 352 సీట్లను దక్కించుకున్నాయి. బిజెపి ఒంటరిగానే 303సీట్లను సాధించింది. అయితే 2019 కంటే బలమైన మెజారిటీని బిజెపి గెలవగలిగితే మౌలిక సదుపాయాలపై ఖర్చు కొనసాగడం, తయారీ రంగానికి ప్రోత్సాహకం వంటి వృద్ధి ఆధారిత ఆర్థిక విధానాల అంచనాలతో ఈక్విటీ మార్కెట్లు ర్యాలీ కానున్నాయని మార్కెట్లు నిపుణులు వెల్లడించారు. బిజెపి గెలిస్తే సెన్సెక్స్, నిఫ్టీ 4-5 శాతం మేర ర్యాలీ చేస్తాయని, ఫారెక్స్ కన్సల్టెన్సీ అసెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ ఐఎఫ్‌ఎ గ్లోబల్ ఫౌండర్ వెల్లడించింది. ప్రధాని మోడీని మార్కెట్ సానుకూలంగా చూస్తోంది. తద్వారా రాజకీయ స్థిరత్వం కొనసాగుతుందని, విధానపరమైన నిర్ణయాలు కొనసాగుతాయని సీనియర్ ఇన్వెస్టర్ ఒకరు వెల్లడించారు. అంచనాలను కాదని, ప్రస్తుతం ఉన్న ప్రచారానికి భిన్నంగా ఎన్డీఎ ఓటమి పాలై కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ఫలితాలు వస్తే మార్కెట్లలో అమ్మకాలకు అవకాశం ఉంటుంది. స్టాక్ మార్కెట్లు ఇప్పటి వరకు ప్రస్తుత ప్రభుత్వ కొనసాగింపునే ఆశిస్తున్నాయి. కాబట్టి మరో పార్టీ గెలిస్తే ప్రతికూలతను ఎదుర్కొనవచ్చని కూడా తెలిపారు.



## 55% పెరిగిన అదానీ లాభాలు..

**ముంబై, జూన్ 1:** మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో అదానీ గ్రూప్ 55శాతం లాభాలను నమోదుచేసింది. 2023-24లో అదానీ గ్రూప్ తన లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువను హిండెన్‌బర్గ్ దెబ్బ తీసింది. ఆ తర్వాత మళ్లీ పుంజుకుంది. ఎక్స్ఛేంజ్ డేటా, విశ్లేషకుల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రూప్ లిస్టెడ్ కంపెనీల నికర లాభం రూ.19,833 కోట్ల నుంచి రూ.30,767 కోట్లకు చేరుకుంది. లాభవృద్ధికి 5 సంవత్సరాల కార్గ్ 54శాతంగా ఉంది. ఎబిటా ఆదాయంలో 6శాతం పడిపోయినప్పటికీ 40శాతం పెరిగి రూ.66,244 కోట్లకు చేరుకుంది. 'మొత్తం గ్రూప్ ఎబిటా 2024లో సంవత్సరానికి 40శాతం పెరిగింది. గ్రూప్ కంపెనీలలో ప్రమోటర్ల పెరిగిన వాటా, గ్రూప్ ఎంక్యాప్ పుంజుకుందని ఒక నోట్‌లో తెలిపారు. 'గ్రూప్ తిరిగి విస్తరణలో ఉంది. వచ్చే దశాబ్దంలో యుఎస్‌డి 90 బిలియన్ల కాపెక్స్‌ను దృష్టిలో ఉంచుకుంది' అని బ్రోకరేజ్ తెలిపింది. గ్రూప్ స్థాయిలో నికర రుణం 2024లో రూ.2.2 లక్షల కోట్లకు వ్యతిరేకంగా రూ.2.3 లక్షల కోట్ల వద్ద స్థిరంగా ఉంది. 2024లో అదానీ పోర్ట్స్, అదానీ పవర్ నికర రుణంలో పడిపోయాయి. కంపెనీలు చేపట్టిన కొత్త కాపెక్స్ ప్రాజెక్ట్‌ల నేపథ్యంలో అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ గ్రీన్‌లకు పరపతి పెరిగింది. అదానీ పోర్ట్స్ గోపాల్‌పూర్ ఒడరేవును స్వాధీనం చేసుకుంది. అదానీపవర్ 1.6 జిడబ్ల్యు గొడ్డ పవర్ ప్లాంట్‌ను ప్రారంభించింది. అదానీ గ్రూప్ 2.8జిడబ్ల్యు పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.